

బ్రాంచిలు: హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, కాకినాడ, గుడివాడ, ఏలూరు, నందిగామ, వరంగల్, భీమవరం.

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
ఆదివారం
16-10-1977
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 64
సంచిక: 193
పుటలు: 10
వెల: 40 పైసలు

కాంగ్రెస్ అధ్యక్షపదవి నాకు అక్కరలేదు: శ్రీమతిగాంధి ప్రకటన

ఏ.ఐ.సి.సి. చే సమైక్యతా తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 15: కాంగ్రెస్ అధ్యక్ష పదవిని తాము కోరడంలేదని శ్రీమతి ఇందిరాగాంధి ఇవాళ అర్ధరాత్రికి కొంచెం ముందుగా ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తూ తెలియచేశారు.

శ్రీమతి గాంధి ప్రసంగానంతరం సమైక్యత తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. సమావేశం ఆమోదించింది.

శ్రీమతిగాంధితమప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "కొందరు కాంగ్రెస్‌వాదులు నన్ను శిక్షించాల్సిందేనని జనత పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే తో అన్నట్లు ఆయనే స్వయంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నన్ను శిక్షించే విషయంలో మన పార్టీ నాయకులకు, జనత పార్టీ నాయకులకు మధ్య జరిగిన సంప్రదింపులను గురించి మరికొందరు కూడా ఇలాంటి విషప్రకటనలే చేశారు.

"అసలు ఈ ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని ఇంత హడావుడిగా ఎందుకు ఏర్పాటు చేయాల్సి వచ్చిందో నాకు తెలియదు. ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటైనపుడు ప్రత్యేక పరిణామాలుంటాయని దేశమంతా అనుకుంది.

"ఈ సమావేశంలో కొన్ని ప్రశ్నలు ప్రస్తావనకు వచ్చాయి. ఏదో ఒక దశలో వాటికి సమాధానాలు అవసరమనే అనుకుంటాను.

"నాకు సంబంధించి నేను ఎప్పుడూ నాయకత్వం కోరలేదు. ఇప్పుడూ కోరడం లేదు. ప్రస్తుతం ఎవరు అధికారంలో ఉన్నారు, ఎవరు లేరు అన్నది ప్రశ్న కాదు. పార్టీ విధానాలు, కార్యక్రమాలు ముఖ్యం. నేను ఎప్పుడూ ప్రజలకు సమర్థురాలైన సేవకురాలిగా ఉండాలనే కోరుకున్నాను. ఈ విషయంలో కొంతమేరకు కృతకృత్యురాల నయ్యాను అనుకుంటాను. అందుకోసమే తమ సమస్యలకు పరిష్కారాన్ని ఆశిస్తూ ప్రజలు నా దగ్గరకు వస్తున్నారు.

"నేను ఎవరి వివాదా ఫైళ్లు అట్టి పెట్టలేదు. అందువల్ల వాటిని ఎవరికీ ఇవ్వలేను. ఒక వేళ అలాంటి ఫైళ్లు నా వద్ద ఉన్నా సహచరులపై కథలు చెప్పడం గౌరవప్రదమని నేను అనుకోవడం లేదు.

"కాంగ్రెస్ ముందు అనేక సమస్యలు ఉన్నాయి. దేశ ప్రగతి అన్నిటికన్నా ముఖ్యమైనది. మనం సాధించిన దాని నుండి ముందుకు పోవడమెలా అన్న దొక ప్రశ్న. సంపద విధానాన్ని మెరుగుపరచడ మెలా అనేది మరో ప్రశ్న. పారిశ్రామిక కార్మికులకు రక్షణ ఇవ్వడమెలా అనేది ఇంకో ప్రశ్న. సరయిన సంపద విధానం లేనిదే ధరలు ఎన్నటికి అస్థిరావని అంత అర్థం చేసుకోవాలి. అల్ప సంఖ్యాక వర్గాలకు అధికారంలో లేనపుడు రక్షణ ఇవ్వడమెలా అన్నది ప్రత్యేకంగా కాంగ్రెస్ వారు ఆలోచించాలి. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన షియా—సున్నీ కొట్లాటల్లో అనేక మంది చంపబడ్డారు. ఇంకా అనేకులు విష్కారణంగా అదృశ్యులైనారు. ఈ వ్యవహారాన్ని మనం పరిశీలించాల్సి ఉంటుంది.

"ప్రజాస్వామ్యాన్ని గురించి అనేక మంది ఉదాత్తంగా చెప్తున్నారిపుడు. వీరందరూ లోకి చూస్తే నేను ప్రధానమంత్రి అయ్యాక దేశంలో ఏరకమైన ప్రజాస్వామ్యం మున్నెన్నడూ లేదనే అంగీకరిస్తారు. వీరికు ప్రజాస్వామ్యం కావలి. మనకు గత ఆరు నెలలుగా ఉన్న ప్రజాస్వామ్యం ఏమిటి? ఈ సభ ఇక్కడ జరగడంవల్ల లభించిన ప్రజాస్వామ్యం ఏమిటి?

"ఇక వ్యక్తిపూజ పనికిరాదని ఉపన్యాసాలు వినవస్తున్నాయి. ప్రస్తుత జనత పార్టీకి ఇందిరాగాంధి తప్ప మరేదీ కనిపించడం లేదు. మన పార్టీలో కూడా ఒక వర్గం దేశ భవిష్యత్తును గమనించలేకపోతోంది. వారికి కూడా ఎక్కడ చూచినా ఇందిరాగాంధి తప్ప మరేదీ కనపడడంలేదు. ఇది చాలా దురదృష్టకరం.

"నేను అధికారంలోఉండగా నాకు సంబంధించిన ఒక ముఠా (కాకస్) పెత్తనం చెలాయించిందన్న ఆరోపణలుకూడా ఉన్నాయి. ఈ కాకస్ అన్నది కేవలం ఊహాజనితమే.

తాము ప్రధానిగా ఉన్నకాలంలోనే కాంగ్రెస్‌లో మరింత ప్రజాస్వామ్యం ఉండని శ్రీమతి గాంధి అన్నారు. తాము ప్రధానిగా తప్పుకున్న తరువాత, గత ఆరు నెలలకాలంలో కాంగ్రెస్ ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేస్తోందా అని ప్రశ్నించారు.

శ్రీమతి గాంధికి మెజారిటి ఉంటే జనాభా ఆమె ప్రక్కనే ఉన్నట్టు లెక్క అని శ్రీ స్వరణ్‌సింగ్ ఇంతకు ముందు అనడం ప్రజాస్వామ్యమా అని శ్రీమతి గాంధి ప్రశ్నించారు.

"నేను ఆ మాటలు అన్నానో లేదో ఆమె నా నుండి తెలుసుకు లేదు. ఎవరో చెప్పారు. ఆమె నమ్మింది. అదే వచ్చిన చిక్కు" అని శ్రీ స్వరణ్‌సింగ్ ఆ తర్వాత అన్నారు.

నవంబరు 2 నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 15: ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాస్తున్న సైన్సు అభ్యర్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నవంబరు 2 నుండి నిర్వహించబడుతాయని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎ. వసజాక్షి తెలియజేశారు.

రాక్ ఎన్' రోల్ ప్రణాళిక: స్వరణ్‌సింగ్ అపహాస్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 15: జనత ప్రభుత్వం అమలు చేయదలచిన నిరంతర ప్రణాళికను "రాక్ ఎన్ రల్ ప్రణాళిక" అని శ్రీ స్వరణ్‌సింగ్ పరిహసించారు.

ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రవేశ పెట్టిన "సమైక్యత తీర్మానా"న్ని బలపరుస్తూ, యువతరంలో "రాక్ ఎన్ రాల్" అంటే మోజుగల వారి నుంచి బహుశా జనత పార్టీ వృద్ధ నాయకులకు ఇందుకు అవసరమైన ఉత్సాహం లభించి ఉండవచ్చునని ఎద్దేవా చేశారు. చుట్ట చుట్టేందుకు ప్రణాళిక తివాచీ యేమన్నానా అని ప్రశ్నించారు.

శ్రీమతి తారకేశ్వ సిన్హా ఏ. ఐ. సి. సి. పై భరిని ఒక ఉరుదూ పద్యంతో వర్ణించారు. దాని భావం ఇది: "ఒకప్పుడు కొండను చూచి, మరో సమయంలో దుమ్మును చూచి భయపడిపోతున్నాం. ఇప్పుడు మన నాయకులు చేసే ప్రతి తప్పుకు భయపడాల్సి వస్తోంది. (ఏ.ఐ.సి.సి.) తోటలో నస్తున్న గాలి ఎలాంటిది? ముళ్లనుచూచి గాక, పూలను చూసే భయపడే స్థితికి వచ్చాము.

ఇలా ఉరుదూ పద్యం చదివినపుడు అంతా ఆమెను అభినందించారు.

కొత్త ఆణుశక్తి విధానం నిజమైన విబంధ విధనం పేర అమెరికాకు పూర్తిగా అమ్ముడు పోవడమేనని శ్రీ సొగతీరాయ్ అన్నారు.

జనతలో చేరిన కాంగ్రెస్ వారిని తిరిగి పార్టీలోకి వచ్చి ఈ సంక్షోభ సమయంలో ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణోద్యమాన్ని బలపరచడానికి కాంగ్రెసుకు తోడ్పడాలని శ్రీ రామచంద్ర వకీల్ (యు. పి.) కోరారు.

ఆహార ధాన్యాలను దేశంలో స్వేచ్ఛగా రవాణా చేయనివ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం నెనుకబడిన ప్రాంతాలలో వాటి విల్వలు అగ్గిపోయి, అక్కడి ప్రజల కష్టాలను ఎక్కువచేయుడానికే తోడ్పడుతుందని డా. సి. పి. నారాయణ అన్నారు. శ్రీమతి గాంధిని అరెస్టు చేసినంత మాత్రాన జనత ప్రతిష్ఠ పెరగలేదని శ్రీ ఎస్. బి. గోస్వామి పేర్కొన్నారు.

పార్టీ ఎదుర్కొంటున్న సమస్యం పరిష్కారానికి, పార్టీలో ఐక్యతను పరిరక్షించేందుకు శ్రీమతి గాంధి, శ్రీ రెడ్డి, శ్రీ చవాన్ కలిసి ఒకటిగా వ్యవహరించాలని శ్రీమతి సిన్హా పార్టీ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. పార్టీలో తలెత్తిన కొత్త "ముఠా నుంచి పార్టీని రక్షించుమని శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఆమె కోరారు. ఈ కొత్త ముఠా పార్టీ నాయకులను, ముఖ్యంగా శ్రీమతి ఇందిరాగాంధిని ఎక్కువగా విమర్శిస్తున్నారన్నారు. శ్రీమతి గాంధిని, ఆమె మద్దతుదార్లను వ్యతిరేకించే వామపక్షం వారి సిద్ధాంతంలి ఆమె ఈ మాటలు అన్నారు. అసలు ఈ ముఠా, ఆ ముఠా అని మాట్లాడటం మంచిది కాదన్నారు.

వ్యక్తిపూజ, వ్యక్తి ఆరాధన అంటూ కొందరూ శ్రీమతి గాంధిని కొందరూ విమర్శిస్తున్నారు. కావాలనుకుంటే శ్రీ రెడ్డి, శ్రీమతి గాంధి, శ్రీ చవాన్ కలిసి కాంగ్రెసులో సమైక్యత సాధించగలరు అని ఆమె అన్నారు. షా కమీషన్ ముందు కొందరు మాజీ మంత్రులు రహస్యాలు బయట పెట్టడాన్ని కూడా ఆమె విమర్శించారు.

శ్రీ ఆర్. కె. మిశ్రా (రాజస్థాన్) పార్టీలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఆవశ్యకత ప్రాధాన్యాన్ని నొక్కి చెప్పారు. పార్టీలో అభిప్రాయ భేదాలున్నంత మాత్రాన అది క్రమశిక్షణా రాహిత్యంగా పరిగణించరాదన్నారు. ఆర్ ఎస్ఎస్ స్వేచ్ఛ, ఆచరణలో నక్సర అన్న వాటిని మనం నమ్ముతున్నాం. మనది ఫాసిస్టు పార్టీ కాదు. అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుంచి పార్టీలో ప్రజాస్వామ్యాన్ని అన్ని స్థాయిలలో పునరుద్ధరించేందుకు శ్రీ బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

పార్టీ మరొకసారి రెండుగా చీలిపోక తప్పదా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 15: ఏ. ఐ. సి. సి. సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటుచేయమని శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ అధ్యక్షులు కావాలనే వర్గం వారు రేపు కోరబోతున్నారు. కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు నేడీ విషయం తెలియ చేశారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానే శ్రీమతి గాంధిని సభాధ్యక్షురాలుగా ఎన్నుకోవాలనే ప్రతిపాదన చేసే వారిలో శ్రీ అరసు ప్రధానమైన వారు.

కర్నాటకభవన్‌లో ఈ రాత్రి ఇందిర అనుకూలవర్గం ప్రతినిధులను ఆయన సమావేశపరిచారు. ఇందిర అనుకూల వర్గం వారు ఈ సమావేశాన్ని కోరుతూ 250 సంతకాలు సేకరించారు. మేము నీ లయినన్ని ఎక్కువ సంతకాలు సేకరించి ప్రత్యేక ఏ. ఐ. సి. సి. సమావేశం ఏర్పాటు చేయుమని కోరగలం. రేపు శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఈ సంతకాలతో కూడిన అభ్యర్థనను అందచేస్తాం అని ఇందిర అనుకూల వర్గం నాయకు లొకరు చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఏమైనా సరే అధ్యక్ష పదవి నుంచి దించాలనే వీరి పట్టుదల చూస్తే పార్టీ రెండుగా చీలడంతథ్యం అనిపిస్తోంది. శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ చవాన్ సమైక్యతకై ఎంత విజ్ఞప్తి చేసినా ప్రత్యర్థి వర్గాలవారు తమలో తాము సర్దుకోడం సాధ్యపడదనడం నిస్సందేహం అన్నది చెప్పకుండానే తెలుస్తోంది. తాడో పేడో తేల్చుకోవాలన్న ధోరణే ద్యోతకమవుతోంది.

శ్రీయుతులు చవాన్, కరణ్‌సింగ్, రాజా బహదూర్, బారువా, సిద్ధార్థ శంకరరాయ్ మొదలగు వారు ఇందిర అనుకూల వర్గం వారు శ్రీ బ్రహ్మానందరెడ్డిని గద్దెదించడానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల తమ అసమ్మతి తెలియజేశారు.

ఇప్పటి పరిస్థితిబట్టి చూస్తే యు.పి., బీహార్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్ ప్రతినిధులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా శ్రీమతి గాంధినే బలపరుస్తారను కోవచ్చు. శ్రీ రెడ్డి వర్గానికి ఆంధ్ర, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, అస్సాం, పశ్చిమ బెంగాలు ప్రతినిధులలో మెజారిటీ మద్దతు లభించవచ్చు. ఇప్పుడున్నవిధంగా మొత్తం మీద ఏ. ఐ. సి. సి. లో శ్రీమతి ఇందిరకే మెజారిటీ రావచ్చు.

ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ప్రతినిధులు చాలా మంది ఏ వర్గం వారిని బలపరచాలో ఇంకా నిర్ణయించుకో లేదు. శ్రీ బ్రహ్మానందరెడ్డిని గద్దె దించడానికి జరుగుతున్న ప్రయత్నాలు ముఖ్యమంత్రి వెంగళరావుకు అంతగా రుచించ లేదు. ఆయన ఇప్పుడు తటస్థంగా ఉంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మంత్రి చొక్కారావు, మరికొందరు ఇందిరవర్గాన్నే సమర్థిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఈ విషయంలో అమీతుమీ తేల్చుకోబోయే సమయానికి ఎవరు ఎవరిని సమర్థిస్తారో తేలదు.

ఇది ఇలా ఉండగా, రాష్ట్ర పి. సి. సి. అడ్‌హాక్ సంఘం ఏర్పాటు గురించి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ బ్రహ్మానందరెడ్డితో చర్చలు జరుపుతారు. ఇంతవరకు తెలుస్తున్న దాన్ని బట్టి అడ్‌హాక్ సంఘంలో 400 మంది సభ్యులుంటారని తెలుస్తోంది. అడ్‌హాక్ సంఘం కార్యవర్గంలో 35 మంది సభ్యులుంటారు.

ఢిల్లీలో రాష్ట్ర ప్రత్యేక కమీషనరుగా శ్రీ కామత్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 15: ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక కమీషనరుగా శ్రీ ఎన్. జి. కామత్ ఇకముందు పని చేయనున్నారు. ఇప్పుడు ప్రత్యేక కమీషనరుగా ఉన్న శ్రీ సి. బి. రావు ఐక్యరాజ్య సమితిలో కొత్త బాధ్యత స్వీకరించబోతున్నారు.

శ్రీ కామత్ ఇంతకు పూర్వం కేంద్ర నిర్మాణాలు, గృహ నిర్మాణ శాఖలో కార్యదర్శిగా కొంత కాలం పని చేశారు.

హైదరాబాదు, అక్టోబరు 15: పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎం. హాషిమ్‌ను, రాజ్య సలహా సంఘసభ్యుడుగా విదేశీ వ్యవహారాల శాఖ నియమించింది.

బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతకు సవాల్ ప్రస్తుతానికి తప్పిపోయిన వైనం

న్యూఢిల్లీ, అక్టోబరు 15: శ్రీమతిగాంధి అనుకూల వర్గం వారు తమ రెక్విజిషన్‌ను నేటి రాత్రి ఏ. ఐ. సి. సి. కి సమర్పించటం లేదని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు ప్రకటించటం వల్ల, ఏ. ఐ. సి. సి. సమావేశం ఈ రాత్రే సమాప్తం కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అంతకు ముందే ప్రకటించినందువల్లా శ్రీ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగటానికి ఏర్పడిన సవాలు ప్రస్తుతానికి తప్పిపోయింది.

రెక్విజిషన్‌పై ఎంతమంది సంతకాలు చేసింది చెప్పటానికి శ్రీ అరసు నిరాకరించారు. రెక్విజిషన్‌కు 600 మంది ఏ. ఐ. సి. సి. సభ్యుల్లో దాదాపు 120 మంది సంతకాలు చాలు. తమ వర్గం భవిష్యత్ కార్యక్రమాన్ని నేటి రాత్రి లేక రేపు నిర్ణయించ గలదని శ్రీ అరసు అన్నారు.

సమైక్యతా తీర్మానానికి సవరణ ద్వారా శ్రీమతి గాంధిని అధ్యక్షపదవికి ఎంపిక చేయాలనే ప్రతిపాదనను కూడ అరసు వర్గం చేపట్టలేదు.

ఇదిలా వుండగా శ్రీ కె. పి. ఉన్నికృష్ణన్ శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ సమైక్యతా తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించారు. శ్రీ ఉన్నికృష్ణన్ తమ ప్రసంగంలో అత్యవసర పరిస్థితి కాలంలో శ్రీమతి ఇందిరాగాంధి అనుసరించిన విధానాలను తీవ్రంగా విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఆమెకు వ్యతిరేకమే కాని కాంగ్రెస్ విధానాలకు కాదన్నారు. జాతికి శ్రీమతి గాంధి చేసిన మేలు నిజమనీ, అయితే పార్టీ వోటమికి తాను మాత్రమే బాధ్యురాలనని ఆమె కూడ అంగీకరించాలని అన్నారు.

అధికార తీర్మానానికి మొత్తం 27 సవరణలు వచ్చాయని కాంగ్రెస్‌కార్యదర్శి శ్రీ వి. బి. రాజు ప్రకటించారు.

తాము సభ్యులుగా వున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాజీ మంత్రులు కొందరు షా కమీషన్ ముందు సాక్ష్యం యివ్వటం ఎంతో అవకాశవాదం తో కూడిన నీతి మాలిన పనిగా అభివరించే ఒక సవరణను జైన్ ఉల్ బషీర్ ప్రతిపాదించారు.

కాంగ్రెస్‌లో వుంటూనే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పని చేసే వారిని పార్టీనుండి బహిష్కరించాలని ఆయన కోరారు.

శ్రీ ఒ. వి. అలగేశన్ ఒక సవరణ ప్రతిపాదిస్తూ జనతా ప్రభుత్వపు అణచివేత చర్యలను కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంతో ఎదుర్కొన్నారనీ, అయితే అధికారం బాధ్యతలతో కూడిన పదవుల నాక్రమించిన వారు సమిష్టి బాధ్యత సిద్ధాంతానికి తిలోదకాలు యిచ్చి పార్టీకి కీడుచేయటం శోచనీయమనీ అన్నారు.

మాజీ మంత్రులు కమీషన్ ఎదుట నిజందాచటం పార్టీ అభిమతం కాదని, అయితే ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ప్రతి పదిక అయిన సమిష్టి బాధ్యత సూత్రాన్ని వారు గౌరవించాలని పార్టీ ఆశిస్తున్నదని శ్రీ అలగేశన్ అన్నారు. షా కమీషన్‌ముందు ఏ ఒక్కరూ ఈ సూత్రాన్ని బలపరచకుపోగా శ్రీమతిగాంధి ఏదో పెద్ద తప్పు చేశారనే అభిప్రాయాన్ని కలిగించారని, ఇది దురదృష్టకరమని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తున్న తరుణంలో గంభా జరిగినందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు.

తమ ప్రసంగాన్ని అడ్డంగొట్టబోయిన కొందరి నుదేశించి శ్రీ చవాన్ ఈ నివేదిక పై భావప్రకటనా స్వాతంత్ర్యానికి గారంటీ వుందన్నారు.

ఇందిరకు అధ్యక్ష పదవి: ఏ.ఐ.సి.సి. లో ప్రతిపాదన

న్యూఢిల్లీ, అక్టోబరు 15: కాంగ్రెస్ అధ్యక్ష పదవిని శ్రీమతి గాంధి అక్కరలేదన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ కార్యవర్గమూ ఆ పదవిని ఆమె కివ్వాలని శ్రీ పి. పి. సాదె ఏ. ఐ. సి. సి. లో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు అవునన్నవారు ఎవరూ లేరు కాని కాదన్న కంఠాలు కావలసినన్ని వినిపించాయి.

శ్రీ సాదె ప్రసంగిస్తుండగా శ్రీమతి గాంధి వేదికపైకి వచ్చారు.

శ్రీ సాదె తమ ప్రసంగంలో గత ఆరు నెలలుగా జనత పార్టీ ప్రభుత్వం శ్రీమతి గాంధిపై ధ్వజమెత్తినా, కాంగ్రెస్ అధ్యక్షుడుగానీ, అధిష్ఠాన వర్గంగానీ, ఆమె రక్షణకు వెళ్ళలేదని అన్నారు. శ్రీమతి గాంధిని అధ్యక్ష పదవికి ఎన్నుకుంటే ఆమెను తిరిగి అరెస్టు చేస్తే ప్రభుత్వం కాంగ్రెస్ అధ్యక్షున్నే అరెస్టు చేసిన పరిస్థితి ఏర్పడగలదని అన్నారు.

కర్ణాటక మంత్రి శ్రీ గుండూరావు శ్రీ బ్రహ్మానందరెడ్డిని నిశితంగా విమర్శించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ బ్రహ్మానందరెడ్డి మున్నగు పూర్వ మంత్రులను కౌరవులు ద్రుపదిని నవమానిస్తుంటే మౌనం వహించిన పాండవులతో శ్రీ గుండూరావు పోల్చారు.

25 వ తేదీ నుండి సూపర్ బజార్ సిబ్బంది సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 15: వేతనాల సవరణ, ఉద్యోగ పరిస్థితుల మెరుగుదల కోసం, కల్పలత సూపర్ బజార్ సిబ్బంది ఈ నెల 25వ తేదీనుండి సమ్మె చేయాలని నిర్ణయించారు. సూపర్‌బజార్ కార్మిక సంఘం తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఎం. మాధవరెడ్డి నేడిక్కడ ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు.

సూపర్‌బజార్ కార్మిక సంఘం హింద్ మజ్దూర్ సభకు అనుబంధ సంస్థ. గత మే నెలలో జరిగిన ఎన్నికల్లో ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధ సంఘాన్ని వోడించి సూపర్‌బజార్ కార్మిక సంఘం గుర్తింపు పొందింది.

సూపర్‌బజార్ పాలకవర్గం 50 మంది సిబ్బందిని నిరాక్షిణ్యంగా బర్తరఫ్ చేసిందని, హెచ్.ఎం.ఎస్. యూనియన్ కార్మికుల పట్ల దమననీతిని ప్రదర్శిస్తున్నట్లు శ్రీ మాధవరెడ్డి ఆరోపించారు. ఇదే కాలంలో నష్టం పేరుతో సూపర్‌బజార్ బ్రాంచిలు 15 మూసివేయడం జరిగిందని ఆయన విమర్శించారు.

సూపర్‌బజార్ స్థాపించబడినప్పటి నుండి ఇంతవరకు 500 మంది కార్మికులు బర్తరఫ్ చేయబడినారని, సంస్థకు ఇంతవరకు యాజమాన్యం అసమర్థత, అవకతవకల మూలంగా కోటిరూపాయల మేరకు నష్టం వాటిల్లిందని శ్రీ మాధవరెడ్డి విమర్శించారు.

సూపర్‌బజార్ వ్యవహారాలు గురించి దర్యాప్తు చేయించవలసిందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 15: కేంద్ర వ్యయశాఖలో డిప్యూటీ లీగల్ అడ్వయిజర్‌గా పని చేస్తున్న శ్రీ రాజగురు శాస్త్రి భవన్‌లోని తమ కార్యాలయం 5వ అంతస్తు నుంచి క్రిందికి దూకి నిన్న ఉదయం మరణించారు. శ్రీ రాజగురు వయస్సు 40 ఏళ్ళు.

శ్రీ రాజగురు 45 రోజులు శెలవు తీసుకొని నిన్ననే డ్యూటీకి వచ్చారు. ఆయనకు రక్తపోటు వ్యాధి వున్నట్లు తెలిసిందని పోలీసులు చెప్పారు.

నలుగురు ప్రధానులు

న్యూఢిల్లీ, అక్టోబరు 15: దేశాన్ని ప్రస్తుతం నలుగురు ప్రధాన మంత్రులు పరిపాలిస్తున్నారని శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ ఏ. ఐ. సి. సి. సమావేశంలో అన్నారు.

"శ్రీ మొరార్జీ పాలన ఉదయం 6 గం. కు ప్రారంభమై మధ్యాహ్నం వరకూ సాగుతుంది. 12 గం. నుండి సాయంత్రం 6గం. వరకూ జగ్జీవన్‌రాం. అప్పటినుండీ అర్ధరాత్రి వరకూ శ్రీ చరణ్‌సింగ్ ప్రధాన మంత్రిత్వం.

అర్ధరాత్రి తరువాత ప్రధానమంత్రి ఎవరో తెలుసా? రాజనారాయణ అని శ్రీ మున్షీ అన్నారు.

వాతావరణం

హైదరాబాదు, అక్టోబరు 16: నగరంలో నేటి వాతావరణ వివరాలు:

గరిష్ఠ ఉష్ణోగ్రత	31	సెం
కనిష్ఠ ఉష్ణోగ్రత	23	సెం
గాలిలో తేమ	71	శాతం

పార్టీ మరింత బలపడింది: కాసు

న్యూఢిల్లీ, అక్టోబరు 15: కాంగ్రెసు పార్టీలో సహకారాన్ని, సమైక్యతను పటిష్టం చేసుకోవాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఇతరత్ర నాయకులను అరెస్టు చేయుడం కంటే కక్ష్య తీసుకునే చర్యలు పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన తెల్పారు.

ఏ. ఐ. సి. సి. సమావేశంలో అధ్యక్షోపన్యాసాన్ని ఇస్తూ కాంగ్రెసు ఇప్పటికే బాగా బలపడిందని, జనత ప్రభుత్వం ఈ విషయాన్ని తేలికగా తీసుకోరాదని ఆయన హెచ్చరించారు.

ప్రజలు పెట్టుకున్న భ్రమ తొలగిపోయిందని, పలు రాష్ట్రాలలో పరిపాలన స్తంభించిపోయిందని ఆయన తెల్పారు.

మేలో జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశాలలో కాంగ్రెసు ఆత్మ విమర్శ చేసుకున్నదని, తగు చర్యలను ఈ వరకే తీసుకున్నదని, ప్రభుత్వం పద్దనుండి 8.33 శాతం బోనసు చెల్లింపు, నిర్బంధ డిపాజిట్ల పథకం రద్దు వంటి సౌకర్యాలను సాధించిందని ఆయన చెప్పారు.

శ్రీమతిగాంధిని కక్ష తీర్చుకోవడం కోసం అరెస్టు చేయడం జరిగిందని, ఆమె అరెస్టుతో పార్టీలో సహకారాన్ని, సమైక్యతను పటిష్టం చేసుకోవలసిన సమయం ఆసన్నమైనట్టు తనకు తట్టిందని శ్రీ రెడ్డి తెల్పారు. అధ్యక్ష పీఠాన్ని అలంకరించిన శ్రీ రెడ్డికి ఇరువైపులా ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శులు శ్రీ కె.సి. పంత్, శ్రీ వి.బి.రాజు కూర్చున్నారు.

జనతాప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చాలని, ఇందుకు తన సహకారం ఉంటుందని కాంగ్రెసు ఇదివరకే చెప్పిందని శ్రీ రెడ్డి తెల్పారు.

కాంగ్రెసు పరాజయాలకుగల కారణాలను ఉద్దేశించి, నేను క్షమించుమని కాని, జరిగింది మరచిపోవాలని కాని కోరడం లేదు. ప్రజల సమస్యలను పరిష్కరించాలని మాత్రమే కోరుతున్నాను" అన్నారాయన.

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి జనతా ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకుంటున్న నిదర్శనమేదీ కనబడదని ఆయన తెల్పారు. ధరలు పెరిగిపోతూ వస్తున్నాయని, విచ్చల విడిగా బందిపోటు దొంగతనాలు జరుగుతున్నాయి అని ఆయన చెప్పారు.

కాంగ్రెసు అధికారంలో లేనప్పటికి ధరల పెరుగుదల వంటి సమస్యలపై ప్రజల దృష్టిని కేంద్రీకరింప చేయగలుగుతున్నదని, పార్టీ నిర్వహించిన వివిధ ప్రదర్శనలు ప్రజల మద్దతు విస్తారంగా ఉన్నట్టు తెలియజేశాయని చెప్పారు.

జనతా ప్రభుత్వం కాంగ్రెసు కార్యకర్తలను చిత్రహింసలకు గురి చేస్తున్నదని రేడియో, టెలివిజన్ వంటి సామూహిక ప్రచార సాధనాల ద్వారా వారి ప్రతిష్టపై దెబ్బతీసే ఉద్యమాన్ని చేపట్టిందని శ్రీ రెడ్డి ఆరోపించారు.

ఇది 'నాగరిక ప్రభుత్వం' ప్రవర్తించవలసిన విధానం కాదని ఆయన తెల్పారు. కాంగ్రెసు బ్రహ్మాండమైన బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలబడిందని బ్రిటిష్ వారిని ఎదిరించే శక్తి కాంగ్రెసుకు ఉన్నదని చెప్పారు.

ఈ విషయాలను గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తెలియజేయాలని ఆయన ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

(5 వ పేజీ చూడుడు)

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రాజెక్టు నివేదిక: దస్తూర్ కంపెనీ సమర్పణ

న్యూఢిల్లీ, అక్టోబరు 15: విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి సంబంధించిన వివరమైన ప్రాజెక్టు నివేదికను ఆ కర్మాగారం ప్రాజెక్టు జనరల్ మేనేజరు శ్రీ హెచ్. ఆర్. ఎస్. రావుకు విశాఖపట్నంలో దస్తూర్ అండ్ కంపెనీవారు ఇవాళ అందచేశారు. దీనితో విశాఖ వద్ద కోస్తా ప్రాంతంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు విషయం మరో అడుగు ముందుకు సాగినట్లయింది.

ఈ నివేదికను ఇపుడు భారత ఉక్కు సంస (ఎస్. ఏ. ఐ. ఎల్.) పరిశీలించాల్సి ఉంది. అనంతరం ఉక్కు, గనుల శాఖకు దీనిని పంపుతారు. అపుడు ఈ కర్మాగారానికి పెట్టుబడి ఏఏ దశలలో ఎంతెంతగా ఉండాలనేది వారు నిర్ణయిస్తారు.

ఏటా ఈ కర్మాగారం 30 లక్షలటన్నుల ఉక్కు సామగ్రులు ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉంటుంది. పైరురాడ్లు, తేలిక మధ్యతరహా ఉక్కు సామగ్రులు, యూనివర్సల్ బీమ్‌మిల్ సామగ్రులు ఈ ఉత్పత్తులలో చేరి ఉంటాయి.

ఈ ప్రాజెక్టుకు కావలసిన ప్రాథమిక సౌకర్యాల కలనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎస్. ఏ. ఐ. ఎల్. వర్గాలవారు తెలియచేశారు. ఈ కర్మాగారానికి అవసరమైన ముడిసరుకులు, నీరు, విద్యుత్ సరఫరా, రైలు మార్గం సౌకర్యాలు, గృహ నిర్మాణ వసతుల గురించిన పథకాలు ఇంతకుముందే చాలా వరకు రూపొందించబడ్డాయి.

కర్మాగారం నిర్మించేచోట, గృహ నిర్మాణాలకు కేటాయించినచోట నేల వైశాల్యం గురించినపరిశీలనలు ఇంతకుముందే జరిగాయి. కర్మాగారానికి అవసరమైన స్థల సేకరణ కూడా చాలావరకు పూర్తి అయింది. మిగిలిన భూమి సేకరణకు అవసరమైన చర్యలు చాలా ముందుకుసాగాయి.

సముద్రంలో కొత్తచోట చమురు నిల్వలు

న్యూఢిల్లీ, అక్టోబరు 15: భారీ నిల్వలు ముడిచమురు లభించే మరో కొత్తచోటు సముద్రంలో కనుగొనబడింది. బొంబాయికి నైరుతి దిశగా 70 కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ ప్రదేశాన్ని "బసీన్ స్ట్రక్చర్" అని పిలుస్తున్నారు. పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు ఇక్కడ ఈ విషయం తెలియజేశారు.

ఈ కొత్త ప్రదేశంలో త్రవ్విన మొదటి బావిలోనే నూనె, వంట గాసు కూడా లభించగలవని తేలింది. "బసీన్ గాస్‌ఫీల్డు"కు దక్షిణంగా 65 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రదేశం ఉంది.

నవంబర్ నుంచి ప్రత్యక్షచర్యకు సచివాలయసిబ్బందిసన్నాహం

హైదరాబాద్, అక్టోబరు 15: తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులందరికీ గృహాలను నిర్మించాలని, లాల్ కమిటి నివేదికను రద్దు చేయాలని కోరుతూ ఈ కోర్కెలను నెలాఖరులోగా ప్రభుత్వం అంగీకరించకపోతే ప్రత్యక్షచర్యకు పూనుకుంటామని సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం, అధ్యక్షుడు శ్రీ ఎ. భైరవేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధం చేసి పబ్లిక్ సర్వీస్ కమీషన్ అభ్యర్థులను నియమించడంపట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వీరు తీవ్రంగా ఖండించారు. ఈ నియామకం వల్ల నగరంలో 2,100 మందికి ఉద్యోగాలు పోతాయని వారు తెలిపారు. తాము ఇటీవలన ముఖ్యమంత్రిని కలసి ఈ విషయంలో చర్చలు జరిపినపుడు ఆయన కొంత సహాయం చేస్తానన్నారు. కానిఅందుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

ప్రభుత్వం డిసెంబరులోగా తీర్చకపోతే, ప్రత్యక్షచర్యకు పూనుకుంటామని అనంతపురం సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది.

ప్రాంతీయకరణ పథకాన్ని, నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దు చేయాలని, ఉద్యోగులందరికి బోనస్, వైద్యభృతి చెల్లించాలని వీరు కోరారు.

వీరు తమ కోర్కెల సాధనకు నవంబరు, డిసెంబరు నెలలో కోర్కెల దినం, ధర్నాలు, సభలు వంటివి నిరాహారదీక్షలు జరపటానికి ఈ సమావేశంలో కార్యవర్గం నిర్ణయించింది.

ఎన్. జి. ఓ. ల హెచ్చరిక

రాష్ట్ర ఎన్.జి.ఓ. సంఘం కోర్కెలను

బంగారం ధర పెరుగుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: బంగారం ధర ఇదివరకు ఎన్నడూలేనంతగా, రికార్డు స్థాయికి పెరిగింది. మార్కెట్లో నిన్న 10 గ్రాముల ధర రూ 654 పలికింది. ఎగుమతులకు గిరాకీ పెరగడం, బంగారు దొంగ రవాణాపై అదుపు బంగారం నిల్వల కొరత యిందుకు కారణమని తెలుస్తుంది.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఉద్యోగ ప్రకటన

ఈ క్రింద సూచింపబడిన జాతుల అభ్యర్థులనుండి పోలీసు కానిస్టేబుల్, నగర పోలీసు ఉద్యోగములకొరకు ఈ దిగువ సంతకముదారు దరఖాస్తులు కోరవైనది. ఉద్యోగము నకు తగిన అర్హతలు దిగువ సూచింపబడినవి.

జాతులు	వయస్సు	ఎత్తు	ఛాతి	విద్యార్హతలు
షెడ్యూల్డు జాతులు	18సం.లు 34 సం.లు మధ్య వయస్కులు	167.6 సెం.మీ.లు	81.3 నుండి 86.3 సెం. మీ. లు.	మెట్రిక్యులేషన్ అన్నై న
వెనుకబడినజాతులు:	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—
గిరిజనులు:	18సం.లు 45సం. మధ్యవయస్కులు	—డిటో—	—డిటో—	—డిటో—
[illegible]	—డిటో—	160 సెం. మీ.లు	78.8 నుండి 78.8సెం.మీ.	8 వ తరగతి అన్నై న.

పూర్తిచేయబడిన దరఖాస్తులు పైన పు చేసినవి విద్యార్హతల సర్టిఫికేట్ లతో సహా 31—10—1977 తారీకునాడు కార్యాలయమునకు రాగలరు.

డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్,
సి. ఏ. ఆర్. హెడ్ క్వార్టర్స్,
పేట్లాబురుజ, హైదరాబాదు.

[illegible] No. 9??/Advt/77

huda
హైదరాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ
పరిశ్రమ బిల్డింగ్, హైదర్ గూడ, హైదరాబాద్—500029.

వనస్థలీపురం రెసిడెన్షియల్ కాంప్లెక్స్

అద్దె కొనుగోలు పద్ధతిపై ఇండ్ల కేటాయింపుకొరకు డిమాండ్ సర్వే

ప్రకటన

వనస్థలిపురం రెసిడెన్షియల్ కాంప్లెక్స్ హైదరాబాదు—విజయవాడ జాతీయ రహదారిపై కి.మీ. 12/7 వద్ద మరియు ఆటోనగర్ కెదురుగా. హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీచే అభివృద్ధి పరచబడిన లప్పి నదుపాయాలు గలవసతివాడ. హౌసింగ్ ప్రోగ్రాము యొక్క 1వ ఫేజుక్రింద ఈ కాంప్లెక్సునందు 620 గృహములు చేపట్టబడినవి మరియు ప్రస్తుతం అవి నిర్మాణంలో వున్నాయి. 2వ ఫేజు ప్రోగ్రాం క్రింద మరియొక 600 గృహములు నిర్మాణం చేపట్టడానికి తలపెట్టబడింది. దిగువ తెలిపిన విధంగా వివిధ తరగతులకు చెందిన గృహాల కేటాయింపు యొక్క గిరాకీని నిర్ణయించు నిమిత్తమై రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

	ప్లాటు ఏరియా చదరపు మీటరు	గృహంయొక్క మొత్తం వైశాల్యం చ. మీటర్లు	తాత్కాలిక ఖరీదు (అమ్మకం పన్నుతో)
అల్పాదాయ వర్గం ఒకేసారి అమ్మకపు పద్ధతి			రూ.
ఆర్థికంగా వెనుకబడిన తరగతులు ... మధ్యాదాయ వర్గానికి చెందినకొన్ని గృహాలు లభించగలవు (ఆదాయపు వర్గము రూ. 601 నుండి రూ. 1500)	210	74.78	46,000
అల్పాదాయ వర్గం. (ఆదాయపు వర్గము రూ. 351 నుండి రూ. 600)	125	35.56	18,000
ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఆదాయపు వర్గం : రూ. 350 కు తక్కువ)	50	23.42	7,500
దరఖాస్తుతో పాటు చెల్లించవలసిన ధరావతు సొమ్ము.	రు.200 (మధ్యాదాయ వర్గం కొరకు)	రు.100 (అల్పాదాయ వర్గం కొరకు)	రూ.50. (ఆర్థికంగా వెనుకబడిన తరగతులకొరకు)
కేటాయింపు సమయంలో ముందుగా చెల్లించి వలసిన మొత్తం :	అంచనా విలువలో 20శాతము సొమ్ము.		
మిగిలిన మొత్తాన్ని వడ్డీతో పాటు సమాన నెలసరి వాయిదాలలో చెల్లించవలసిన కాలం.	10సం. లోపు(మధ్యాదాయ వర్గం కొరకు)	13సం.లోపు (అల్పాదాయ వర్గంకొరకు)	18సం.ల లోపు(ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కొరకు)

ఆసక్తి గల అభ్యర్థులు రూ. 5—మాత్రమే (పోస్టు ద్వారా పొందగోరిన ఎడల రూ. 3 అదనముగా) చెల్లించి హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఆఫీసు నుండి పొందిన నిర్ణీత ఫారములో దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. ఇతర వివరములు ఆఫీసులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ప్రాజెక్ట్సు) వారి నుండి స్వయముగా పొందవచ్చును.

భర్తీచేయబడిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేది 9—11—1977

హైదరాబాదు,
6—10—1977.

వి. కె. బావా.
వైస్ ఛైర్మన్.

హాంగ్ కాంగ్ లో స్మగ్లింగ్ వ్యాపారం చేస్తున్న భారతీయుని అరెస్టు

వికోలు, అక్టోబర్ 15: హాంగ్ కాంగ్ లో స్మగ్లింగ్ చేస్తున్న ఒక భారతీయుని అరెస్టు చేసినట్లు కస్టమ్స్ అధికారులు నిన్న ప్రకటించారు. ఆయన రు. 1.10 లక్షలు విలువ చేసే చేతి గడియారాలు, సిగరెట్ లైటర్లు నెక్ లెస్ లు, ఇతర వస్తువులను జపాన్ కు స్మగ్లింగ్ చేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

ఆయన పేరు గోవింద గిద్వానిగారి. హాంగ్ కాంగ్ లోని క్యలూన్ నగరంలో దర్జీ వ్యాపారం చేస్తున్నాడు. కస్టమ్సు ఫ్రిస్కి ఉల్లంఘించినందుకు ఆయనను నిర్బంధంలోకి తీసుకొన్నారు.

ఉబ్బస వ్యాధి పీడితులకు గమనిక
చిత్రకూట ఆశ్రమ మహాత్ముని అన్నమూ, దగ్గు, పూపిరాడకపోవడం వంటి రోగములు 26—10—77 తేదీనుండు పౌర్ణమినాడు పాలలో మూలికలు సేవిస్తే నయమగును. ఇంగ్లీషులో వ్రాయండి
Dama Haran Ashram
P.O. Chitrakoot, U.P.210204

అమ్మబడును

మీ ఆంజనేయ వైవ పట్టుచీరపుకు పనికివచ్చు, స్పిన్నర్ ఆఫ్ పారిన్ బొమ్మ మరియు బొమ్మ పరిపడు చీరువా అమ్మకమునకు సిద్ధముగానున్నది.
వివరములకు : వలివేటి రామకృష్ణారావు మెయిన్ రోడ్డు, నూజివీడు.

గుంటూరు మునిసిపాలిటీ
నోటీసు

రావు బహదూరు శ్రీ సి. వి. కె. నాయుడు మున్సిపలు కూరగాయల మార్కెట్టుపై అంతస్తు నిర్మించుటకుగాను పుర పాలక సంఘమువారు ప్రభుత్వమువారి నుండి రు. 1,80,000 లు ఋణమును కోరిరి. ఇందుపై ఎవరికైనను అక్షేపణ ఉన్నయెడల, వలపోలుగాని యున్న ఎడల 30—10—77 తేదీలోపల తెలుపవలసి నదిగా కోరడమైనది.

వి. నాగేశ్వరరావు,
కమీషనరు అండ్ స్పెషలుఆఫీసరు
మున్సిపలుఆఫీసు, గుంటూరు12—10—77

సాంకేతిక విద్య

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే జరుప బడు అగ్రికల్చర్ డ్రాయింగు లోయరు & హైయరు పరీక్షలకు 4 నెలలు శిక్షణ పొందుటకై 8 వ క్లాసు ఎస్.ఎస్.సి., ఇంటర్ & బి.ఏ., బి.ఎస్సి. ప్యాసు లేక ఫెయిలు అయిన విద్యార్థినీ విద్యార్థులనుండి దరఖాస్తులు కోర బడుచున్నవి. హాస్టలు వసతి కల్పించబడును. మెరిట్ స్కాలర్ షిప్పులు గలవు. ఈ కోర్సులో ప్యాసుఅయినవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటు లోనూ, హైస్కూలునందు, పంచాయితీ సమితులలోనూ, పంచదార ఫ్యాక్టరీలలోనూ టులాకో పరిశోధన సంస్థలలోనూ ఫీల్డు మెన్ ఫీల్డు అసిస్టెంట్లు గాను, డ్రాయింగు టీచర్లుగను ట్రావ్సు టీచర్లుగను పనిచేసి నెలకు రు. 380నుండి రు. 600 లు వరకు జీతము పొందుటకు అర్హులు. "పోస్టలు ట్యూషనుకూడా కలదు" ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య ప్రాంతములలోనూ పరీక్షా సెంటర్లు కలవు. తాత్కాలిక ఉద్యోగములు చేయు వారికి ఉదయము, సాయంత్రము ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుచున్నది. పూర్తి వివరములకు అప్లికేషన్లు కావలసిన వారు దిగువ ఏ చిరునామానుండియైన సనా రూ. 2—00 లు ఎం. ఒ. పంపిగాని, స్వయముగాగాని పొందవచ్చును. ప్రిన్సిపాల్ :

S. S. V. T. Institute,
Meharnagar, Kakinada-3, OR
H.No. 68/A, VengalRao Nagar
Hyderabad-5000??.

గమనిక: అగ్రికల్చర్ లోయరు & హైయరు ——పరీక్షా ఫలితాలు మావిద్యార్థులందరికి పోస్టలు ద్వారా తెలియజేయడమైనది. మా విద్యార్థులు 92% ప్యాసైనారు.

హైదరాబాద్ రేసులు

ఆదివారం రేస్ కార్డ్

హైదరాబాదు, అక్టోబరు 15: మలక్ పేట్ ఆదివారంనాడు జరిగే గుర్రపుపందాల వివరాలు క్రింది విధంగా ఉంటాయి:—

1 వ రేసు, ది క్లైవ్ స్టేట్ ప్లేట్. 1600 మీ. క్లాస్:3, మ. 2.00 గం. కు
1. ది వాలియెంట్— ఇబ్రాహిమ్— 60. 2. స్విఫ్ట్ అరో— దేవరాజ్ — 55. 3. హాట్ లవ్— ఎ. ఖాన్— 53 స్వర. 4 సింధర్ ప్రిన్సెస్— ప్యారు— 52. 5. క్రానికల్— డి సిల్వర్ — 50 స్వర. 6. రాయల్ రాంక్— కరన్— 50.

2వ రేస్, ది ఢిల్లీ ప్లేట్. 1000 మీ. క్లాస్:ఏ. 2—40 గం. కు.
1. ఆరావాడ— డి సిల్వర్ — 61. 2. హాట్ కిల్— ఎండి. ఖాన్ — 60. 3. సిల్వర్లింగ్ ప్రెట— కరన్— 59 స్వర. 4. ప్రిన్సలవ్ ఎవరెస్ట్— దేవరాజ్— 56. 5 లవిడియార్యా— లారెన్స్— 46 స్వర. 6. బర్నా— ప్రింట్ — ప్యారు— 45. 7. రాస్ రింక్— సావర్— 45. 8. సెసిన్— కృష్ణన్— 45. 9. శ్రీమ్యు— విరమణ— 45. 10. ది అగ్ లన్ట్— పెరుమాళ్— 45.

3 వ రేసు, ది ఎప్సన్ ప్లేట్. 1400 మీ. క్లాస్:ఏ 3—15 కు.
1. ది డైరెక్టర్— విరమణ— 60. 2. అర్మిన్ షైన్ — పూనవాలా— 59 స్వర. 3. గ్రీన్ పీజర్స్— లారెన్స్— 58 స్వర. 4. భాగ్యలక్ష్మి— ఉమేష్— 58. 5. టిప్—టిప్ — ఇ. ఆల్ ఫోర్డ్— 56. 6. హోల్డెన్ హార్వెస్ట్ — వై. ఖాన్— 53. 7. బ్యూటీఫుల్ లవ్ — వాసిల్— 49 స్వర. 8. శ్రీ శ్రీ— సమర్— 49.

4 వ రేస్, ది రాజా ఆర్. వి. ఆర్. కె. రంగారావు ఆఫ్ కిర్లంపూడి మెమోరియల్ కప్. 1200 మీ. క్లాస్:4 3.50 కు.,
1. శ్రీ శ్రీ— సుసువార్ — 60 2 నాట్ టు వర్రీ— ఎండి. ఖాన్— 59 స్వర. 3. ది ప్రెసిడెంట్— ఎస్. మార్షల్— 57. 4. బ్యాగెనస్— జబార్ స్వర. 5. ఫరెవర్ యువర్స్— కరన్— 51.

5 వ రేసు, ది ఆర్మీ కప్. 1600 మీ. క్లాస్—2 4—25 కు.
1. రివర్ ప్రెస్— ఎండి. ఖాన్— 60 2. ధర్మ దాత— రహమాన్— 57. 3. స్విఫ్ట్ మెన్— ఎస్ మార్షల్— 57. 4. గ్రేట్ పీర్— పూనవాలా — 57. 5. కాంకొరినా— సమార్ — 55 స్వర. 6. వెనుంబక— వై. ఖాన్— 53. 7 రాయల్ వన్ — కరన్— 52. 8. కింగ్ బర్డ్— ఎల్. మార్షల్— 50. 9. రాయల్ రోమన్— ప్యారు— 47.

6 వ రేసు, ది. గుంటూరు ప్లేట్. 1000 మీ. క్లాస్—ఏ. 5—00 కు.
1. అవనోవ— కరన్—60. 2. నవ ప్రెస్— వెంకటేశన్— 56. 3. మైకెల్ ఏంజెలో— ప్రిన్సన్— 54. 4. స్ట్రైక్ ఆఫ్ హాలీయ్యాన్— మసువార్—49స్వర. 5. రెడ్ సాత్— వై. ఖాన్ — 48 స్వర. 6. స్కాండెక్సో— పిల్స్ — 43 స్వర. 7. సావరిన్ పాట్— ఇకాడ— 47. 8. రాయల్ రిడిల్— పెరుమాళ్— 46. 9. వ్లాడిమిర్— కృష్ణన్— 45

జాక్ పాట్:— 2, 3, 4, 5, 6 రేసులు.
ట్రిబుల్:— 4. 5, 6 రేసులు.
మొదటి తనాలా:— 3వ రేస్.
రెండవ తనాలా:— 5వ రేసు.

హంతకుని ఆత్మహత్య

బళ్ళారి, అక్టోబర్ 15: మొన్న భార్యను, మరదలిని హత్య చేసిన బాబూరావు అనే వ్యక్తి నిన్న యిక్కడకు 5కిలోమీటర్ల లోని అడ్డసగుండు రైల్వే స్టేషన్ సమీపంలో అమరావతి ఎక్స్ ప్రెస్ క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. (స్వ.వి.)

కదిరి తాలూకా తవళ్ళు గ్రామంలో జరిగిన అనంతపురం జిల్లా సుగాలిమహాసభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర రెవిన్యూశాఖమంత్రి శ్రీ పి. వరపారెడ్డి

సంపూర్ణ విప్లవ సందేశ ప్రచారానికి 300 పాదయాత్రలు

హైదరాబాదు, అక్టోబర్ 15: శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సంపూర్ణ విప్లవ సందేశాన్ని మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలకు వివరించి తెల్పడానికి జయప్రకాశ్ అమృత్ మహోత్సవ్ సమితి రాష్ట్ర విభాగం 300 పాదయాత్రలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి నాందిగా ఇక్కడికి సమీపంలోని సరూర్ నగర్ లో డా. సి. టి. వెంకటాచారి నాయకత్వంక్రింద పదయాత్ర బృందానికి స్థానిక ప్రజలు స్వాగతం ఇచ్చారు.

నల్గొండజిల్లా దేవరకొండలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో జయప్రకాశ్ అమృత్ మహోత్సవ్ సమితి రాష్ట్ర విభాగం కార్యదర్శి శ్రీ సి. వి. హరి సంపూర్ణ విప్లవాన్ని దేశంలో కొనసాగించవలసిన అవసరాన్ని గూర్చి, అన్ని గ్రామాలలో లోక్ సమితుల ఏర్పాటును గూర్చి ప్రసంగించారు.

స్థానిక న్యాయవాదులు సర్వశ్రీ ఎం. కొండలరావు, ఎం. రంగారెడ్డి, తెలుగు పండితులు సర్వశ్రీ నరసింహాచార్యులు, సుదర్శనం పతితో ప్రసంగించారు. సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ ఎల్. చంద్రశేఖరరావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ బందారు జనార్దన్ వందన సమర్పణ చేశారు.

గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల పెరుగుదల

హైదరాబాద్,అక్టోబర్15:1976—77 ఖాదీబట్టల అమ్మకాలు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు అధికమయ్యాయి: 1971—72 లో రు 450.37 లక్షలు కాగా క్రిందటి ఏడాదిలో రు 990.33 లక్షలు. ఖాదీబట్టల అమ్మకాలు రు 109.79 లక్షలు. గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు రు 880.54.

రాష్ట్రంలో కూడా ఖాదీ ఉత్పత్తులు పెరిగాయి. 76—77లో ఖాదీ ఉత్పత్తులు రు 356.50 లక్షలని అంచనా. కాగా 71—72లో రు 192.03 లక్షలు మాత్రమే. అలాగే గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు కూడా ఐదేళ్లకాలంలో రెట్టింపు అయ్యాయి. 71—72లో రు 348.99 లక్షలు. కాగా 76—77లో రు 760.60 లక్షలు. రాష్ట్రంలో 76—77లో పూర్తికాలం పద్ధతి లేక పార్ట్ టైమ్ పద్ధతిలో 2.72 లక్షల మంది ఉపాధి పొంద గలరని ఒక అధికార ప్రకటన తెలియజేసింది.

చౌకదుకాణవ్యాపారి అరెస్టు

హైదరాబాద, అక్టోబర్ 15: రేషన్ కార్డులున్నవారికి చెక్కెర సప్లయ్ చేయకుండా దానిని స్థానిక వ్యాపారికి ఎక్కువ ధరకు అమ్మాడన్న ఆరోపణపై చవుక ధర దుకాణ వ్యాపారి ఒకరిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

ఆసియావ్యవసాయ పరపతి సంఘం: సహాయానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 15: ఆసియా ప్రాంతీయ వ్యవసాయ పరపతి సంఘం మొదటి సర్వసభ్య సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది. ఈ సంఘం ఏర్పాటుకు అన్ని విధాల సహాయసహకారాలు అందించవలసిందిగా సభ్య దేశాలకు, అర్థిక సంస్థలకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

వ్యవసాయ పరపతిరంగంలో మున్ముందుగా ఈ ప్రాంతం మొత్తానికీ వర్తించే ఒక పద్ధతిని గూర్చి రూపొందించడానికి వీలుగా ప్రత్యేక ప్రతిపత్తి గల స్వతంత్ర ప్రాంతీయ వ్యవస్థ ఏర్పాటు ఎంతైనా అవసరమని సభ్య ప్రతినిధి వర్గం, వ్యవసాయ పరపతి, సహకార సంఘాలకు సంబంధించిన తృతీయ ఆసియా సదస్సు ఆమోదించిన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

మలక్ పేట ప్రత్యేకము
నేటి ముఖ్యాంశము
ది ఆర్మీ కప్
ది రాజా ఆర్. వి. ఆర్. కె. రంగారావు ఆఫ్ కిర్లంపూడి మెమోరియల్ కప్
మొదటి పందెము మ॥ 2 గంటలకు ప్రారంభమగును

హైదరాబాదు రేసు క్లబ్బు— స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన టర్ఫ్ అథారిటీ

ఆకాశవాణి
ఆదివారం 16-10-77

హైదరాబాదు-ఏ

ఉ. 6—10 భక్తిరంజని 6—40 సుభాషితాలు 6—45 పొలం పనులు, 6—55 వరంగల్ జిల్లా సమాచార శీర్షి 7—15 సంగీత సుధ: ఎమ్. డి. రామనాథన్: గానం 8—30 పి. రాజేశ్వరి: వీణ 9—30 నగరవాణి 9—45 చిత్రసీమ.

మ. 11—45 చిత్రసీమ 12—00 మాలతి పద్మనాభరావు: వాద్య బృందంతో: గానం 12—40 కార్మికుల కార్యక్రమం 1—20 పాడి—పంట 2—10 బాల వినోదం 3—00 సంక్షిప్త శబ్ద చిత్రం.

సా. 5—30 లలిత సంగీతం 6—05 స్థానిక ప్రకటనలు: పాట 6—25 గ్రామసీమలు 6—40 నాటా—మంచి 7.00 రాష్ట్ర వ్యవసాయ సూచనలు, వాతావరణం 7—15 ఇల్లు—వాకిలి 7—45 స్వర తరంగిణి 8—45 జానపద గేయాలు 10—00 ధ్యానగీతి.

హైదరాబాదు-బి

ఉ. 6—40 ఈశ్వర అల్లా తేరేనామ్ 9—05 గీత్ 9—15 గీత్, గజల్, ఖవాలి 10—00 వయొలిన్ వాదన్.

మ. 1—45 వాద్య సంగీత్ 2—00 పిల్మిగానే.

రా. 8—05 సర్వం 8—35 సుగమ్ సంగీత్, కాంతా సక్సేనా 9—00 గజానన్ క్వాడ్: వయొలిన్ 9—30 షైరంగ్.

యువవాణి

ఉ. 7—10 కర్ణాటక సంగీతం, వి. సరస్వతి: వీణ 8—30 గుల్దస్తా.

సా. 5—30 కదంబ కార్యక్రమం 6—15 హిందూస్థానీ సంగీతం 7—05 నాటిక

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని 6—40 సూక్తిముక్తావళి 6—45 పొలం పనులు 6—55 జిల్లా సమాచార శీర్షి 7—15 జానపద గేయాలు 7—30 అమరవాణి జొన్నల సూర్యనారాయణ మూర్తి 8.30 బొమ్మరిల్లు 9—00 బురిడి లక్ష్మీనాయుడు గానం

మ. 12—00 ధర్మసందేహాలు 12.40 కార్మికుల కార్యక్రమం 1—00 పసిడి పంటలు 1—10 వెలుగుబాట, చిత్ర తరంగిణి 2—10 వి. ఎస్. లక్ష్మీరావు: వయొలిన్ 3—00 సంక్షిప్త శబ్దచిత్రం.

సా. 5—30 బుర్రకథ 6—25 యువవాణి 7—00 రాష్ట్ర వ్యవసాయ సూచనలు 7—15 వంటసీమలు 7—45 స్వరతరంగిణి.

8—30 వాద్యబృందం 9—15 హిందీ కార్యక్రమం 9—30 విజయ విలాసం—కూచి నీరభద్రశర్మచే కథా కాలక్షేపం.

కడప

ఉ. 6—10 భక్తిరంజని 6—40 సుభాషితాలు 7—15 చిత్రాంజలి 7—45 స్తుతివాణి 8—30 కర్ణాటక సంగీత సభ 9—45 చిత్రసీమ.

మ. 11—45 చిత్రజగత్తు 12.40 కార్మికుల కార్యక్రమం 1—00 మధుర స్మృతి.

సా. 5—30 లలిత సంగీతం: కె. ప్రియం వద 7—00 రాష్ట్ర వ్యవసాయ సూచనలు 7—15 పాడిపంటలు 8—30 చిత్రసీమ 10—05 లలితగీతి.

మద్రాసు-బి

మ. 1—30 సంక్షిప్త శబ్ద చిత్రం. (తెలుగు)

భారత వాణిజ్య బృందం యూరప్ పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 15: బంకిపీ ఆర్థిక సంస్థ సహాయం పొందుతున్న దేశాలతో వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో సత్సంబంధాలు అభివృద్ధి చేసుకునే ఉద్దేశ్యంతో 4గురు సభ్యులుగల ప్రతినిధివర్గం ఈ నెల 16వ తేదీన బయలుదేరి బెల్జియం, జర్మనీ, హాలెండ్, డెన్మార్క్ లలో 3వారాలపాటు పర్యటిస్తారు. హైదరాబాద్ లోని దక్కన్ కాస్టింగ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టరు శ్రీ బి. జి. శాస్త్రి ఈ పర్యటన బృందానికి నాయకత్వం వహిస్తారు.

భారతదేశం, యూరోప్ అర్థిక సంస్థతో స్నేహసంబంధాల పెంపొందించుకోవటానికి యిది మంచి అవకాశంగా అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

భారతదేశం ఈ సంవత్సరం రూ. 340 మిలియన్ల విలువచేసే ఇంజనీరింగ్ సరకు లాను యూరోప్ అర్థిక సంస్థకు సరఫరా చేస్తున్నది. 1978వ సంవత్సరంలో రూ. 430 మిలియన్ల, 1980 సంవత్సరం నాటికి రూ. 900 మిలియన్ల విలువచేసే సరకులను యూరోప్ దేశాలకు సరఫరా చేస్తుంది.

నవబౌద్ధులకు రాయితీలు: కోరిన 13వేలమందిఅరెస్టు

బొంబాయి, అక్టోబరు 15: హరిజనులు, షెడ్యూల్డు కులాలవారికి ఇస్తున్న సదుపాయాలను నవ బౌద్ధులకు కూడా ఇవ్వాలని, హరిజనులపై అత్యాచారాలను ఆపాలని కోరుతూ ప్రదర్శనలు జరిపి మహారాష్ట్ర మొత్తం మీద 13 వేల మంది నిన్న అరెస్టయ్యారు. వారిలో ఎక్కువ మంది రిపబ్లికన్ ఖోబ్రగాడే, గవాయ్ వర్గాలకు చెందిన వారు.

ప్రదర్శకులు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్దకు పూరేగింపులు జరిపారు. ప్రదర్శకులలో స్త్రీలు కూడా వున్నారు. అందరిని అరెస్టుచేసి తిరిగి విడుదల చేశారు.

దేశంలో మొదటిసారిగా విశ్వవిద్యాలయంలోహరిజన గిరిజనశాఖలపై అధ్యాయనం

తిరుపతి, అక్టోబరు 15 : శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎం. ఏ. ఫైనల్ చదువుతున్న సాంఘిక విజ్ఞానశాస్త్ర విద్యార్థులకు హరిజన, గిరిజన అధ్యయనంపై ఒక ప్రశ్న పత్రాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఇటువంటి అధ్యయనాన్ని విశ్వవిద్యాలయంలో ప్రవేశ పెట్టడం ఇదే మొదటిసారని సాంఘిక విజ్ఞానశాస్త్రశాఖాధిపతి డా. ఎ. సత్యనారాయణ తెలియజేస్తున్నారు. (స్వ. వి.)



సింగనమల సమితిలోని గార్లదిన్నె గ్రామంలో ఈ మధ్య ఎరువుల వారోత్సవం జరిగింది. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ టి. పెద్దిరెడ్డి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతపురం తాలూకా పౌరసంబంధాధికారి శ్రీ ఎస్. కొండన్న అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల (రహదారులు మరియు భవనముల) శాఖ
మార్పు చేయబడిన చిట్ టెండరు నోటీసు
No. 1. A. 8 / Edn. / 42 / 77 — తేది: 11—10—77

ఈ దిగువ పనిని చేయుటకు రిజిష్టరై వున్న 1వ తరగతి సివిల్ కాంట్రాక్టర్లు / పేరు పొందిన సంస్థలు మరియు చీఫ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) వారిచే ఆమోదింపబడిన కాంట్రాక్టర్ల నుండి ఎల్. ఎస్. కాంట్రాక్టుపై సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్&బి) వారిచే తమ కార్యాలయములో ఈ దిగువ తెల్పిన తేదీనాడు మధ్యాహ్నం 2 గంటల వరకు చేరునట్లు కోరబడు చున్నవి. టెండర్లు అందుకోబడిన నాడే సాయంత్రం 3—00 గంటలకు తెరువబడును. ఈ కాంట్రాక్టునందు సివిల్ పనులు మాత్రమే చేరియుండును.

వరుస నెం.	పని పేరు	టెండరు పెట్టుబడి యొక్క 1½%వంతున ధరావత్తు సొమ్ము	అగ్రిమెంటు పొందు సమయమున 1% వంతున ధరావత్తు	ఇ.ఇ.	పని పూర్తి కాల పరిమితి	టెండరు షెడ్యూ లు ఖరీదు	దరఖాస్తు అందుకొను టకు ఆఖరు తేది	టెండరు షెడ్యూళ్ళు జారీ చేయ బడుతేది	టెండర్లు తెరుచుతేది
1.	కాంవర్సి, హైదరాబాదు సందు బోర్డు ఆఫ్ ఇంట ర్మీడియట్ ఎడ్యుకేషన్ కొరకు ఆఫీసు భవనమును నిర్మించుట. (సివిల్ పనులు మాత్రమే)	రు. 60000	రు. 40000	(ఆర్ & బి) సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్	12 నెలలు	రు.పై. 94.05	15.11.77	21.11.77 నుండి 23.11.77 వరకు	28—11—77

టెండరు డాక్యుమెంట్ల నమూనా కొరకు దరఖాస్తులను చీఫ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి.) వారి చిరునామాకు పంపవలెను. ఈదరఖాస్తులలో టెండరు షెడ్యూళ్ళఖరీదును పైన 8వ కాలములో తెలియపర్చిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారా పొందునట్లు "88: Public Works Remittance. III Other Remittance" అను హెడ్ క్రింద జమ కట్టి సదరు చలానును మరియు పైపనికి టెండరు పెట్టుటకు అవసరమైన రిజిస్ట్రేషను తాలూకు నిర్దుష్ట పత్రమును తోడ జతపర్చి పంపవలెను. ఏకారణమును తెలుప కుండగనే ఏదేని లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారము చీఫ్ ఇంజనీరు వారు కలి యున్నారు. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఎట్టి పరిస్థితులందోను వాపసు ఇవ్వబడదు.

చీఫ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) & అడ్మినిస్ట్రేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు

ఈ దిగువ తెల్పిన పనికిరాని ప్రభుత్వ వాహనములను "వున్నవి వున్నట్లు వున్నచోటనే" అను పద్ధతిపై కొనుగోలు చేయుటకు సీలువేసిన టెండర్లు డిప్యూటీ డైరెక్టరు, ఇన్ఫర్మేషన్ & పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంట్, రామారావు స్ట్రీట్, గాంధీ నగర్, విజయవాడ—3 వారిచే తమ కార్యాలయమునకు ది. 10—11—77 నాడు మధ్యాహ్నం 3 గం. ల వరకు లేక అంతకు ముందుగా చేరునట్లు కోరబడుచున్నవి.

1. సదరు టెండర్లు అదే దినమున సాయంత్రం 4 గం. లకు ఆ సమయమందు హాజరైవున్న టెండరుదారులు లేక వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో తెరువబడును.
2. రు. 5—25 ల రొక్కముగా లేదా డిమాండ్ డ్రాఫ్టు రూపములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడనందు చెల్లించబడునట్లు, డిప్యూటీ డైరెక్టర్, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంట్, విజయవాడ వారిపేర్న చెల్లించి టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును. ఈ విధముగా టెండరు షెడ్యూళ్ళకై చెల్లించినరుసుము ఎట్టి పరిస్థితులందోను వాపసు ఇవ్వబడదు.
3. టెండరు షెడ్యూళ్ళ సప్లయికొరకు దరఖాస్తులు డిప్యూటీ డైరెక్టర్ చిరునామాకు పంపుతూ సదరు దరఖాస్తుతోపాటు రు. 5—25 లకు రొక్కము లేదా డిమాండ్ డ్రాఫ్టును జతపర్చి ఈ కార్యాలయమునకు ది. 27—10—77 నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.
4. ఆసక్తిగల టెండరుదారులకు టెండరు షెడ్యూళ్ళు ది. 22—10—77 నుండి 27—10—77 వరకు అన్ని పని దినములలో ఉ. 11—30 గం. నుండి సా. 4 గం. మధ్య జారీ చేయబడును.
5. ప్రతి టెండరుదారు తమ టెండరుతోపాటు ప్రతి ఐటము కెదురుగా తెలిపిన ధరావతు సొమ్మును దాఖలు పర్చవలెను. ప్రతి ఐటమునకు విడివిడిగా టెండర్లు దాఖలు పర్చవలెను.

వ.నెం.	వెహికల్ వివరాలు	ప్రదేశము	పని మానం	చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్
1	2	3	4	5
1.	వ్యాన్: ఏ. పి. డబ్ల్యు. 2420 తయారీ: విల్లీస్ స్టేషన్ వ్యాగన్ మోడల్: వ్యాన్ టైప్ చేసిస్ నెం.4×4—75—11190 ఇంజన్ నెం. 75518 తయారైన సంవత్సరము: 1959.	డిస్ట్రిక్టు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కార్యాలయము, రామచంద్రరావుపేట, ఏలూరు—2, ప. గో. జిల్లా.	వంక్య 1	రు. 100
2.	జీప్: ఏ పి ఎక్స్ 8890 మేక్: సి జె 3 బి, ఇంజన్ నెం. 580858 సంవత్సరము: 1958 చేసిస్ నెం. 573760 బి.	అసిస్టెంట్ రేడియో ఇంజనీర్ కార్యాలయం, గిరి స్ట్రీట్, సత్యనారాయణపురం, విజయవాడ—11.	1	200
3.	వ్యాన్: ఏ పి జె 5012 తయారీ: డాడ్జి మోడల్: పికప్ వ్యాన్ హోసెన్ క్యాన్ వాస్ టాప్, ఇంజన్ నెం. పి—6—డి 2—పి ఏ 5157 చేసిస్ నెం. 56—82— 12—6090— 3564. తయారైన సంవత్సరం: 1960.	తాలూకా ఆఫీసు గుడివాడ, కృష్ణాజిల్లా.	1	150

6. విజయము పొందిన టెండరుదారు, టెండరు అంగీకరించినట్లు సమాచారం అందిన తేదీ లగాయితు 10 రోజులలోగా వాహనముల మొత్తం విలువను చెల్లించవలెను. అలా చేయనంతట తాను చెల్లించిన డిపాజిట్టు ఋక్తసరముకాబడును.

సం/- డిప్యూటీ డైరెక్టర్
జోన్ — II విజయవాడ.

DIPR No. 943/Advt/77

భారత్‌ను అప్రతిష్టపాలు చేసే ప్రకటనలు చేయవద్దు: ఇందిరకు వాజపాయి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: శ్రీమతి ఇందిరాగాంధీ తన రాజకీయ ప్రత్యర్థులను అప్రతిష్టపాలు చేసేందుకు నిష్కారణము, నిరాధారము అయిన ఆరోపణలను చేస్తున్నారని, విదేశాంగశాఖమంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజపాయి నేడు విమర్శించారు. విదేశాల్లో భారత కీర్తి ప్రతిష్టలను దెబ్బతీసే ప్రకటనలు చేయవద్దని ఆయన శ్రీమతి గాంధీకి విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి గాంధీ తన లక్ష్యాన్ని సాధించుకోవడానికి నడుస్తున్నతీరు, చెబుతున్న మాటలు భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారికి తగినవిగా లేవని శ్రీ వాజపాయి నేటి ఉదయము ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ఆమె చేస్తున్న ప్రకటనవల్ల విదేశాల్లో భారతదేశకీర్తి ప్రతిష్టలు దెబ్బతీసేవిగా వుండటం తమకు ఆందోళన కలిగిస్తున్నదని శ్రీ వాజపాయి అన్నారు.

"లోక్‌సభ ఎన్నికల అనంతరం కొంత కాలం ముడుచుకుకూర్చొని, శ్రీమతి గాంధీ తిరిగి రాజకీయరంగంలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆమె అలా ప్రయత్నం చేసుకోవచ్చు. అయితే తన లక్ష్యం సాధించుకోడానికి ఆమె వ్యవహరిస్తున్న తీరు, చెబుతున్న మాటలు ప్రధాని పదవిని నిర్వహించిన వారికి తగినట్లుగా లేవు" అని శ్రీ వాజపాయి వివరించారు.

"శ్రీమతి ఇందిరాగాంధీ ఒక్కసారి అరెస్ట్ అయినప్పుడు ఆమె ఇంటివద్ద, ఢిల్లీరోడ్లపైన జరిగిన నాటకం, ప్రస్తుత ప్రధానమంత్రి తదితర నాయకులు పూర్వం శ్రీమతి గాంధీ ప్రభుత్వంచే అరెస్ట్ చేయబడిన పద్ధతులకు విరుద్ధంగావుంది. అంతేగాక అతిశయోక్తులతో కూడిన, నిరాధారమైన, అసత్య పూరితమైన ప్రకటనల ద్వారా జనతా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయబూనడం తగని పని" అని ఆయన హెచ్చరించారు.

"విదేశీ పత్రికాప్రతినిధులకు యిచ్చే ఇంటర్వ్యూలలో సైతం జనతా ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేయడానికి ఆమె వెనుదీయడం లేదని, ఇందువల్ల విదేశాల్లో భారత్ ప్రతిష్ట దెబ్బతినగలదని ఆయన అన్నారు.

జీపుల కేసులో అపీజే కంపెనీ దరఖాస్తు తిరస్కృతి

కలకత్తా, అక్టోబరు 15: మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపై సి. బి. ఐ. వారు పెట్టిన జీపుల కేసులో 'అపీజే' కంపెనీ దాఖలు పెట్టుకున్న దరఖాస్తును మేజిస్ట్రేటు శ్రీ పి. కె. ఘోష్ తిరస్కరించారు.

ఇక్కడి పార్కుస్ట్రీటులోని అపీజే కంపెనీ కార్యాలయం నుండి మొన్న సి.బి.ఐ. అధికారులు స్వాధీనం చేసుకున్న 32 పత్రాలు, డాక్యుమెంట్లను ఢిల్లీకి తీసుకుపోకుండా చూడాలని 'అపీజే' కంపెనీ ఈ దరఖాస్తులో కోరింది.

ఈ కంపెనీకి చెందిన జిత్‌పాల్ అధికారులు జీపుల కేసులో ముద్దాయిలు. ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు జారీచేసిన సెర్చి వారంటుతో వచ్చి సి. బి. ఐ. అధికారులు కంపెనీ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

హైకోర్టులో ఈ కేసు విచారణ జరిగే వరకు స్వాధీనం చేసుకున్న పత్రాలను కోర్టు కస్టడీలో వుంచవలసిందిగా దరఖాస్తుదారులు కోరారు. అందు విషయమై మేజిస్ట్రేటు ఇచ్చిన ఉత్తర్వు అమలుపై ఈ నెల 19వ తేదీవరకు 'స్టే' యిచ్చారు.

'బాపూజీ' జె. పి. కి ముద్దు పేరు

ఇండోర్, అక్టోబరు 15: ఆచార్య వినోబా భావే శ్రీ జయప్రకాశ్ నారాయణకు 'బాపూజీ' అని ముద్దుపేరు పెట్టారు.

పౌనార్ ఆశ్రమం వెలువరించే 'మైత్రీ' పత్రికలో జె. పి. 75వ జన్మదినోత్సవ సందర్భంగా వ్రాసిన ఒక వ్యాసంలో భావే ఆయనకు ఈ పేరు పెట్టారు. తన శుభాకాంక్షలు తెలియజేశారు. హిందీలో జె. పి. 'జపే' అవుతుందని 'ఉ' అనే అక్షరం ప్రేమను తెలియజేస్తుందని, 'జీ' గౌరవ వాచకమని ఆచార్యభావే వివరించారు.

దొంగను కొట్టి చంపిన భూస్వామి

హైదరాబాద్, అక్టోబర్ 15: నిజామాబాద్ జిల్లా అల్లాపూర్ గ్రామంలోని విమల సాయన్న పొలంలోకి సిద్దయ్య(సదిపేట) వడ్డె నారాయణ(శ్రీనగర్, మోటూరు) అంజన్న ఉన్న దగదిలోకి వెళ్లి లాగి తిరస్కరించబోయారు. సాయన్న పొలంలో పనిచేస్తున్న కూలి పెంటయ్య దీనిని చూసి వెంటనే బయట నుండి గది తలుపులకు తీసం వేశాడు.

సమాచారం అందిన వెంటనే సాయన్న, మరికొంతమందితో కలిసి అక్కడికి వెళ్ళాడు. గది తలుపులు తెరిచి లోపలికి ప్రవేశించారు. కోపోద్రేకంతో నిందితులు ఇరువురిని చితకబాదారు. సిద్దయ్య తీవ్రంగా గాయాలు తగలటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వడ్డె నారాయణకి కాళ్ళకి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చేర్పారు. ఆస్పత్రిలో ఆయన కోలుకుంటున్నట్లు తెలుస్తున్నది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పి. హెచ్. డి. ప్రదానం

హైదరాబాదు, అక్టోబరు 14: గోదావరి ఉత్తర ప్రాంతంలోని బొగ్గు గనులపై పరిశోధన వ్యాసాన్ని సమర్పించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగు కళాశాలలోని జియాలజీ లెక్చరరు శ్రీ ఎన్నకోట వెంకట రామ శర్మకు పి. హెచ్. డిగ్రీ ప్రదానం చేయబడింది.

సాధారణ భీమా సిబ్బంది వాకౌట్

హైదరాబాదు, అక్టోబరు 15: సాధారణ భీమా సిబ్బంది నిన్న ఉదయం 11 గం. 15 ని. నుండి మధ్యాహ్నం 1 గం.15ని. వరకు రెండు గంటలసేపు వాకౌట్ జరిపారు. బోనసు మున్నగు కోర్కెల విషయమై వత్తిడి తేవడానికి ఈ వాకౌట్ జరుపబడింది. ఇందుకు ఐదు యూనియన్లు పిలుపు నిచ్చాయి. వాకౌట్‌లో మొదటితరగతి,రెండు, మూడు, నాలుగవ తరగతుల ఉద్యోగులు పాల్గొన్నారు.

జంటనగరాలలో వాకౌట్ జయప్రదంగా జరిగింది. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ పటేల్ జి. ఐ. సి. అధ్యక్షుడు, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ జోక్యం కలిగించుకుని, సిబ్బంది న్యాయమైన కోర్కెలు ఆమోదించబడేట్లు చూడాలని దక్షిణ ప్రాంత భీమా సిబ్బంది సమాఖ్య (మద్రాసు) ఉపాధ్యక్షుడు శ్రీ నాగేశ్వరావు టోగ్రికర్ విజ్ఞప్తి చేశారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, మద్రాసులలో కూడా సమ్మె విజయవంతంగా జరిగినట్టు వార్తలు వచ్చాయని ఆయన తెల్పారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 15: తనపై గల ఆరోపణలను విచారించకుండా జగన్మోహన్ రెడ్డి కమీషన్‌ను నిరోధించవలసిందని కోరుతూ పూర్వ రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్ పెట్టుకున్న సివిల్ రిట్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ప్రాథమిక విచారణ ప్రారంభించింది.

శనివారం రేసుల ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 15: శనివారం ఇక్కడ జరిగిన రేసుల ఫలితాలు:

మొదటిరేసు:— 1. రెడ్‌వార్యాట్ (దేవదాసు) 2. పప్పిలాన్ (హైదాయిల్) 3. గస్ పెటల్ (కరన్‌సింగ్).
వి: రు. 10. ప్లేసెస్: రు. 7, రు. 9. ఫో: రు. 27. క్వి: రు. 14.

రెండవ రేసు:— 1. క్వీన్‌బీ (కరన్‌సింగ్) 2. గ్రెటెక్ (యూసఫ్ ఖాన్) 3. ట్రూ ఫ్రెండ్ (అజీజ్)
వి: రు. 12. ప్లే: రు. 5, రు. 5. ఫో: రు. 17. క్వి: రు. 8.

మూడవ రేసు:— 1. కాసన్ సి కింగ్ (సమర్‌సింగ్) 2. సూపర్ పవర్ (కరన్‌సింగ్) 3. యంగ్ ఎంపరర్ (ఉమేష్)
వి: రు. 70. ప్లే: రు. 11, రు. 7, రు. 9. ఫో: రు. 301. క్వి: రు. 66.

నాలుగవరేసు:— 1. లిటిల్ బెర్రర్ (ఇ. అల్‌ఫోర్డ్) 2. మ్యాజిక్ (ఎస్. లారెన్స్) 3. రెడ్‌ప్రిన్స్ (ఉమేష్)
వి. రు. 16. ప్లే: రు. 6, రు. 10. ఫో: రు. 37. క్వి: రు. 26.

ఐదవరేసు:— 1. బాపూన్ బ్లెస్సింగ్ (ఇ. ఎల్స్) 2. ఫైర్ స్టార్మ్ (ఎం. రహ్మాన్) 3. ఈడెన్ క్లార్క్ (ఉమేష్).
వి: రు. 13. ప్లే: రు. 6, రు. 9, రు. 11. ఫో: రు. 88, క్వి: రు. 56.

ఆరవరేసు:— 1. బాపూన్ వాయిస్ (ఎస్. లారెన్స్) 2. రెడ్‌పన్ (మనోహర్) 3. రాం మహల్ (డి సిల్వర్)
వి: రు. 18. ప్లే: రు. 9, రు. 9. ఫో: రు. 43. క్వి: 26.

జాక్‌పాట్: రు. 11,744, కన్సొలేషన్ రు. 1372. ట్రిబుల్: రు. 249. మొదటి తనలా: రు. 2327, రెండవ తనలా: 691.

బంగ్లాదేశ్‌లో 3 పార్టీలు రద్దు

ఢాక, అక్టోబరు 15: బంగ్లాదేశ్‌లోని 3 రాజకీయ పక్షాలను మేజర్ జనరల్ జియా వుర్ రహమాన్ సైనిక ప్రభుత్వం నిన్న రాత్రి రద్దు చేసింది. ఈ పార్టీలు పక్షపాతంతో కూడిన కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ప్రభుత్వం ఆరోపించింది.

ఈ పార్టీలు— మాస్కో అనుకూల బంగ్లాదేశ్ కమ్యూనిస్టు పార్టీ, డెమొక్రటిక్ లీగ్, జాతీయసమాజ తాంత్రిక్‌దళ్. వీటిలో డెమొక్రటిక్ లీగ్‌కు బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఖొండాకర్ ముస్తాక్ అహ్మద్ నాయకులు. ఆయన ప్రస్తుతం అవినీతి నేరానికి గాను శిక్షలు అనుభవిస్తున్నారు.



కళ్యాణదుర్గం సమితి దేవాదుల కొండ్రగామంలో ప్రాథమిక పాఠశాలకు పునరావాసశాఖమంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి ఈ మధ్య ప్రారంభోత్సవం గావించారు.

చక్కెర ధరల విధానం: భాను ప్రతాప్ సింగ్ వివరణ

లక్నో, అక్టోబరు 15: పంచదార విషయంలో ప్రస్తుతం అమలులోవున్న రెండు ధరల పద్ధతిని అంత మొందించే విషయమై ఇంకా కేంద్రం నిర్ణయాన్ని చేయలేదని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్ చెప్పారు.

గురువారం నాడు ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ సమస్యపై రెండు రకాల అభిప్రాయాలు వున్నాయని ఆయన చెప్పారు. రెండు ధరల పద్ధతిని కొనసాగిస్తూ లెవీ చక్కెర 65 శాతం, స్వేచ్ఛా విపణి చక్కెర 35 శాతం నిష్పత్తి ఉండాలనేది కొందరి అభిప్రాయమని, మరి కొందరు రెండు ధరల విధానాన్ని రద్దు చేయాలంటున్నారని శ్రీ సింగ్ చెప్పారు.

ప్రస్తుత విధానాన్ని రద్దు చేయాలనే వారు గ్రీనివల్ల గ్రామీణ జన బాహుళ్యానికి చాలా ఇబ్బంది కలుగుతోందని వీరికి నెలకు ఒక రేషన్ కార్డుపై 1 కిలో మాత్రమే పంచదార లభిస్తోందని, అందువల్ల ఈ విధానాన్ని రద్దు చేయాలని అంటున్నారని మంత్రి చెప్పారు.

చక్కెర కంట్రోల్ రద్దు: ఖండసారి పరిశ్రమకు దెబ్బ

హైదరాబాద్, అక్టోబరు 15: కేంద్ర ప్రభుత్వం చక్కెరపై కంట్రోలును రద్దు చెయ్యాలని ఆలోచిస్తున్నట్లు కొందరి కేంద్ర మంత్రుల ప్రకటనలవల్ల తెలుస్తోంది. చక్కెరపై కంట్రోల్‌ను రద్దు చెయ్యటంవల్ల ఖండసారి చక్కెర పరిశ్రమకు తీవ్రమైన దెబ్బ తగులుతుంది. దేశంలో ఈ పరిశ్రమమీద బతుకుతున్న 15 లక్షల కార్మికులకు ఉద్యోగాలు పోతాయి. ఖండసారి ఫ్యాక్టరీవారు బెల్లం తయారు చేసేవారు వీరి వద్దనుండి చెరుకుకొంటారు కాబట్టి సుమారు 60, 70 శాతం చెరుకు పండించే రైతులకు కూడా నష్టం సంభవిస్తుంది.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి సంబంధించి, ఎక్కువమంది వ్యవసాయ కూలీలకు పని కల్పించే చిన్న తరహా పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తామంటూ ఆదర్శం పెట్టుకొన్న జనతా ప్రభుత్వం, ఆ ఆదర్శానికి విరుద్ధమైన విధానాలను అమలు పెడదామనేతలంపు కలగడం ఆశ్చర్యకరంగాను, విచారకరంగానూ ఉంది. కేంద్ర మంత్రులతో ఈ విషయాన్ని చర్చించడానికి ఖండసారి కార్మికుల ప్రతినిధి వర్గం ఢిల్లీ త్వరలోనే వెడుతున్నదని, చక్కెరపై కంట్రోల్‌ను ఎంతమాత్రం తీయ వద్దని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తూ ఖండసారి కార్మికుల కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ కే.జీ. భాయ్ షా ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇక్బాల్ సంఘం ఏవిధమైన నివేదిక సమర్పించకుండా హైకోర్టు ఉత్తర్వు

బెంగుళూరు, అక్టోబరు 15: ఇక్బాల్ హుస్సేన్ విచారణ సంఘం ఏర్పాటును సవాలు చేస్తూ దాఖలైన రెండు రిట్ దరఖాస్తులు పరిష్కారం అయ్యే వరకు ఆ సంఘం ఏవిధమైన నివేదికా ప్రభుత్వానికి సమర్పించకుండా నిలుపు చేస్తూ కర్నాటక హైకోర్టు నిన్న ఉత్తరువులు జారీ చేసింది. ఈ సంఘాన్ని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈ రెండు రిట్ దరఖాస్తుల విచారణ ఈనెల 25న జరగాలని డివిజన్ బెంచి న్యాయమూర్తులు నిర్ణయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులపై వచ్చిన అవినీతి ఆరోపణల విచారణకు ఈ సంఘం ఏర్పాటు సరికాదని శ్రీ గుండయ్య శ్రీ వి. ఎస్. కృష్ణయ్యర్ తమ రిట్ దరఖాస్తుల్లో వాదించారు. ఒకప్పుడు శ్రీ ఇక్బాల్ హుస్సేన్ రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శిగా పని చేశారు. అలాంటి వారు విచారణ సంఘంగా పని చేయడాన్ని నిబంధనలు నిషేధిస్తున్నాయి. ముఖ్యమంత్రి తమను విచారించాల్సింది ఎవరో తానే నిర్ణయించుకోరాదు. ఈ సంఘం ఏర్పాటు చేయాలన్న నిర్ణయం పూర్తి మంత్రివర్గం తీసుకొన్నది కాదు అని తమ దరఖాస్తుల్లో వారు పేర్కొన్నారు.

అర్సుకు జనతా నాయకుని సవాల్

మైసూరు, అక్టోబరు 15: వెనుకబడిన జాతుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్నట్లుగా ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు చెప్పుకోవటాన్ని కర్నాటక జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ హెచ్. డి. గౌడ సవాలు చేశారు.

ఆయన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈవిధంగా చెప్పుకొంటూ ఆడుతున్న నాటకాన్ని మానివేయవలసినదిగా శ్రీ అరసును కోరారు. శ్రీ అరసు తాను బలహీన వర్గాల పెన్నిధినని చెప్పుకోవటాన్ని ఆయన విమర్శించారు. నిజంగా వెనుకబడిన జాతుల ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు ఆయన చేసింది ఏమీ లేదు. పాలనా యంత్రాంగంలో వారి కోసం ప్రత్యేకంగా ఏదో మంచి చేస్తున్నట్లు నాటకం ఆడుతున్నారని శ్రీ గౌడ ఆరోపించారు.

జనతా పార్టీ మైనారిటీవర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందే కాని, వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు.

సాలీనా 50 లక్షల ఇండ్ల నిర్మాణావశ్యకత: భక్త్

న్యూఢిల్లీ, అక్టోబరు 15: దేశంలో ప్రస్తుతం 160 లక్షల నివాస గృహాల కొరత ఏర్పడివుందని, కనుక ఈ లోటు పూడ్చడానికి పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడానికిగాను వచ్చే 20 ఏండ్లలోను సాలీనా 50 లక్షల ఇండ్ల నిర్మాణం అవసరమవుతుందని వర్క్స్—గృహ నిర్మాణ మంత్రి శ్రీ సికిందర్ భక్త్ నేడు చెప్పారు.

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ రిసెర్చి సెంటర్ (రూర్కి) రెండూ సమిష్టిగా తయారు చేసిన "టిస్కాన్" ఉక్కు కమ్మీల వాడకంపై సదస్సును ప్రారంభించేస్తూ, ఈ క్రొత్త సాధనాన్ని వాడకంలోకి తెచ్చిన టెక్నోక్రట్లను ప్రశంసించారు. వీటివలన ఉక్కు వాడకంలో 40 శాతంపైగా కలిసివస్తుంది.

భారీ ఎత్తున జరుగవలసిన గృహ నిర్మాణం సులభసాధ్యమయిన పని కాదని, అయితే నిర్మాణ ఖర్చు తగ్గించే ఏ చర్యలయినా వాంఛనీయమేనని అన్నారు. సుమారు250 మంది శిల్పశాస్త్రవేత్తలు, డిజైన్ ఇంజనీర్లు, మెటలర్జిస్టులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. శ్రీ భక్త్ ఇలా అన్నారు.

గ్రామీణ, తక్కువ ఆదాయ వర్గాల వారి ప్రాంతంలో వర్క్స్, గృహనిర్మాణం పట్ల జనతా ప్రభుత్వం అధిక శ్రద్ధ వహిస్తున్నది. ఈ పనులలో ముఖ్యమయిన ముడి సామగ్రిలో ఉక్కు ఒకటి. ఈ క్రొత్తరకం ఉక్కు కమ్మీల వాడకంవలన 40 శాతం ఉక్కు కలిసి వస్తుంది. పొదుపుగా గృహ నిర్మాణం జరుగుతుంది. సంపన్న దేశాలలో కంటె ఇక్కడ ఉక్కు ఉత్పత్తి చాలాతక్కువ. కనుక వాడకం చాలా పొదుపుగా జరగాలి. ఒక టన్ను ఉక్కు ఆదా అయిందంటె ఒక టన్ను ఉత్పత్తి అయిందనే అనుకోవాలి.

భివానిలో ఆలయం సమాధుల కూల్చివేతకు బన్సీ ఉత్తర్వు

న్యూఢిల్లీ, అక్టోబరు 15: పాత సంబంధమయిన కట్టడాలను, సమాధులను పడగొట్టవలసిందిగా రక్షణమంత్రిగా వున్నప్పుడు శ్రీ బన్సీలాల్ ఉత్తర్వు చేసినట్లు భివాని మాజీ డిప్యూటీ కమీషనరు శ్రీ ఆర్. ఎస్. వర్మ నేడిక్కడ జగన్మోహనరెడ్డి కమీషన్ ఎదుట ఇచ్చిన సాక్ష్యంలో తెలియజేశారు. ఆలయాలు, సమాధుల విషయంలో బన్సీలాల్ ఆదేశాలకై తాము వేచి వుండేవారమని చెప్పారు.

"ఆ పడగొట్టే పని నిరుడు డిసెంబరు 3న జరిగినట్లు నాకు గుర్తు. అప్పటికే బన్సీలాల్ ఉత్తర్వులు అందాయి. స్థలం అంతా 'ఎలాంటి కట్టడాలు లేకుండా వుంచమని, మంచి తోట చిన్న ఆలయం, నిర్మించవచ్చని ఆయన చెప్పారు. ఈ విషయం నేను భివాని అభివృద్ధి ట్రస్టు చెయిర్మన్‌కు తెలిపాను" అన్నారు.

శ్రీ వర్మకు కమీషన్, ప్రభుత్వ న్యాయవాది పెక్కు ప్రశ్నలు వేశారు. శ్రీ మనోహర లాల్ సెహ్గాం అడ్డుకోవడంలో వీరు చేసిన పని సవ్యమేనా? అని అడగగా "నేను అతిగా వ్యవహరించా ననుకుంటాను" అని జవాబిచ్చారు. ఢిల్లీ నుంచి మనోహర్‌లాల్ పంపిన సెహ్గాం తమకు అందిన మాట నిజమేనని అంగీకరించారు.

స్కీం సంగతి తెలుసా? అన్న ప్రశ్నకు తెలుసునని జవాబిచ్చారు.

ప్ర: ఆలయాలు, సమాధులు స్కీం నుంచి మినహాయించబడినవా?

జ: నాకు గుర్తున్నంతవరకు ఆలయం మినహాయించబడింది. ఆలయాన్ని, సమాధులను లే—అవుట్ ప్లానులో తగువిధంగా సర్దుబాటు చేయవలసి వున్నది.'

ఆంధ్ర మహిళా సభ నర్సింగ్ హోమ్‌లో కార్డియో వాస్క్యులర్ యూనిట్ ఏర్పాటు

హైదరాబాద్ అక్టోబర్ 15: స్థానిక ఆంధ్ర మహిళా సభ నర్సింగ్‌హోమ్‌లో, కార్డియో వాస్క్యులర్ యూనిట్ స్థాపనకు మహిళాసభ స్థాపిత అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ రూ. 20 వేలువిరాళం ఇచ్చారు. ఈ కొత్త యూనిట్‌ను శ్రీ చింతమణ దేశ్‌ముఖ్ పేర వెలకొల్పుతారని సభ ట్రస్ట్ బోర్డు కార్యదర్శి శ్రీ వి.వి.డి. నరాయణరావు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

బొంబాయిలోని ప్రఖ్యాత హృదయ నాడీ శస్త్ర చికిత్స వైద్యులు డా. టి. పి. కుల్కర్ణి ఈ యూనిట్‌కి గౌరవ సలహాదారుడుగా ఉండటానికి అంగీకరించారు.

అంతర్గత విభేదాలు చర్చల ద్వారా పరిష్కారం: రాష్ట్రపతి సలహా

శ్రీనగర్, అక్టోబర్ 15: అంతర్గత విభేదాలు స్నేహపూర్వకమైన, నిర్మాణాత్మకమైన చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి భారత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విధమైన సామరస్య ధోరణి భారతీయ జీవనపు చిరకాల సంప్రదాయమని ఆయన అన్నారు.

జమ్మూ—కాశ్మీర్ శాసనసభ సంయుక్త సమావేశంలో శ్రీ రెడ్డి మంగళవారం ప్రసంగించారు. మత అభిప్రాయభేదాలు దేశక్షేమం కోరని వారికి అవకాశం ఇచ్చే స్థాయికి తీసుకువెళ్ళరాదని రాష్ట్రపతి అన్నారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర శాసనసభలను ఉద్దేశించి భారత రాష్ట్రపతి ప్రసంగించడం ఇదే ప్రథమం.

రాష్ట్రపతి శ్రీ రెడ్డి అసెంబ్లీలోకి ప్రవేశించినపుడు ఆయన వెనుక గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా, ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా నడవగా, స్పీకర్ శ్రీ మహీర్ మొహియుద్దీన్ ముందు దారి తీశారు. రాష్ట్రపతి సభలో ప్రవేశించగానే సభ్యులు గౌరవపురస్సరంగా లేచి నిలబడ్డారు. జాతీయ గీతంతో ప్రారంభమై, తిరిగి ఆ గీతాలాపనతో ముగిసిన ఈ సమావేశాన్ని టెలివిజన్ ప్రసారానికి చిత్రీకరించారు.

రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ శ్రీ రెడ్డి జీవితం త్యాగం, దీక్షతో సాగిందని, దేశం ఆయన గురించి గర్వపడుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా అన్నారు. రాష్ట్ర విభజన వలన కాశ్మీరు కుటుంబాలు ఎలా విచ్ఛిన్నమయాయో వర్ణించినపుడు శ్రీ షేక్ అబ్దుల్లా కంఠం ఉద్రిక్తతతో వణికింది. శత్రువు ఆక్రమణలో కొంత భూభాగం వుండడం వలన తలెత్తిన సమస్య పరిష్కారానికి, శ్రీ సంజీవరెడ్డి హయాంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందనే ఆశాభావాన్ని శ్రీ అబ్దుల్లా వ్యక్తం చేశారు.

శ్రీ సంజీవరెడ్డి తమ 15 నిమిషాల ప్రసంగంలో సెక్యులరిజం, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం వున్న జమ్మూ కాశ్మీర్ ప్రజలు భారతదేశంలో తమ రాష్ట్ర విలీనం కోరుకోవడం అనివార్యం అని అన్నారు. ఈ చారిత్రక సంబంధము, సంప్రదాయమే 1975 సం.లో జరిగిన కాశ్మీర్ ఒప్పందంలో ప్రతిఫలించిందని ఆయన అన్నారు. పరస్పర అవగాహన ఆధారంగా కేంద్రం రాష్ట్రం మధ్య సంబంధాలు మరింత పటిష్టం కావాలని ఆయన కోరారు.

అభివృద్ధి ఫలితాలు బలహీనవర్గాలకు అందాలనే కేంద్రం దృఢ దీక్షతో వున్నదని రాష్ట్రపతి అన్నారు. వ్యవసాయం, చిన్న, కుటీర పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి తీరాలని, గాంధేయ ఆదర్శాలకు, విధానాలకు దేశం మరలక తప్పదని ఆయన చెప్పారు.

వీళ్లే నాకు కొడుకులు

ఆశ్చర్యంగా వుందా? దీన్లో వింతలేదు. కొడుకులైనా, కూతుళ్లయినా తల్లికి ఒక్కటే— అంటున్నారు— కనిగిరికి చెందిన కాంతమ్మగారు. అమ్మాయిలే అయినా కొడుకులకేం తీసిపోనంత ఆనందాన్ని యిచ్చారంటున్నారు.

ఆడపిల్లలయితేనేం?

ఆడపిల్లలయినా యీ కాలంలో బాధ లేదు. కొడుకుల్లాగా చక్కగా చదువుకుని, ఉద్యోగాలలో, వృత్తులలో చేపట్టి, యింట్లో చేదోడు — వాదోడుగా వుండడమే కాదు — అభిమానాన్ని, ఆప్యాయతని పంచుతారు. ఇద్దరూ ఆడపిల్లలే అని కొడుకుల కోసం తాపత్రయ పడడం వెర్రితనం.

ఇద్దరు చాలు

అమ్మాయిలే అని నిర్లక్ష్యం చేయకండి. అవకాశం యివ్వండి. బాగా చదివించండి. సంపాదనా పరులను చేయండి. వాళ్ళే మీ కన్నుల పండుగ అవుతారు. ప్రోత్సహించితే కూతుళ్ళే చాలు.

రేపు మీ పిల్లల హాయికోసం నేడే వెయ్యండి పునాదులు

davp 77/209

గంటల పంచాంగం

1977 అక్టోబరు 16 ఆదివారం శ్రీ పింగళ నామ సం. ఆశ్వయుజ శుద్ధ చవితి రా. 9—49 అనూరాధ ప. 1—41 పి. వర్జ్యం 6—48ల 8—16కు.

1977 అక్టోబరు 17 సోమవారం శుద్ధ పంచమి ప. 12—2, జ్యేష్ఠ ప. 11—38, పి. వర్జ్యం 7—02ల 8—31 కు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఉర్వీశ్వరుని దౌహిత్రుండవు
పరభూప యాతనలను అను పరంపరలను దా
నొనరించు చెరి సేయుటకు
పెద్దలు తెలుపు ధర్మపథములకల్లన్
(మహాభారతము)

శ్రీపింగళనామ సం. ఆశ్వయుజ శుద్ధ చవితి ఆదివారం

చిన్న రాష్ట్రాల ప్రయోజనాలు

ఇటీవలే ఉత్తరప్రదేశ్‌ని చిన్న రాష్ట్రాలుగా విభజించాలన్న ప్రతిపాదన మరోసారి వెలువడినట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలలో నిజంలేదన్న వివరణలూ వెలువడ్డాయి. ఒకప్పటి తెలంగాణా ఉద్యమ నాయకులు శ్రీ మర్రి చెన్నారెడ్డి శుక్రవారంనాడు ఆంధ్రప్రదేశ్ రాజధానిలో మాట్లాడుతూ ప్రస్తుతపు రాజకీయ సంక్షోభం తీరిన తరువాతనే చిన్న రాష్ట్రాల గురించి ఆలోచించాలని అన్నారు. చిన్న రాష్ట్రాలు పరిపాలనా సౌకర్యంగా ఉంటాయి కనుక వాటిని కోరుతున్నాము కాని రాజకీయ కారణాలవలన కాదని ఆయన తమ ప్రసంగంలో వివరించారు. "కామర్స్" వారపత్రికలో రాస్తూ పేరుపొందిన పత్రికా సంపాదకుడు శ్రీ బి. జి. వెర్గీస్ ఇలా అన్నారు: "గత 20 సంవత్సరాలలో బహిరంగంగాగాని, రహస్యంగాగాని తమ రాష్ట్రం సమర్థవంతంగా పరిపాలించటానికి... అనంత పెద్దదని ఒప్పుకొనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఉండి ఉండరు. బీహారు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇతర రాష్ట్రాల సంగతి కూడా ఇంతే అవవచ్చు," దేశంలో ఇప్పుడు నాలుగువందలకు కొంచెం తక్కువగా జిల్లాలు ఉన్నాయి. వీటిలో 5000 బ్లాకుల దాకా ఉన్నాయి. ఒక జిల్లా సగటు జనాభా 15 లక్షలు అయితే ఒక బ్లాకు సగటు జనాభా ఒక లక్ష ఉంటుంది. జనాభా సగటులో ఇలాగ ఉండవచ్చు కాని వివిధ జిల్లాల వైశాల్యాలు, స్వరూపాలలో చాలా వైవిధ్యం ఉంది. ప్రణాళికలు జిల్లా స్థాయి మీద జరగాలన్న వాదం బదులు అవి బ్లాకుల స్థాయి మీద జరగాలన్న వాదం క్రమంగా బలపడుతోంది. బ్లాకులు కూడా అసౌకర్యమయిన ప్రదేశాలే అని శ్రీ వెర్గీస్ అభిప్రాయం. అభివృద్ధికి ప్రాతిపదిక ఇంకా చిన్న ప్రదేశాలని తీసుకోవాలని ఆయన అభిప్రాయం. గ్రామాలలో అభివృద్ధిని గురించి ప్రస్తుతం చాలా చర్చ జరుగుతోంది. అసలయిన ప్రాతిపదిక అక్కడే ఉందని అందరూ అంటున్నారు. వికేంద్రీకరణం అన్నది జరిగితేగాని గ్రామాలలో అభివృద్ధి అంతగా జరగదని కూడా చెందరో అంటున్నారు. భారత దేశాన్ని సుమారు వంద చిన్న రాష్ట్రాలుగా విభజించాలన్న సిద్ధాంతం ఈ నాటిదికాదు. ఇటువంటి చిన్న రాష్ట్రాలలో భాషా సమస్యలు కూడా అంతగా తలెత్తే అక్కర లేదు. ఉత్తరప్రదేశ్ దేశానికి ముగ్గురు ప్రధాన మంత్రులని ప్రసాదించినందుకు వెనుకబడినదిగా ఉండవలసివచ్చిందని శ్రీ రామమనోహర్ లోహియా అనేవారు. ఉత్తరప్రదేశ్‌లో ఆ రాష్ట్రం స్థాయినిబట్టి కూడా వెనుకబడి ఉన్న జిల్లాలు (తూర్పుభాగంలో) ఉన్నాయి. 1956లో రాష్ట్రాలని పునర్నిర్మించటానికి సూచనలు చేసినవారు ఉత్తరప్రదేశ్‌ని ముక్కలు చెయ్యటం మంచిదని సలహా ఇచ్చారు గాని దానిని వివరూ పాటించలేదు. భారతదేశంలో రాజకీయ స్పర్ధలు విపరీత రూపాలలో, ఇటువంటి వివాదాలతో బయటపడుతోంది. మొత్తం మీద చిన్న రాష్ట్రాలే మంచివన్నవివాదాలు కొన్నిసిందులు ఆశ్చర్య పడనవసరం లేదు. ప్రయోజనాలని విస్మరించి వివాదాలకి ప్రతి వివాదాలని కొందరు లేవతీసినా ఆశ్చర్యం కలుగనక్కరలేదు. అనేక కారణాల వలన ఇప్పుడు రాష్ట్రంలో ప్రాంతీయ మండలాల వంటివి ఉండనే ఉన్నాయి.

78లో రాష్ట్ర ప్రభుత్వ శెలవు దినాలు

హైదరాబాదు, అక్టోబరు 15: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలలోను 1978 లో అన్ని ఆదివారాలు, అన్ని నెలలలోను రెండవ శనివారంతోపాటు ఈ క్రింద పేర్కొన్న శలవు దినాలను పాటించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

జనవరి 13 భోగి, 14 సంక్రాంతి, 26 రిపబ్లిక్ దినోత్సవం.

ఫిబ్రవరి 2 మిలాడి—నబి.

మార్చి 7 మహా శివరాత్రి, 24 గుడ్ ఫ్రైడే, 25 హోళి.

ఏప్రిల్ 8 ఉగాది, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినం, 25 జన్మాష్టమి, సెప్టెంబరు 5 రంజాన్, 6 వినాయక చతుర్థి.

అక్టోబర్ 2 గాంధి జయంతి, 9 దుర్గాష్టమి, 10 మహార్నవమి, 11 విజయదశమి. 30 నరక చతుర్దశి. 31 దీపావళి. నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం. డిశంబర్ 11 మొహరం, 25 క్రిస్మస్.

ఈ క్రింది పండుగలు ఆదివారం వచ్చినందున పై శలవులలో చేర్చలేదు. ఏప్రిల్ 16 శ్రీరామనవమి. నవంబర్ 12 బక్రీద్.

పై శలవులతోపాటు ఈ క్రిందిపేర్కొన్న పండుగలలో మూడు రోజులపాటు ఐచ్ఛిక శలవు తీసుకోవచ్చు.

మార్చి 20 రబి—ఉస్‌సని, ఏప్రిల్ 14 డాక్టర్ అంబేద్కర్ జన్మదినం, తమిళ ఉగాది, 21 మహావీర్ జయంతి, మే 22 బుద్ధ పూర్ణిమ. జూన్ 20 హజరత్ ఆలీ జన్మదినం, జులై 4 షబ్—ఇ—మేరాజ, 22 షబ్—ఇ—బరాత్, ఆగస్టు 2 కోరదాడ్ సాల్ 18 శ్రావణ పౌర్ణమి సెప్టెంబర్ 1 జామత్-ఉల్-విదా 14 పర్సం, అక్టోబర్ 16 మహర్షి వాల్మీకి జన్మదినం, నవంబర్ 14 గురునానక్ జన్మ దినం, డిశంబర్ 26 బాక్సింగ్ డే.

వింత చావులు

అనంతపురం, అక్టోబరు 15: అనంతపురం తాలూకా గార్లదిన్నె మండలానికి చెందిన పిల్లమ్మ పేట గ్రామమున ఈ నెల 9 వ తేదీ రాత్రి నిద్రపోవు సమయమున సుబ్బరెడ్డి అను 22 సం. ల వయసు గల వ్యక్తి తన స్వంత యింటిలోనే పాముకరచినట్లు అలంటి రేది ఏదోకుట్టినట్లుగా తెలిపాడట. పాము కనబడలేదు. మంత్రాల పద్ధతులతో లాభం లేనందున అనంతపురం ఆస్పత్రికి పిలుచుకొని పోవగా అక్కడనే చనిపోయినట్లు తెలుపుచున్నారు. ఈయనకు 1 బిడ్డ కలదట. అదే రాత్రే అంయింటియందే చక్రాయపేట గ్రామమునుండి నీరిబంధువు ఎర్రమల నల్లపరెడ్డి పచ్చిపండుకొనియుండగా ఆయనకు ఏదో కుట్టినట్లుంటేనే, చాల బాధపడినాడట. ఆతనినికూడ అనంతపురం తీసుకొని పోయి వైద్యులు యిప్పించినా బ్రతకలేదట. యితనికి 50 సంవత్సరములు. 7 మంది సంతానము.

11 వ తేదీ రాత్రి మరల అదే యింటియందు 48 సం. వయస్సుగల నారాయణరెడ్డి కూడ పాము కరచిన ట్లే అయి దెబ్బరపోయి చెడాడట. అతడు కూడా చనిపోయాడు. ఈయనకు 7 మంది సంతానము. ఈ యింటిలో 2 రోజులలో 3గ్గురు పాముకాట్లకు గురి అయి చనిపోయినట్లు తెలుపుచున్నారే కాని రుజువు లేదు. నిన్న రాత్రి గ్రామములో ఎవ్వరు నిద్రపోలేదు. భజనలు ఏర్పాట్లు చేసి మేలుకొన్నారు.

ప్రభుత్వము వారు వెంటనే దర్యాప్తు చేయాలని, ఈ ఆకస్మిక చావులు ఎట్లు జరిగినవో తెలుసుకోవాలని ప్రజలు కోరుచున్నారు. (బ్ర. వి.)

యూరో కమ్యూనిజమ్

కమ్యూనిజమ్ ప్రజా స్వామ్యానికి పూర్తిగా వ్యతిరేకమని భావింపబడింది. అయితే మార్క్స్ తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పటి నుండి యిప్పటి వరకు కమ్యూనిజమ్‌సిద్ధాంతంలోఎన్నోమార్పులు వచ్చాయి. ఇందులో ముఖ్యంగా వివిధదేశాలలోని కమ్యూనిస్టు పక్షాలు. రష్యా ఆజమాయిషీని, ఎంత వరకు ఒప్పుకోవాలి అన్నది, ముఖ్యమైన అంశం. తమ దేశ పరిస్థితుల కనుగుణ్యంగా కమ్యూనిస్టు పక్షాలు తమ విధానాన్ని పెంపొందించుకోవాలిగాని, ఎల్లప్పుడు రష్యా అధీనములో ఉండరాదని యుగోస్లావ్, చైనావంటి కమ్యూనిస్టు దేశాలు ఒక నవీన పంథాను అనుసరించినం తనే రష్యా నియంతృత్వం దెబ్బతినింది. ఇప్పుడు పశ్చిమ యూరపులోని కమ్యూనిస్టు పక్షాలు రష్యా ఆజమాయిషీనినవాలు చేయడమేకాక, కమ్యూనిస్టు మౌలిక సిద్ధాంతాలను మార్పుచేయాలని యత్నిస్తున్నాయి. ఈ ప్రయత్నం ఫలితమే యూరో కమ్యూనిజమ్.

స్థూలంగా యూరో కమ్యూనిజమ్ ప్రజాస్వామ్య సిద్ధాంతంలోని కొన్ని మౌలిక సూత్రాలను కమ్యూనిజానికి అన్వయింపజేస్తుంది. కాబట్టే పశ్చిమ యూరపులోని కమ్యూనిస్టుపక్షాలు ఎన్నికలు శాంతియుతంగా ప్రభుత్వపు మార్పు జరగడం, వ్యక్తి స్వేచ్ఛ వంటి ప్రధాన సూత్రాలేకాక, కమ్యూనిస్టు సిద్ధాంతానికి మూలమైన ఏకపక్ష నియంతృత్వాన్ని త్రోసిరాజని, సమాజంలో బహుపక్షాలు ఉండటానికి సమ్మతించాయి. ఎన్నోరాజ్యలలో కమ్యూనిస్టేతర పక్షాలతో కలసి అధికారం స్వీకరించాయి. ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ, అమెరికాతో మిలిటరీ ఒడంబడికను సమర్థించింది.

అయితే కమ్యూనిస్టులను తీవ్రంగా ద్వేషించే వర్గాలు ఈ యూరో కమ్యూనిజమ్‌పట్ల అంతసద్భావం చూపటం లేదు. వారి అంచనాలు అనుసరించి యూరో కమ్యూనిజమ్ అన్నది కమ్యూనిస్టుల 'కుట్ర'లోని ఒక భాగమని, అధికారం స్వీకరించడానికి ఇటువంటి కల్లబొల్లి కబుర్లు చెప్తారు. ఒకసారి పూర్తిగా అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నాశనం చేసి, తమ నియంతృత్వాన్ని నెలకొల్పుతారు. తమ సిద్ధాంతాన్ని రుజువు చేయడానికి వీరు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో తూర్పు యూరపులోని కమ్యూనిస్టు పక్షాల చరిత్ర జ్ఞప్తికి తెస్తారు. ఆ కాలంలో తూర్పు యూరపులోని కమ్యూనిస్టు పక్షాలు ఇవే సూత్రాలను వల్లెవేశాయి. కాని తరువాత కమ్యూనిస్టేతర పక్షాలను నాశనం చేసి తమ అధికారాన్ని, కమ్యూనిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పాయి. ఈ యూరో కమ్యూనిజమూ అటువంటి కుట్రలోని ఒక భాగమే.

కాని, యీ వాదనలో కొన్ని లోట్లు కనిపిస్తాయి. ముఖ్యంగా భౌగోళికంగా, రష్యా తూర్పు యూరోపు దేశాలకు సమీపంలో వుంది కాబట్టి, తన ప్రభావాన్ని చూపకల్గింది. ఈ అవకాశం పశ్చిమ యూరపులోని కలుగదు. అంతేకాక, పశ్చిమ యూరోప్ దేశాలు అమెరికాతో వాణిజ్య సంబంధాలు, సాంస్కృతిక సంబంధాలు, సాయుధ సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ సంబంధాలు, రష్యా ఒకవేళ పశ్చిమ యూరోపు కమ్యూనిస్టు పక్షాల సహాయంతో, పశ్చిమ యూరోప్‌లో తననియంత్రత్వాన్నితెచ్చేటందుకుయత్నిస్తే ఆ కుట్రనుభగ్నపరుస్తాయి. అంతేకాక పశ్చిమ యూరోప్‌లో ప్రజా స్వామ్య సంస్కృతి బాగా పాదులువేసి సంఘంలో నాటుకొని పోయింది. అయితే తూర్పు యూరోపులో, ఒక్కచెకోస్లోవేకియామినహాయించి, ప్రజాస్వామ్య భావాలు అంతగా పాదుకొని వుండలేదు. ఇంతేకాక, కమ్యూనిస్టులు వివిధస్థాయిలో (మునిసిపాలిటీము) పరిపాలించిన, తమ ఆధిక్యతను నెలకొల్పేటందుకు యత్నించలేదు. దీనికి కారణం, ప్రబలిన ప్రజాస్వామ్య సంస్కృతి కాబట్టి, యూరో కమ్యూనిజమ్ ద్వారా పశ్చిమ యూరోప్ ప్రజాస్వామ్యానికి భంగం రాగలదనే కమ్యూనిస్టు ద్వేషుల వంతపాట అంత నమ్మకంగా కనిపించదు.

పోతే ఈ యూరో కమ్యూనిజమ్, తూర్పు యూరోపు కమ్యూనిస్టు పక్షాలను మరింత స్వతంత్రంగా ప్రవర్తించేటట్లు చేసి, తద్వారా కమ్యూనిస్టు సిద్ధాంతానికి ఛానె కేంద్రమనే భావించె రష్యా దృక్పథంలోమార్పుతేవచ్చు. రష్యా ప్రభావం తూర్పు యూరోప్‌లో నడలిపోవచ్చు. తూర్పు యూరోపు ప్రజలు రష్యా ప్రజలవలె కమ్యూనిజాన్ని ఆహ్వానించలేదు. అదివారిపై బలవంతంగా రుద్దబడింది. తూర్పు యూరోపు దేశభక్తికి, కమ్యూనిస్టు సిద్ధాంతానికి నిరంతర ఘర్షణ జరుగుతూనే వుంది. కమ్యూనిస్టునాయకులు కూడా తమ ప్రజల మనోభావాన్ని గుర్తించి, రష్యా నుండి ఎంత సాధ్యమైతే అంత దూరంగా వుండడానికి యత్నిస్తున్నారు. రష్యా దీనిని త్రుంచి వేయడానికి యత్నిస్తూ వుంది (జకోస్లోవాకియా 1968, హంగేరి 1956 ము)అయితే ఇది ఎంతకాలం కొనసాగగలదు అన్నది ఒక ప్రశ్న.

రష్యా పశ్చిమ యూరోపు కమ్యూనిస్టు పక్షాలతో తెగతెంపులు చేసుకోజాలదు. అటువంటి చర్య ఆ దేశానికే నష్టం. కాబట్టే ఆపక్షాలను స్వతంత్రంగా ప్రవర్తించేందుకు ఒప్పుకోవాలి. (మొన్న మొన్నటి వరకు జనతా పార్టీని విమర్శించి, ఇందిరాను సమర్థించిన రష్యా, ఎన్నికల ఫలితాలు తెలుపగానే, ఇందిరాను విమర్శించింది. జనతాపార్టీని గౌరవించింది. ఇంకో దేశపు ఆంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోమని, ప్రతిదేశ ప్రజలకు, తమకు ఇష్టమొచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకొనేందుకు హక్కు ఉన్నదని వాక్రుచ్చింది.) ఇదే నిజమయితే, తూర్పు యూరోపులోని దేశాలకు కూడా తగినంత స్వయం ప్రతిపత్తినివ్వాలి. అయితే ఈ ప్రతిపత్తి ఎంత వరకు అమలు జరుగగలదో వేచిచూడాలి. ఒక్కమాట నిజం. స్టాలిన్ సిద్ధాంతమైన రూసిఫికేషన్— తూర్పు యూరోపు దేశాలలో బలవంతంగా రష్యా సంస్కృతిని రుద్దడం—వంటి చర్యలు ఫలించవు.

పశ్చిమ యూరోపులోని యూరో కమ్యూనిజమ్ ఇతర కమ్యూనిస్టు పక్షాలను, తమ ఆర్థిక సిద్ధాంతాలను పునర్విమర్శ కావించవచ్చు. సమస్త ఆరి కచర్యలు ప్రభుత్వ అధీనంలో వుండాలా, లేదా, కొన్ని లను పరిశ్రమలు ప్రవేటు రంగంలో వుండవచ్చా ? అన్ని ప్రభుత్వ సంస్థలలో కమ్యూనిస్టులే వుండాలా, లేదా కమ్యూనిస్టేతరులు పాల్గొనవచ్చా? మొదలగు ప్రశ్నలు ఉత్పన్నమయినాయి. యుగోస్లావ్‌లోని వర్కర్ కౌన్సిల్‌మల్లె హంగేరి, పోలెండ్ దేశాలు, కొన్ని ఆర్థిక సంస్థలకు స్వయం ప్రతిపత్తినిచ్చి, వాటిలో కొందరు మేధావులను నియమించజేశారు. వీరు సిద్ధాంతరీత్యా కమ్యూనిజానికి వ్యతిరేకులు. అయినప్పటికి ప్రభుత్వం వీరి సహాయం తీసుకొంది.

పై విధంగా, యూరో కమ్యూనిజమ్ ప్రపంచంలో, కమ్యూనిస్టు దేశాలను— ముఖ్యంగా రష్యాను తీవ్రంగా ప్రభావింప జేస్తుంది.

—డా. మురళీధర్.

(రచయిత బొంబాయి విశ్వవిద్యాలయంలో పరిశోధకులు).

సైకిలు వాహనం

అయ్యా, సైకిలు ప్రతి సామాన్యపౌరుని అత్యావశ్యక వాహనం. సైకిళ్ళపై డబుల్స్ అనుమతి నివ్వడం పట్ల లక్షలాది మంది సామాన్య పౌరులు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మరియు ఆతని మంత్రివర్గ సభ్యులు ప్రసాదించిన ఒక వరంగా ప్రజలు భావించారు. వారి ధన్యవాదాలు అర్పించారు.

అదే సమయంలో సైకిళ్ళు రాత్రివేళ లైట్లు లేకుండా నడుపడంపట్ల ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని, కారణం, విద్యుద్దీపాలు విద్యుత్ అంతరాయం వల్ల పోతుంటాయని మంత్రివర్గ సభ్యులు ఈ ప్రతిపాదన త్రోసి పుచ్చడం అన్నది మంత్రివర్గ సభ్యులకు ప్రజలమీద వున్న అభిమానం, వారి క్షేమం పట్ల కలిగిన ఆందోళన మాత్రమే.

వాస్తవంగా పై కారణాల చేత సైకిలు నడిపే వ్యక్తికి ప్రమాదం వాటిల్లే ప్రసక్తి వుండదు. కారణం సైకిలు అన్నది శరవేగ వాహనం కాకపోవడం, అది కేవలం స్థానికంగా సంచరించే వాహనం కావడం. ఒక వేళ విద్యుద్దీపాలకు కొన్ని కారణాల వల్ల అంతరాయం కల్గినా సైకిలు నడిపే వ్యక్తి తగు జాగరూకతతో తమ సైకిలు దిగి పాదయాత్ర చెయ్యగలడు. కారణం అతనికి సహితం ప్రాణభయం, ప్రమాదసంకోచం, ప్రమత్తత సహజంగా ఉండడమే.

అందుచేత, లైట్లు లేకుండాసైకిలు నడిపే ఉత్తర్వును కనీసం జిల్లా, తాలూకా కేంద్రాలకు వర్తింపజేయుటకై, ఈ ప్రతిపాదనను మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మరియు వారి మంత్రివర్గ సభ్యులు పునఃపరిశీలించి లైట్లు లేకుండా సైకిళ్ళు నడిపే ఉత్తర్వును జారీ చేయగలిగితే సైకిల్ తమ సర్వస్వంగా భావించే లక్షలాది మంది సామాన్య ప్రజానీకం ఎంతో హర్షించగలరు. కారణం సైకిలు యువజనాని మధ్య తరగతికి చెందిన వ్యక్తి కావడం, సైకిలు విూద

అయోధ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

84 వ వర్గ

గుహుని అనుమానం

తతో నివిష్టాం ధ్వజినీం
గంగామన్వాశ్రితాం నదీం
నిషాదరాజో దృష్ట్వైవ
జ్ఞాతీన్ సంత్వరితో బ్రవీత్ 1

గంగ ఒడ్డున ఏటు నుంచి ఏటు చూసినా కళ్ళు మిరుమిట్లు కనిపిస్తూంది భరతుని సేన. గుహుడు చూశాడు. జ్ఞాతులను తొందరగా రప్పించి యిలాగన్నాడు.

మహతీయ మితస్సేనా
సాగరాభా ప్రదృశ్యతే
నాస్యాంత మధిగచ్ఛామి
మనసాపి విచింతయన్ 2

గుస్తుదే. దీనికి అంతం ఎక్కడో మనసా ఊహించ లేకున్నాను. ఇక్కడ మనం కూర్చున్న చోట నుంచే చూడండి ఎలా కనిపిస్తూందో

యథాతుఖలు దుర్బుద్ధిః
భరత స్స్వయమాగతః
సఏష హి మహాకాయః
కోవిదార ధ్వజోరథే 8

అదిగో ఆ రథం మీద ఎర్రకాంచనపుచెట్టు గుర్తు గల జెండా. అది భరతుడి రథం. కనుక ఆ వచ్చినవాడు భరతుడే. ఏదోదుర్బుద్ధితో స్వయంగా యింత సైన్యం తీసుకొని వచ్చాడని నా అనుమానం.

(భరతుడు రాజు అయి ఉంటాడని గుహునికి రామవనవాస వృత్తాంతం తెలిసిన నాడే అవగతం అయింది. కోవిదారధ్వజంఇక్ష్వాకు వంశీయులైన రాజులకు పరంపరయూ వస్తున్న చిహ్నం. కనుక వచ్చినవాడు భరతుడని గుహుడు గ్రహించాడు)

(సశేషం)

లేఖలు

తరచు అయ్యే ఖర్చు అతని తాహతుకు మించినది కావడం చేత డైనమో, టార్చిలైట్లు కొని వాటి వినియోగానికి తరచు అయ్యే ఖర్చు భరించగలుగుట అన్నది అతని శక్తికి మించిన వ్యయం కావడమే.

ఎల్. మహమ్మద్ యాకూబ్, డి. నెం. 19/65 మద్రాసు రోడ్డు, కడప.

నైతిక హక్కు ఉందా?

అయ్యా, ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరింప జేసిన పత్రికలపై సెన్సార్‌షిప్ విధించి, వాటి నోళ్ళు కట్టివేయించి, ప్రతిపక్షాలకు ఎటువంటి స్వాతంత్ర్యం లేకుండా చేసి నాయకులను జైళ్ళలో బంధించి, ప్రజాస్వామ్య విలువల మనుగడకే ఆఘాతం కల్పించి నియంతృత్వ పాలన సాగించి, నేడు ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, పత్రికలకు స్వేచ్ఛను ప్రసాదించి పెట్టే ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించిన జనతా ప్రభుత్వానిది నియంతృత్వ విధానమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించటం విడ్డూరం. హాస్యాస్పదం.

కాంగ్రెసు హయాంలో బలహీన వర్గాలపై జరిగిన దారుణ కృత్యాలను విస్మరించి, ఇప్పుడు జరుగుతున్న ప్రతి సంఘటన విషయంలోనూ దాని నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

ఒకప్పుడు ధరల స్థిరీకరణకై ప్రతిపక్షాలు చేసిన ఆందోళనలను దేశద్రోహ చర్యగా పరిగణించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అధిక ధరలకు నిరసనగా తాము ప్రారంభించిన ఉద్యమం దేశసేవ ప్రజా సేవ అంటున్నారు. ఇది ఎంతటి రాజకీయపు ఎత్తుగడో ఊహించవచ్చు.

ఒక వైపు తమ సంస్థలోనే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మృగ్యమైనవని కాంగ్రెస్ నాయకులు కొందరు అంటుంటే— అందువలనే పార్టీలో సంక్షోభం ఏర్పడితే— మరో వైపు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గురించి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ గురించి మాట్లాడడం హాస్యాస్పదం. ఎన్నో ఎమర్జెన్సీ ఘాతుకాలకు బాధ్యులైన కాంగ్రెస్ నాయకులు నేడు ప్రజా నాయకులుగా ప్రజాసేవకు అర్హులా? ప్రజాస్వామ్య విలువల మనుగడకే ఆఘాతం కల్పించి, నేడు ప్రజాస్వామ్య విలువలను గురించి మాట్లాడే అర్హత, నైతిక హక్కు వారికి వున్నదా?

కావినేని సాంబారావు, దాసరి కోటయ్య బిల్డింగ్, పాంబజీపేట 3 వ లైను, గుంటూరు— 522001

మేధావులు

అయ్యా, ప్రతి దేశం రాయబారులను, కార్పొరేషను అధ్యక్షులను, గవర్నర్లను, వివిధరకాల కమీషనుల మెంబర్లను సాధారణంగా ప్రొఫెసర్లనుండి ఎంపికచేసి పంపుతూ వుంటుంది. అభివృద్ధి చెందిన అమెరికా, జర్మని, జపాను బ్రిటను వంటి దేశాలు ఈ విషయంలో ఎంతో ముందడుగు వేసినాయి. ఆ దేశాలనుండి ఎంతో మంది ప్రొఫెసర్లు రాయబారులుగ యితర దేశాలకు పంపబడినారు. ఐక్యరాజ్య సమితిలో ప్రతినిధులుగ నియమింపబడ్డారు.

అయితె మన దేశములో మాత్రము ఈ పద్ధతి విరుద్ధంగా వుంది. సాధారణంగా ప్రొఫెసర్లను, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులను గవర్నర్లుగ, రాయబారులుగా నియమించడము అనేది అనవాయితీ లేదు. ఈ విషయాన్ని అధికారములో వుండే ప్రజా నాయకుల దృష్టికి తెస్తే ప్రొఫెసర్లు కేవలము యూనివర్సిటీలో వుండి చదువు చెప్పడం పరిశోధన సాగించడం లాంటివి చేయాల్సిందే గాని గవర్నర్లుగా, రాయబారులుగా వుండడమనేది కేవలము రాజకీయ నాయకుల హక్కు అని మాట్లాడుతారు. జనతా ప్రభుత్వము వారయినా ఈ విషయంలో మార్పు తెస్తారని ఆశించాను. ఈ మధ్యలో కొంతమంది గవర్నర్లు, రాయబారులు నియమింపబడినారు. ఇది జరిగిన తరువాత జనతా ప్రభుత్వము కూడ కాంగ్రెసు బాటనే నడిపిస్తోంది. ఒక్క ప్రొఫెసరు గాని గవర్నరుగా, రాయబారిగా నియమించలేదు. మేధావులయినా వీరిని నిర్లక్ష్యము చేస్తే ప్రభుత్వానికి నష్టము తప్ప లాభములేదు. ఇప్పటికయినా ప్రభుత్వము వారు ఈ విషయాన్ని గమనించి రాయబారులుగా, గవర్నర్లుగా, కార్పొరేషన్ల అధ్యక్షులుగా బ్యాంకులలో డైరెక్టర్లుగా కనీసము కొంతమంది ప్రొఫెసర్ల నయినా నియమించాలి.

ప్రొ. రాయసం రత్నస్వామి, ప్రిన్సిపాలు, వెలుగోడు ఎడ్యుకేషనల్ సొసైటీ డిగ్రీ కాలేజి, వెలుగోడు (కర్నూలు)

దినఫలం

16-10-77 ఆదివారం

శకసం 1899 ఆశ్వయుజ మాసం 24

మేషం : కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. ఆందోళన కలుగుతుంది.

వృషభం : మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

మిథునం : మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం : సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

సింహం : మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కన్య : సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జనసాంగత్యం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం : మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు : కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

మకరం : మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

కుంభం: బంధు మిత్రులను కల్సుకొంటారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం : అనుకూలమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్

బైస్కోపు

"కట్, కట్ ! — వినిటమ్మా వాంతి చేసుకుంటున్నావ్ ! — ఇది వాంతి చేసుకునే సీనుకాదే!"

యువ క్రీడాకారిణి కాజ పద్మిని

కర్నూలు, అక్టోబరు 13: బెంగుళూరులో నవంబరు మాసంలో జరిగే మహిళల జాతీయ క్రీడోత్సవాలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు కాజ పద్మిని ఎంపిక అయింది. ఆమె కర్నూలులోని కె. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో చదువుతోంది.

కరీంనగర్‌లో ఇటీవల జరిగిన అంతర్ జిల్లా క్రీడలలో పద్మిని అద్వితీయంగా ఆడి ఆంధ్రప్రదేశ్ జట్టులో స్థానం పొందింది.

ఆమెకు బాడ్మింటన్ ఆటలో మంచి నైపుణ్యం వుంది. 1974 లో జరిగిన జాతీయ బాల్‌బాడ్మింటన్ పోటీలలో రాష్ట్ర జట్టు తరపున ఆడింది. పద్మిని తల్లిపేరు హేమలత. ఆమె చదువుతున్న కళాశాలకు ప్రిన్సిపాల్. చదువుకొనే రోజుల్లో ఆమె కూడా బాడ్మింటన్ ఆడేదట. తండ్రి నాగేశ్వరరావు జిమ్నాస్టిక్ (వ్యాయామ విద్య) ఛాంపియన్. ఆయన ఇంజనీరు. కర్నూలు పట్టణంలో వ్యాయామ విద్యా కళాశాలను ఆయన నడుపుతున్నారు.

వాలీబాల్, టేబుల్ టెన్నిసు పద్మజ కూడా ఆడుతుంది. వాలీబాల్, టెన్నిసు క్రీడలలో మంచి అనుభవం వుంది.

క్రీడలపట్ల బాగా ఆసక్తివున్న ఆమె బాడ్మింటన్ క్రీడలో మన రాష్ట్రానికి ఎనలేని పేరు ప్రఖ్యాతలు తెస్తుందని ఆశిద్దాం!

నెఫ్జా పరిషత్ నాటక పోటీలు

వెల్లూరు, అక్టోబరు 15: నెల్లూరు ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యాన 1978 జనవరి రెండవ వారంలో 'నెఫ్జా' నాటక కళాపరిషత్తు 14వ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా స్థానిక టవున్ హాలులో భారీ ఎత్తున నాటక, నాటిక, ఏక, బహుపాత్రాభినయ పోటీలు రాష్ట్ర స్థాయిలో నిర్వహింపబడతాయి. ప్రముఖ సాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొనవచ్చునని, సినిమా నిర్మాతల, దర్శకుల, నటీ, నటుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహింప బడతాయని పరిషత్తు కార్యదర్శి తెలియ జేశారు.

కల్యాణదుర్గంతాలూకా వేపలపర్తి గ్రామమున కమ్యూనిటి హాలు, ఇంజను, 2 ఎకరాలు హరిజనుల ఉపయోగార్థము కల్యాణదుర్గం సమితి ప్రత్యేకాధికారి శ్రీ సి. హెచ్. శివప్రకాశము బహూకరిస్తున్న దృశ్యము. మండలాధికారి శ్రీ బి. కొండయ్య ప్రభృతులు కూడా వున్నారు.

"మహనీయులు" నాటక ప్రదర్శన

కాస్మో పాలిటన్ ఉద్యోగుల సాంస్కృతిక సంఘం 2వ వార్షికోత్సవంను, రవీంద్ర భారతిలో జరుపుకున్నారు. ప్రఖ్యాత సినీనటి శ్రీమతి పండరీబాయి, నటి కుమారి ప్రవీణ, "దూదూబసవన్న చలనచిత్ర నిర్మాత శ్రీమతి సీతాపద్మరాజు హాజరయ్యారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మాత్యులు శ్రీ కె. లక్ష్మీనారాయణయాదవ్ అధ్యక్షత వహించారు. సంక్షేమశాఖా డైరక్టరు శ్రీ బి. బాబురావు వర్మ, సంఘ అధ్యక్షులుగా ప్రసంగించారు. శ్రీ బి. ఏ. వి. కౌండిల్య, (వెండి తెర సంపాదకులు) శ్రీమతి పండరీబాయి, కుమారి ప్రవీణ, కార్యదర్శి జి. కె. మూర్తి ప్రసంగించారు.

శ్రీ జె. ఆర్. సి. బోస్ ధ్వన్యనుకరణ ప్రదర్శించారు.

శ్రీ ఎన్. కనకరావు బృందం సినీగేయాలను వినిపించారు. శ్రీ కె. ఎస్. టి. సాయి రచించిన నాటకము "మహనీయులు" శ్రీ కె. హనుమంతరావు దర్శకత్వంలో ప్రదర్శించారు. డాక్టరు సూర్యం, భార్య సరళ వియోగంవల్ల బాగుబోతయ్యాడు. అతని తమ్ముడు పక్కీలు శేఖరం, అతని భార్య సరళ, అభిమానం, మమతతో సూర్యంను దగ్గర చేర్చి చూచుకుంటారు. గ్రామస్థుడైన సరళతండ్రి దీనిని తప్పర్థం చేసుకొని, లేనిపోని పుకారులను లేవతీస్తాడు. శేఖరం నీటిని నిజమని నమ్మి భార్యను ద్వేషించి, హింసించి, అన్నను విరోధించుకుంటాడు. సూర్యం నీటిని సహించలేక అధిక్రాగుడు తోచనిపోతాడు. ఒక చిన్న విశేషము. శేఖరం, తన భ్రమలో ఈ నాటక దర్శకత్వంలో సూర్యం సరళ శీలమును చెరిచి, మానభంగం చేసినట్లు ఊహను, నాటక రూపములో, సినిమాలోని ఫ్లాష్ బ్యాక్ లాగా ప్రదర్శించారు. అది బాగుంది.

సంభాషణలు బాగున్నాయి. కుమారి సుమతి సరళగా చక్కగా నటించారు. శ్రీ కె. హనుమంతరావు సూర్యంగా ఎస్. సాంబశివరావు, శేఖరంగా పాత్ర పోషణ సజీవంగా కొనసాగింది.

శ్రీయుతులు డి. సీతారామయ్య, వి. రాఘవేంద్రరావు, ఎం. రవిశంకర్, సి. పి. శాస్త్రి, కుమారి విజయ, బేబి పద్మజ, ఎస్. ఎం. హెచ్. బాజీ ఇందులో నటించారు.

—వాసు

భుట్టోను ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా ప్రకటిస్తారా?

న్యూఢిల్లీ, అక్టోబరు 15: పాకిస్తాన్‌లో ఇకపై జరిగే ఎన్నికల్లో పోటీ చేయటానికి పూర్వ ప్రధాని శ్రీ భుట్టోతో సహా పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అగ్రనాయకులు అనర్హులుగా ప్రకటించ బడ అవకాశాలు వున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

ఎన్నికలు ఈ సంవత్సరం జరుగబోవని, కోర్టులో పూర్వ ప్రభుత్వ నాయకులపై నడుస్తున్న కేసులు ఎంత త్వరగా పరిష్కారమవుతాయన్న విషయంపై ఎన్నికల తేదీ ఆధారపడి వుండగలదని సైనిక చట్టం ప్రధాన పాలనాధికారి జనరల్ జియావుల్‌హక్ స్పష్టం చేశారు. ఇందువల్ల ఏ పార్టీ అయినా, వర్గమైనా నష్టపడుతుంటా అన్న విషయాన్ని గురించి తాము ఆలోచించటమేలేదని ఆయన అన్నారు. ఆయన మాటలకు అర్థం భుట్టోను ఆయన అనుచరులను ఎన్నికలకు అనర్హులుగా ప్రకటిస్తారనేనని పరిశీలకులు అంటున్నారు.

ఇదిలావుండగా పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీని విశేషించాలని కొంతమంది బాహాటంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలు త్వరగా జరుగకపోతే ప్రభుత్వ నిషేధంతో పనిలేకుండానే పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ చిచ్చిన్నం కాగలదని కొందరు రాజకీయ పరిశీలకులు జోస్యం చెబుతున్నారు.

ఎన్నికలు వాయిదా వేస్తూ జనరల్ జియా తీసుకున్న నిర్ణయాన్ని ముస్లింలీగ్ బలపరచింది. కొత్తగా తల ఎత్తిన అనేక చిన్న చిన్న రాజకీయ వర్గాలు కూడ బలపరచాయి. అయితే ఈ పార్టీలకు, వర్గాలకు ఎన్నికల్లో గెలిచే అవకాశం అవంతయినా లేదు.

యుగోస్లావియాతో సైనిక సహకారం: అమెరికా నిర్ణయం

న్యూయార్క్, అక్టోబరు 15 యుగోస్లావియాకు మరింత సన్నిహిత సహకారాన్ని పెంపొందించుకోడానికిగానూ ఆ దేశంతో సైనిక సహకారాన్ని విస్తృతపరచుకోడానికి అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మధ్య బెల్‌గ్రేడ్‌లో అమెరికా రక్షణ మంత్రి శ్రీ హెరాల్డ్ బ్రౌన్, యుగోస్లావియా రక్షణ బలాధిపతి జనరల్ నికోలా జానికిక్‌ల మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.



బి. హెచ్. ఇ. ఎల్. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ బంగారులక్ష్మణ్

తంతి శాఖ సామర్థ్యానికి మచ్చుతునక!

మిర్యాలగూడ, అక్టోబరు 15: "తల్లి ప్రమాదపరిస్థితిలో ఉంది, వెంటనే రాగలవు" అని పంపిన టెలిగ్రాము తల్లి చనిపోయి కర్మకాండ కార్యక్రమాలన్నీ పూర్తయాక కుమారునికి అందిన ఉదంతం ఇక్కడ జరిగింది.

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నుండి మిర్యాలగూడాలో తాలూకా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసులో పనిచేస్తున్న సత్యనారాయణ అనే అతనికి "తల్లి ప్రమాద పరిస్థితిలో ఉంది. వెంటనే బయలుదేరి రాగలవు" అని ఆగస్టు 30వ తేదీన పంపిన టెలిగ్రాం 5 రోజుల తర్వాత సెప్టెంబర్ 4వ స్వంతదారునికి చేరింది.

సత్యనారాయణ ఉన్నపళాన తల్లి ప్రాణాలు కాపాడుకుందామని హడావుడిగా బయలుదేరే సరికల్లా తల్లి చనిపోవడమే కాకుండా అన్ని కర్మకాండ కార్యక్రమాలు కూడ జరిగిపోయాయి. ఆ యింటికి అతనే చిన్నకొడుకు.

తల్లి ప్రాణాలు దక్కించుకోలేని తన దురదృష్టానికి తలబాదుకుంటూ ఈ ఘోర పరిణామానికి కారణం పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ అధికారుల నిర్లక్ష్యమా? !! లా విధిరాతా అని వాపోయాడు.

మా ఊరి సమస్య

(ఈ క్రింది మా ఊరి సమస్యలు పంపిన వారందరికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. పోకర్యాస్ట్‌ బిట్టి విజయవాడ— హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదోఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డులపై మాత్రమే (వ్రాసిపంపవలెను. ఇతరత్రా వ్రాసినవి పరిశీలింపబడవు.)

కొండాపురం సమస్య

వానపడితే మా వూరి వీధులలో నీరు నిలిచి అశుభ్రంగా ఉంటుంది.

పి. హరిశ్చంద్రారెడ్డి, కొండాపురం, కోయిలకుంట్ల తాలూకా (కర్నూలు).

తుమ్మపాల కొరత

మా వూరి బస్ ప్రయాణికులకి విశ్రాంతి తీసుకునే షెల్టరు లేదు.

వి. వి. రమణ, లక్ష్మీ నారాయణ కుమారుడు, తుమ్మపాల, అనకాపల్లి తాలూకా (విశాఖ)

చల్లగరిగెలో...

.... 10,000 మంది జనాభా. ఉంటారు ఆసుపత్రి లేదు

బొంపెల్లి శివరాజం, చల్లగరిగె, పరకాల తాలూకా, (వరంగల్) 506348.

కాంగ్రెస్‌ను అంతం చేయడానికి యత్నాలు: శ్రీమతి బెహన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 15: అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశం నేటి ఉద యం ఇక్కడ వందేమాతరం ప్రార్థనతో ప్రారంభమైంది.

పతాకావిష్కరణ ముగిసిన వెంటనే ఏ. ఐ. సి. సి. సభ్యులంతా స్వరూప భవనం హాలులో సమావేశమైనారు. వేదికను పార్టీ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రధాన కార్యదర్శులు శ్రీ వి. బి. రాజు, శ్రీ కె. సి. పంత్, పార్లమెంటులో ప్రతి పక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ ఉమా శంకర్ దీక్షిత్, డా. రాం సుభాగ్ సింగ్ ప్రభృతులు అలంకరించారు.

మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూల చిత్రాలు వేదికపై వెనుకవైపున తగిలించ బడినాయి. హాలు సభ్యులతో కిటకిట లాడి పోయింది.

ఢిల్లీ కాంగ్రెస్ సంఘం అధ్యక్షురాలు ఆహ్వాన సంఘం సహాధ్యక్షురాలు శ్రీమతి సవితాబెహన్ స్వాగతోపన్యాసం చేసేముందు శ్రీరెడ్డి, శ్రీచవాన్, శ్రీకమలాపతి త్రిపాఠీ లను పుష్పమాలాలంకృతులను గావించారు.

అంతకు ముందు గత సమావేశానికి ఈ సమావేశానికి మధ్య కాలంలో మరణించిన నాయకుల పట్ల గౌరవ సూచకంగా ప్రతి నిధులు రెండు నిముషాలు మౌనంగా నిల బడ్డారు. గత సమావేశం మినిట్స్‌ను ఈ సమా వేశంలో ఆమోదించారు. ఇందుకు సంబం ధించిన తీర్మానాన్ని శ్రీ రాజు ప్రతిపాదించగా, శ్రీ కె. సి. పంత్ బలపరచారు. మూజువాణీ వోటుతో తీర్మానం ఆమోదించబడింది.

పతాకావిష్కరణకు శ్రీమతి గాంధీ హాజరు కాలేదు. సమావేశం ప్రారంభమైన చాలా సేపటిదాకా గూడా ఆమె రాలేదు.

శ్రీమతి సవితాబెహన్ తమ స్వాగతోప న్యాసంలో విదేశీ ప్రతిపక్షాలు, దేశంలోని ప్రతిపక్షాలతో చేతులు కలిపాయని, దీని ఫలితంగానే జనతా పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు.

ఎన్నికలు లవగానే జనతా పార్టీ ప్రజా స్వామ్య పద్ధతుల ద్వారానే అధికారంలోకి వచ్చినదనే భావం ఏర్పడినదని, అయితే ఇది కూడా భారత్‌పట్ల శత్రుభావం విదేశీ ప్రతిపక్షాల కుట్రలో భాగమేనని ఇప్పుడు తెలుతెల్లమవుతున్నదని ఆమె అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం ప్రజల దృష్టిని వారిని బాధిస్తున్న అసలు సమస్యలనుంచి మళ్లించడానికిగాను కాంగ్రెస్ నాయకులను అప్రతిష్ఠపాలుచేయడానికి పూనుకున్నదని ఆమె ఆరోపించారు. ప్రతిపక్షాలను ముఖ్యంగా కాంగ్రెసును అంత మొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో గలభా

న్యూఢిల్లీ, అక్టోబరు 15: శ్రీమతి ఇందిరాగాంధీ మద్దతుదారులు కొందరు ఏ.ఐ.సి.సి. సమావేశానికే అడ్డు పడటానికి ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం ఫలించలేదు.

మాజీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంను అభిశంసిస్తూ తీర్మానాన్ని ప్రతిపా దించవలసిందిగా పార్టీ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పిలువగానే ప్రతినిధులలో ఒకరు షా కమిషన్‌ముందు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పిన సాక్ష్యం గురించి ప్రస్తావించి, ఆయ నకు తీర్మానాన్ని ప్రతిపాదించే అర్హత లేదన్నారు. వెంటనే శ్రీమతి అవిదా హబి బుల్లా, శ్రీమతి మైమూనా సుల్తానా, శ్రీమతి కాంతా వర్మ, శ్రీ కె. సి. సాండే, శ్రీ గుండూరావులతో సహా పలువురు సిగ్గు సిగ్గు అని కేకలు వేశారు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ నేక్‌రాం శర్మ తమ అభ్యంతరాన్ని తెలియపరచడానికి గాను వేదిక వరకూ వెళ్లారు. "ఆయనను మేము మాట్లాడనియ్యము" అని శ్రీమతి హబిబుల్లా అనడం వినిపించింది.

అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి మైకు వద్దకువెళ్లి అందర్నీ కూర్చోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీసుబ్రహ్మణ్యం కూడా ఏ.ఐ.సి.సి. సభ్యులేనని ఆయన ఆ తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ రెడ్డి ఈ మాటలు అన్న తరువాత ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ అజీజ్‌ఇమాం, మరికొందరు "సిగ్గేదు, సిగ్గేదు "మేము" ఆయన ఉపన్యాసం వినం' అంటూ కేకలు పెట్టారు.

ఈ దశలో కొందరు "ఇందిరాగాంధి జిందాబాద్' నినాదం ప్రారంభించారు.

శ్రీమతి గాంధి మద్దతుదారులలో ముఖ్యులైన శ్రీ కమలాపతి ఇది జరిగినప్పుడు వేదికపైన ఉన్నారు. ఆయన కూడా ప్రదర్శ కులను సద్దుబాటు చేయడానికి ప్రయ త్నించారు గానీ కుదరలేదు. శ్రీ త్రిపాఠి ప్రక్కకిపిలిచి కూర్చోవల సిందిగా ప్రదర్శకులకు సంజ్ఞ చేశారు. కానీ వారు వినిపించుకోలేదు.

ఒక వంక నిరసన కేకలు పెడుతువుండ గానే శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

ఆయన ప్రసంగంలో చాలా భాగం విని పించలేదు.

శ్రీమతి కాంతావర్మ, కర్ణాటకమంత్రి శ్రీ గుండూరావు తాము వాకౌట్ చేస్తామని హెచ్చరించడం కూడా వినిపించింది. కొందరు కుర్చీలలోంచి లేచి నిలబడి గొంతు చించుకుని కేకలు ప్రారంభించారు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ కె. సి. పాండే వేదిక వద్దకువెళ్లి శ్రీ సుబ్రహ్మణ్యం నుంచి మైకు లాక్కోవానికి ప్రయత్నించారు. అయితే శ్రీ కమలాపతి త్రిపాఠీ ప్రమే యంతో ఈ ప్రయత్నం ఫలించలేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగాన్ని 10 నిముషాలలోపల ముగించారు. ఆయన మైకును వదిలేలోపల శ్రీమతి హబిబుల్లా, శ్రీమతి విద్యావతి చతుర్వేది మరికొందరు మహిళా ప్రతినిధులు వేదిక పైకి వెళ్ళి ఆయనను అక్కడినుంచి తొలగించాలని అను కున్నారు.

కొందరు తీర్మానాన్ని బలపరచడానికి శ్రీ స్వరణ్‌సింగ్‌ను పిలిచిన దాక కూడా కేకలు వేస్తూనే వున్నారు. ఆ తరువాత కొంత సేప టికి కూర్చున్నారు. ప్రదర్శకుల సంఖ్య 30 లోపే వుంటుంది.

సంగ్రహ వార్తలు

జమ్మికుంట ఆదర్శ కళాశాల విద్యార్థి సంఘం

జమ్మికుంటలోని ఆదర్శ కళాశాల విద్యార్థి సంఘం కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ దిగువ వారు కార్యవర్గానికి ఎన్నికయినారు.

అధ్యక్షుడు: శ్రీ పి. వి. మనోహర్‌రావు, ఉపా ధ్యక్షుడు: శ్రీ ఆర్. రాంబాబు, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎ. లక్ష్మారెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ.రామిరెడ్డి, అదనపుసంయుక్త కార్యదర్శి: శ్రీ వి. ధర్మారావు, శాస్త్రీయ విభాగ కార్యదర్శి: శ్రీ జి. శంకర్.

దేవరకొండ

నల్గొండజిల్లా దేవరకొండ పట్టణంలోని పత్రికా విలేఖరులు ఇటీవలం ఇక్కడ సమా వేశమై ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. శ్రీ కె. మోహనరాజు అధ్య క్షత వహించారు. శ్రీ సయ్యద్ హుస్సేన్ ప్రెస్ క్లబ్ కన్వీనరుగా ఏకగ్రీవంగా ఎన్నికయి నారు. శ్రీ జి. పాపరాజు వందన సమర్పణ చేశారు.

నిరుద్యోగులకు రు 20 వేలు పంపిణీ

నెలకొండపల్లి గ్రామంలోని హరిజన వాడలో నిర్మించబడనున్న బాపూజీ యువ జన మండలి భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. లిబర్టీ ఇటీవల శంకుస్థాపన చేశారు. లిబర్టీ యువజన క్లబ్‌కు ఆయన ప్రారంభోత్సవం చేశారు. స్టేట్ బాంకు ఆఫ్ హైదరాబాద్ వారు అందజేసిన 20 వేల రూపాయలను విద్యాధికులైన ఆరుగురు నిరుద్యోగులకు ఆయన పంపిణీ చేశారు.

ఖమ్మం తాలూకా వెన్నారంలో రు. 25 వేల వ్యయంతో నిర్మించబడుతున్న హను మాన్ యువజన మండలి భవనానికి కూడా శ్రీ లిబర్టీ శంకుస్థాపన చేశారు. (స్వ.వి.)

ఆదిలాబాద్ జిల్లా జనతాపార్టీ సమావేశం

ఆదిలాబాద్ జిల్లా జనతా పార్టీ కార్యవర్గ సమావేశం ఇటీవల పార్టీ అధ్యక్షుడు శ్రీ గంగారెడ్డి, శ్రీ సి. మహాదేవరెడ్డి అధ్య క్షాన జరిగింది. పార్టీ కార్యదర్శి శ్రీ సి. పాపిరెడ్డి పార్టీ కార్యక్రమాల నివేదికను సమర్పించారు. శ్రీ పి. రాజేశ్వరరావు, డా. ఎల్. ఎస్. శర్మ, శ్రీ ఎ. రఘురాములు ప్రభృ తులు మాట్లాడారు. భూములు లేని హరి జనులకు, గిరిజనులకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయవల్సిందిగా నవంబరు 1 నుండి, జిల్లాల వారిగా ఉద్యమం ప్రారంభించడానికి ఈ సమావేశం తీర్మానించింది.

గొల్లపల్లిలో పశువైద్యశాల

సంగారెడ్డి కి సమీపానగల గొల్లపల్లిలో నిర్మించిన పశు వైద్యశాలకు శాసనసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ పశువైద్యశాలలో మందుల కొరకు గ్రామస్థులు రు. 700 లు విరాళ మిచ్చారు. శ్రీ జెట్టి వి గేశ్వరరావు, శ్రీ ఎం. నర్సింహారెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రసంగించారు. శ్రీ సయ్యద్ బాగురు హుస్సేన్ అధ్యక్షత వహించారు. గ్రామసర్పంచ్ శ్రీ మానిక్‌రెడ్డి తొలుత అతిథులకు స్వాగతం పలికారు.

శ్రీ బాపురెడ్డి, భీమన్నలకు సన్మానం

స్థానిక ఏకాహమండలి ధన్వంతరి కలిసి సంఘం వారు సంయుక్తంగా, గీతాభవనంలో ప్రసిద్ధ కవి శ్రీ జె. బాపురెడ్డికి, శ్రీ బోయి భీమన్నకు సన్మానం చేశారు. సన్మాన సభకు శ్రీ వేముగంటి నర్సింహాచార్యులు అధ్యక్షత వహించారు. మెదక్‌జిల్లా కలెక్టరు శ్రీ జి. నిరంజనరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాహితీ వాణి మండలి కార్యదర్శి శ్రీ రామ లక్ష్మ అతిథులకు స్వాగతం పలికారు. శ్రీ కె. వి. రాఘవాచార్యులు ప్రభృతులు ప్రసం గించారు. శ్రీ వేముగంటి నర్సింహాచార్యులు శ్రీ గోపాలకృష్ణ అభినందన కవితలను చది వారు. శ్రీ సుబ్బయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

హస్త వ్యాధులకు ఉత్తమ చికిత్స వైద్యం

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వంతికము (మక్కు) మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఆర్.ఎం.పి.

సమైక్యతతో జనతా సవాళ్ళు ఎదుర్కోవాలి: కాంగ్రెసు కార్యకర్తలకు సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 15: కాంగ్రెసు కార్యకర్తలు సమైక్యంగా కృతనిశ్చయం, సంఘీభావంతో నిలబడి జనతా పార్టీ విసురుతున్న సవాళ్ళను ఎదుర్కోవాలని కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. ఆయన సమైక్యతా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పార్టీలో ఎటువంటి బేధాభిప్రాయాలు ఉన్నప్పటికి గౌరవనీయు రాలైన తమ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి అరెస్టు చేయబడినప్పుడు ఆమె ప్రతిష్ఠను పార్టీ ప్రతిష్ఠను కాపాడటానికి పార్టీ సమైక్యంగా నిలబడిందని తెల్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగం చాలావరకు సభ్యుల కేకలు, రణగొణధ్వనిలో వినబడకుండా పోయింది. గొడవ ఎంతకీ సద్దుమణగక పోవ డంతో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగాన్ని ప్రారం భించారు. కాని ఆయన మూడు నిముషాల కన్నా ఎక్కువసేపు ప్రసంగాన్ని కొనసాగించలేక పోయారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి శ్రీకమలాపతి త్రిపాఠి, మైక్ వద్దకువచ్చి విజ్ఞప్తి చేసినప్పటికి ప్రదర్శకులు లెక్కచేయలేదు. దానితో శ్రీ సుబ్రహ్మణ్యం తన ప్రసంగాన్ని కొనసాగించారు.

ఎన్నికలలో ఎదురైన వోటమి కాంగ్రెసును అణగద్రొక్కి ఉంచలేదని ఆయన నొక్కి చెప్పారు. జనతాపార్టీ సవాళ్ళను ఎదుర్కోవ డానికి పార్టీ కొన్ని చర్యలు తీసుకున్నదని ఆయన తెల్పారు.

పార్టీ ధరల పెరగుదలను వ్యతిరేకిస్తూ ప్రదర్శనలు ఏర్పాటు చేసిందని, ఆ ప్రదర్శనలో కాంగ్రెసు కార్యకర్తలు మాత్రమే కాకుండా లక్షలాది మంది ప్రజలుకూడా పాల్గొన్నారని చెప్పారు. ఇది ప్రజలు ఇప్పటికి కాంగ్రెసు సంస్థకు, కాంగ్రెసు నాయకత్వానికి అండ దండలుగా నిలబడి ఉన్నారని నిరూపిస్తున్నద ని తెలియజేశారు.

తీర్మానాన్ని ఆమోదించాలని, తమ ముందుంచబడిన కార్యాచరణ కార్యక్రమాన్ని అమలు పరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ స్వరణసింగ్ తీర్మానాన్ని బలపరచడానికి లేచి నిలబడినప్పుడు సభలో ప్రశాంతత నెలకొన్నది. దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై తమ దృష్టిని కేంద్రీకరించాలని ఆయన డెలిగేట్లకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసుపై జనతాపార్టీ ప్రభుత్వం ప్రారంభించిన దాడిని గురించి తీవ్రంగా ఆలోచించాలని శ్రీ స్వరణసింగ్ కాంగ్రెసు కార్యకర్తలను కోరారు. జనతాపార్టీ ప్రభుత్వం చట్టబద్ధంకాని హేరమైన పద్ధతులకు పూనుకుంటున్నదని, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అత్యవసరపరిస్థితిలో జరిగిన సంఘటనలను మరిపిస్తున్నాయని ఆయన చెప్పారు.

ఆయన ముఖ్యంగా ఎన్నికల సంస్కర ణలు, రాజకీయ పక్షాలు ఎన్నిక నిధులను సేకరించడం, విరాళాలను గురించి మాట్లా డారు.

రాజకీయ పక్షాల ఎన్నికల నిధులను సేకరించడానికి కొన్ని ప్రమాణాలను రూపొం దించవలసి ఉన్నదని, ఎన్నికలకు నిధులు సేకరించే పక్షాలను కనిపెట్టిచూడటానికి, అవి ఈ ప్రమాణాలను అంటిపెట్టుకుని ఉండేటట్లు చూడడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

పెద్ద పెట్టున నిధులు సేకరించని పార్టీ ఏదని ఆయన ప్రశ్నించారు. జనతా పార్టీ నాయకులు కూడా నిధులను సేకరిం చారని, అందువల్ల అన్ని పార్టీలు కలిసి ప్రమాణాలు రూపొందించవలసి ఉన్నదని ఆయన చెప్పారు. కాంగ్రెసు పార్టీ ఈ విషయంలో జనతాపార్టీకి సహకారాన్ని అంది స్తుందని తెల్పారు.

నిధులు సేకరణ సమస్యపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని ఆయన సూచిం చారు. ప్రధాని స్వయంగా ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన కోరారు.

అరెస్టు వారంటు జారీ చేయబడిన ఒక 'భారీపెట్టుబడిదారు' తాను లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు నిధికి ఎంత విరాళ మిచ్చాడో అంత మొత్తాన్ని రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో జనతాపార్టీకి ఇచ్చానని చెప్పారని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

ఎ. ఐ. సి. సి.కి ఇందిర హాజరు

న్యూఢిల్లీ, అక్టోబరు 15: ఇక్కడ నేటి ఉదయం ప్రారంభమయిన ఏ. ఐ. సి. సి. సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధి హాజరయ్యారు. అయితే సమావేశం ప్రారంభమైన తర్వాత మూడున్నర గంటల అనంతరం ఆమె వచ్చారు. ఆమె మద్దతు దారులలో ఒక వర్గంవారు "ఇందిరాగాంధి జిందాబాద్" అనే నినాదాలు చేసుకుంటూ శ్రీమతి గాంధిని లోనికి తీసుకువెళ్లారు.

డాక్టర్ వి.వి. సుబ్బారావు R.M.P.

ప్రసిద్ధ సెక్సాలజిస్ట్ నిర్మాత

హస్తప్రయోగము మొదలైన దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, పురుషాంగము సన్నగిలి అవసరసమయమందు బిగువు తగ్గి, శుక్లనష్టము, స్త్రీ పురుషుల సంభోగశక్తికి సర్వాయుగా వైద్యం పోస్టుద్వారా సంప్రదించండి. (విపరాలకు వ్రాయండి) ఆదివారము స్వయముగా సంప్రదించవచ్చును.

గౌతమి రసాయనశాల, బాపట్ల

కాంగ్రెస్ పతాకను అవమానిస్తే ప్రజలు వూరుకోరు: జనతాపార్టీకి హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: కాంగ్రెస్ పార్టీ పతాకానికి అవమానం జరిగితే దానిని భారత ప్రజలంతా వ్యక్తి గతంగా తమకే అవమానం జరిగినట్లు భావించగలరని జనతాపార్టీ ప్రభుత్వానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మా నందరెడ్డి హెచ్చరికచేశారు.

ఉత్తరప్రదేశ్‌లో ఒక పట్టణంలో మామూ లుగా ఎగురవేసేచోట కాంగ్రెస్‌పార్టీ పతాకాన్ని ఎగురవేయడానికి జనతా పార్టీ 'మిత్రులు' అంతరాయం కలిగించిన విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ 'లక్షలాది ప్రజలను కాంగ్రెస్ పతాకం ప్రభావితం చేసింది. చేస్తోంది' అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎందరో ఈ పతాకం క్రింద త్యాగాలు చేశారని చెప్పారు.

కాంగ్రెస్ పతాకాన్ని క్రిందికి లాగాలని ప్రయత్నం జరిగిన కొద్ది అది మరింత ఎత్తున ఎగరగలదని ఆయన అన్నారు.

ఏ.ఐ.సి.సి. సమావేశానికి ముందు స్వరూప భవనం ఆవరణలో కాంగ్రెస్ త్రివర్ణ పతాకాన్ని ఎగర వేసిన సందర్భంలో ప్రసం గిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విధంగా అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఖావ్ గాం జ్ లో కాంగ్రెస్ పతాకావిష్కరణపై ఈ వివాదం తలెత్తినట్లు శ్రీ కె. డి. మాలవీయ ఆ తరు వాత పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

క్లాక్‌టవర్ సమీపంలోని టవున్ స్క్వేర్‌లో పతాకాన్ని ఎగుర వేయడానికి చాలాకాలంగా తమకు వున్న హక్కును నిల బెట్టుకోడానికి కాంగ్రెస్ పోరాటం సాగి స్తోందని ఆయన చెప్పారు. ఈ హక్కును ఏడు సంవత్సరాలు పోరాటం సాగించి 1932 లో తమ పార్టీ సంపాదించుకున్నదని ఆయన తెలియజేశారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్థానిక అధికారులు కాంగ్రెస్ పార్టీవారు ఒక ఒప్పందానికి వచ్చారని, ఈ ఒప్పందం ప్రకారం జాతీయ పతాకం క్లాక్‌టవర్ పైన, పార్టీ పతాకం ఆ ప్రక్కన ఎగుర వేయబడుతున్నాయని ఆయన తెలియ జేశారు.

అధ్యక్షోపన్యాసం

(1 వ పేజీతరువాయి)

కొత్త ప్రభుత్వం రూపొందించుకున్న నిరంతర ప్రణాళికా సిద్ధాంతాన్ని ఆయన విమర్శించారు. ఈచర్య, ప్రభుత్వం తీసుకున్న ఇతర చర్యలు దేశంలోని పరిస్థితిని మరింత అధ్వాన్నం చేస్తాయని ఆయన తెల్పారు.

సరిగ్గా దేశం స్వావలంబన లక్ష్యాన్ని చేరుకుంటున్న సమయంలోనే దురదృష్ట వశాత్తు కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నికలలో వోడిపోయి అధికారం నుండి తొలగిపోయిందని, కాని అప్పటికే కాంగ్రెసు దేశంలో స్థిరమైన వర్సర్వశ్రీ జ్యోతిర్మయి బాసు, ఎం. కమలా కాంతన్, ఎం. సత్యనారాయణరావు, ఎఫ్. ఎం. ఖాన్, కుమారి కుమారి బిహన్ జోషి, త్రిదిబ్ చౌదరి, సురానంద థాకూర్, సుబ్ర మణ్యస్వామి, ఆర్. మోహనరంగ ప్రభృ తులు ఉన్నారు.

ఆర్థిక పునాదిని వేయగలిగిందని చెప్పారు.

జనతాపార్టీ నాయకులు జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధి మధ్య విచక్షణ చూపించడానికి ప్రయత్నిస్తున్నారని, నెహ్రూను అప్రతిష్ఠపాలు చేయడానికి ఎటువంటి చర్య తీసుకున్న దానిని ప్రతిఘటించడం జరుగుతుందని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

ఇక నుంచి కాంగ్రెసు ఏటా నెహ్రూ జయంతిని జరుపుకుంటుందని కూడా ఆయన తెల్పారు.

భారత ప్రధానికి మాస్కోలో స్వాగత సన్నాహాలు

మాస్కో, అక్టోబరు 15: భారతప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఈనెల 21న ఇక్కడికి వచ్చినపుడు ఆయనకు అత్యంత ఘనస్వాగతం ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లూ జరగుతున్నాయి.

6 రోజులపాటు ఆయన రష్యా సందర్శనకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు. సోవియట్ నాయకులతో ఆయన 3 విడతలు చర్చలు జరుపుతారు. మధ్యసమయం దొరికి నప్పుడు నల్లసముద్రం తీరానగల సోచీ, ఉక్రెయిన్ రాజధాని కీవ్‌నగరాలను ఆయన వెళ్లి చూస్తారు.

విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా నాయకత్వాన అధికారుల బృందం ఒకటి ముందుగానే ఇక్కడినుంచి మంగళ వారం బయలుదేరి మాస్కో వెడుతుంది.

శ్రీ దేశాయ్, విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపాయి, తమ కార్యదర్శి శ్రీ వి. శంకర్, ఇతరులతో కలిసి 21 ఉదయం ఇక్కడి షెరెమెటేవో విమానాశ్ర యంలో దిగుతారు. ప్రొటోకోల్ మర్యాదలను కూడా లెక్కచేయకుండా శ్రీ దేశాయ్‌కి అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ స్వయంగా స్వాగతం పలుకుతారు. విమానాశ్రయం నుంచి చెక్కినా అలంకరించిన 35 కిలో మీటర్లమార్గం విడుదగా శ్రీ దేశాయ్ క్రెమ్లిన్‌కు వెడతారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ నిక్సన్, ఫ్రాన్సు మాజీ అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డిగాలే, ఆయన తరువాతివారు, భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిలాంటి దేశాధి నేతలు బసచేసిన క్రెమ్లిన్ భవనంలోనే ప్రధాని, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి బస చేస్తారు.

ఆతరువాత కొద్ది గంటలలో మొదటి విడత చర్చలు శ్రీ బ్రెజ్నేవ్ అధ్యక్షతన సోవియట్ నాయకులతో ప్రారంభంకాగలవు. అనంతరం శ్రీ దేశాయ్ గౌరవార్థం "గ్రాన్ విటియా పాలస్" హాలులో విందు ఏర్పాటవు తుంది. ఈ హాలు క్రెమ్లిన్ భవనంలోనే ఉంది.

మరునాడు ఉదయం శ్రీ దేశాయ్ లెనిన్ సమాధిపైన, యుద్ధంలో మరణించిన సైని కులగౌరవార్థం నిర్మించిన సమాధివద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచుతారు. తరువాత సోచీనగరా నికి విమానంలో వెడతారు.

జంటనగరాల సినిమాలు

తెలుగు: భలే అల్లుడు— ప్రభాత్, మినీ చిత్రాణ చిల్లర కొట్టు చిట్టెమ్మ— సుదర్శన్—35. పారడై జ. ప్రేమలేఖలు— దీపక్. గడుసు అమ్మాయి— సాగర్, లంజలి. మా ఇద్దరికథ— సుభాష్, రాజేశ్వర్. దొంగలకు దొంగ— సంగం, ప్రశాంత్. అమర దీపం— సుదర్శన్—70, సంగీత్. ఆడ దానిముడు— వెంకటేశ, అజంతా. కై దీకాలి దాస్—బసంత్. చాణక్య చంద్రగుప్త— శాంతి, నర్తకి. దేవాంతకుడు— కమల్. సెక్రటరీ—జగత్. పెళ్ళికాని—పెళ్ళి—అలం కార్. ఎదురీత—అమర్. బంగారుబొమ్మలు— విజయలక్ష్మి. జీవితంలో వసంతం—అప్సర. మా వూరి మొనగాళ్ళు—రీగల్. సీత రాము వనవాసం — శారద.

హిందీ: ప్రియురాలు—అశోక్, ఆశా, నట రాజ. ఈనాటి ఆంటోనీ—దీపక్. సీకీహిరామ — రిట్జ్, సుధా, టివోలీ, మృగయా — శివ. హత్యారా—రామకృష్ణ 35. అల్కా, బీ. ఆద్మీసడక్‌కా—నవ్‌రంగ్. గోపీ—బాలాజీ. దిల్‌దార్—శ్రీశాయి. ఖాతిజా—విక్రాంతి. చాలా మేరనామ్ — కల్పన. ఆవారీ ఖాతిర్— ఐమ్వుడ్. గీత్‌గాయా పత్తరోనే— వినోద్. రామ్ లఖన్ శ్యామ్— మహేష్. ఫ్ర ఐయాజ్ఞ — రహత్‌మహల్, ప్రకాశ్. రజనీగంధ— డ్రీంలాండ్. ధర్మా—లత గుపన్నాం— సింహ్వా. పాపీ— రామకృష్ణ— 70 మైజిబాబు— నోబుల్. సినార్— స్వామి.

ఇంగ్లీషు: ఎటచ్ ఆఫ్ క్లాస్— శ్రీనివాస35 హెవెంగ్ స్క్రై ప్— లిబర్టీ. డగ్‌డే ఆఫ్టర్ నూన్— స్కైలైన్. ఫ్యామిలీప్లాట్ ప్లాజా. తెండర్ ఐస్ గోమెల్— లైట్‌హౌస్.

ఉదయం సినిమాలు

తెలుగు: భలే అల్లుడు— సంగం,. పెళ్ళి కాని పెళ్ళి— సుదర్శన్— 70 గడుసుఅమ్మాయి — సుదర్శన్— 35. వల్లాటి యుద్ధం— బాలాజీ. భద్రకాళి— వెంకటేశ, అంజలి. భలే రాజా— దీపక్. చక్రపాణి— నోబుల్. ఆడపిల్లల తండ్రి— విజయలక్ష్మి. భార్యాభర్తలు— అలం కార్. కులదైవం— సెలెక్ట్. మావూరి మొన గాళ్ళు—అప్సర. వాల్మీకి—నర్తకి. హలో పార్టనర్—సాగర్. రాధమ్మ పెళ్ళి—ప్రకాష్. మంచి మనసులు—కమల్. పరమానందయ్య శిష్యుల కథ—కల్పన. ఇద్దరు మొనగాళ్ళు— రహత్ మహల్. మహాబలుడు — స్వామి. సర్కార్ ఎక్స్‌ప్రెస్—మినర్వా.

హిందీ: కాగజకీ నావ్—నవ్‌రంగ్. సిద్ధికె సాయిబాబా—రాయల్. అనురాగ్—దిల్‌షాద్. జబీనా—విక్రాంతి. ఏక్‌నజర్—ఐమ్వుడ్. రావ్యారాజా—పాలెస్. చోర్ మేరానామ్— బసంత్.

కన్నడ: మంత్రాలయ మహాత్మ్య—శాంతి.

చెక్‌పోస్ట్ సిబ్బంది భవిష్యంపై మంత్రితో చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 15: సరిహద్దు చెక్‌పోస్టుల రద్దువల్ల పౌరసరఫరా శాఖలో ఏర్పడే రివర్షన్‌లు, రిట్రెంచ్‌మెంట్ సమస్య గురించి, తెలంగాణా ఎన్. జి. వో.ల కేంద్ర సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బి. స్వామినాథన్ నేడు పౌరసరఫరా, రేషనింగ్ శాఖల మంత్రి శ్రీ కె. రామ్‌రెడ్డితో చర్చలు జరిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా డెప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, గుమాస్తాలు, నాల్గవతరగతి ఉద్యోగులు పెక్కుమందితో పాటు తెలంగాణా ప్రాంతా నికి చెందిన 139 మంది, ఆంధ్ర ప్రాంతా నికి చెందిన 197 మంది డిప్యూటీ తహ సీల్దారులు చెక్‌పోస్టులలో పని చేస్తున్నారని, శ్రీ స్వామినాథన్ మంత్రికి వివరించారు. చెక్‌పోస్టుల రద్దువల్ల ఉద్యోగులకు రివర్షన్‌లు, రిట్రెంచ్‌మెంట్ రావడమే గాక, దేశాన్ని ఒకే బియ్యం మండలం చేయడం వల్ల రాష్ట్రంలో బియ్యం కొరత ఏర్పడే ప్రమా దం వుందని కూడా శ్రీ స్వామినాథన్ హెచ్చ రించారు.

ఉద్యోగులకు రివర్షన్‌లు, రిట్రెంచ్ మెంటు రాకుండా చూడవలసిందని శ్రీ స్వామి నాథన్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల ప్రతినిధివర్గం పౌరసరఫరా శాఖ కమీషనర్, భూమి శిస్తు వ్యవహారాల కమీషనర్ సుకూడా కలుసుకొని వినతిపత్రాలు సమర్పించినట్లు శ్రీ స్వామినాథన్ తెలియ జేశారు.

కాపనసభ్యుని రిట్: హైకోర్టు తిరస్కృతి

శ్రీనగర్, అక్టోబరు 15: శాసనసభ నుంచి తనను సస్పెండు చేయడాన్ని సవాలు చేస్తూ శ్రీ భీమ్‌సింగ్ (ఎం. ఎల్. ఏ.) పెట్టు కున్న రిట్ దరఖాస్తును జమ్మూ—కాశ్మీర్ హైకోర్టు తిరస్కరించింది.

ఈ విషయాన్ని కోర్టుల పరిధి నుంచి రాజ్యాంగం తొలగించిందని ప్రధాన న్యాయ మూర్తి శ్రీ ఎం. ఆర్. ఏ. అన్సారీ న్యాయ మూర్తి శ్రీ ఐ. కె. కొత్వాల్‌తో కూడిన డివిజన్ బెంచి తన తీర్పులో పేర్కొన్నది.

రాజధాని వార్తలు

నేత్ర చికిత్సా శిబిరం

పట్టణ అభివృద్ధి పథకం వారి ఆధ్వర్యంలో నాంపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల నేత్ర చికిత్సాశిబిరం నిర్వహింప బడింది. కంటి వ్యాధులతో బాధపడుతున్న 500 మంది రోగులకు ఉచితంగా చికిత్స జరిపారు. డా. ఎ. రామచంద్రన్, డా. జి. యాదగిరిరావు ప్రభృతులు ఈ శిబిరాన్ని నిర్వహించారు.

అక్కినేని వయోజన విద్యాకేంద్రం

ఛార్మినార్ వద్ద ప్రముఖ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పేరిట నిర్మించిన "అక్కినేని వయోజన విద్యాకేంద్రా"నికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖమంత్రి శ్రీ కె. లక్ష్మీనారాయణ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన సమావేశానికి పట్టణాభివృద్ధి డైరక్టరు శ్రీ జి. సూర్యారావు అధ్యక్షత వహించారు. 'కళా జ్యోతి' సంపాదకుడు శ్రీ జి. ఎస్. అశోక్, శ్రీ అరుణకుమార్ ప్రభృతులు మాట్లా డారు.

పౌరసిబ్బంది సంయుక్త మండలి సమావేశం

సెక్రటేరియట్‌లో జరిగిన పౌరసిబ్బంది సంయుక్త మండలి సమావేశానికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎ. క్రిష్ణస్వామి అధ్య క్షత వహించారు. వ్యవసాయశాఖ డైరెక్టరు, విద్యా డైరక్టరు, యితరశాఖల కార్యదర్శులు ఈ సమావేశంలో ప్రభుత్వం తరఫున పాల్గొ న్నారు. న్యాయ సమ్మతమైన తమ కోర్కెల సాధనకు ధర్నాలు చేస్తున్న జూనియర్ లెక్చ రర్లకు రక్షణ కల్పించవలసిందిగా రాష్ట్ర పౌర సిబ్బంది సంయుక్త మండలి అధ్యక్షు డిని, ఎన్. జి. ఒ. సంఘం వారు కోరారు.

గవర్నరుకు వినతిపత్రం

రాష్ట్ర బంజారా సంక్షేమ సంఘంవారు శ్రీ రవీంద్రనాయక్, శ్రీ స్వామి నాయక్ నాయకత్వంలో గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీని కలిసి 'లంబాడీల బాధలను వివ రిస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో జరిగిన 'సుగాలీ నాయకుని హత్య విచారణపై న్యాయ విచారణ జరుపవలసిందిగా వారు గవర్నరును కోరారు. అనంతరం, ఈ విషయాలను సమ గ్రంగా పరిశీలిస్తామని గవర్నరు హామీ యిచ్చారు.

సభలు-సమావేశాలు

రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార్య వారి సమావేశాలు ఈ నెల 17, 18 తేదీ లలో ఆంధ్ర సారస్వత పరిషత్ భవనంలో జరుగుతాయి. చేనేత పరిశ్రమ, టెక్స్‌టైల్స్ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు. కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

సంగీత కళానిధి, గాన కళా ప్రపూర్ణ అయిన చిత్తూరు సుబ్రహ్మణ్యం ద్వితీయ షష్ఠ్యబ్దపూర్త్యుత్సవం కళాభవన్‌లో ఆదివారం సాయంత్రం 6 గం. కు జరుగుతుంది. ఆరాధన, ఉపన్యాసాలు జరుగుతాయి. శ్రీమతి టి. టి. సీత అండ్ పార్టీ సంగీత కచేరి జరుగు తుంది.

రామాయణ మేళా సందర్భంగా ఎగ్జిబిషన్ మైదానంలో మధ్యాహ్నం 12 గంటలకు నవాహ్నపారాయణం జరుగుతుంది. సాయం త్రం 5 గంటలకు తులసీ సాహిత్య అంత్యాక్షరి ఏర్పాటైంది. 6.30 నుంచి 8.30 వరకు శ్రీ ఎం. ఎస్. రామారావు సుందర కాండ. 8—30 కి శ్రీనివాస సోటక్ రామాయణ కాలక్షేపం.

ఇంగ్లీషు: ఆల్ ఉమెన్— అజంతా. "40 కారెట్స్"- సంగీత్. డేంజర్ దయాబాలిక్ — లిబర్టీ.

తమిళం: మదురగీతమ్— పారడైజ... అవర్‌గళ్- నటరాజ, శ్రీనివాస- 35. ఉయారంద అవగళ్- ప్రశాంత్. సొంతం— స్కైలైన్.

మలయాళం: లక్ష్మీవిజయం— శామ్, డ్రీంలాండ్, శకుంతల—ప్లాజా.

ఆదివారం రేసుల ఎంపికలు

1 వ రేసు

1. రాయల్ బాంక్. 2. క్రానికల్ 3. గై చాలెంజర్.

2 వ రేసు

1. సిట్టింగ్ ప్రెట్టీ. 2. అరేబియన్నా. 3. ప్రిన్స్ ఆఫ్ ఎవరెస్ట్.

3 వ రేసు

1. గోల్డెన్ పాట్నర్స్. 2. గ్రీన్ పీచర్స్. 3. భాగ్యలక్ష్మి.

4 వ రేసు

1. ది ప్రెసిడెంట్. 2. నెట్ టు పవర్ 3. ఫిరేవర్ యువర్స్.

5 వ రేసు

1. రివర్ ప్రే. 2. వెనుంబక. 3. లాయల్ సన్.

6 వ రేసు

1. సన్‌ప్రే. 2. ఐవనోవ. 3. రెడ్ సిల్.

కోడిగ్రుడ్డు ధర

హైదరాబాదు, అక్టోబరు 15: హైదరా బాదు మార్కెట్‌లో కోడిగ్రుడ్డు ధర డజన్ 1కి రు. 4—10

మార్కెట్ ధరలు

బంగారం, వెండి ధరలు

హైదరాబాద్‌లో

హైదరాబాద్, అక్టోబరు 15:

బంగారం 10 గ్రాముల

కొనుగోలు ధర రు. 634-00

,, 10 గ్రాముల అమ్మకంధర రు. 636—00

వెండి కిలో

కొనుగోలు ధర రు. 1235-00

, అమ్మకపు ధర రు. 1240—00

10 గ్రాముల ధర 12—60

హైదరాబాద్‌లో నూనెగింజల ధరలు

హైదరాబాద్, అక్టోబర్ 15: నూనె గింజల మార్కెట్టులో ఈ రోజు క్లోజింగ్ ధరలు ఇలా వున్నాయి:

వేరుశనగకాయలు	100కి. రు.	245—00
నూనె	10కి.రు.	58—00
పిట్టు	70కి. రు.	54—00
వేరుశనగగింజలు	80కి. రు.	260—00
నూనె	10కి. రు.	70—00
పిట్టు	70కి. రు.	68—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, అక్టోబర్ 12: యూనిట్ ట్రస్ట్ యూనిట్ల అక్టోబర్ 17, అమ్మకం ధర రు.11.05. కొనుగోలుధర రు.10.65 కాపిటల్ యూనిట్ల అమ్మకం ధర రు. 1?0.70 కొనుగోలు ధర 112.80 అందుతాయి.

మద్రాసుకు కృష్ణజలాలు ఈ నెల 27 న ఢిల్లీలో చర్చ

మద్రాసు, అక్టోబరు 15: మద్రాసుకు కృష్ణానది జలాలు సరఫరాచేసే విషయంపై ఈ నెలాఖరులో ఢిల్లీలో మంత్రుల స్థాయి చర్చలు జరుగగలవని ఇక్కడి అధికారవర్గం ద్వారా తెలిసింది.

మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు టి. ఎం. సి. చొప్పున మొత్తం 15 టి. ఎం. సి. నీటిని మద్రాసుకు ఇవ్వ డానికి అంగీకరించిన విషయం తెలిసిందే.

కేంద్ర వ్యవసాయ నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ సుర్జిత్‌సింగ్ బర్నాలా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు మంత్రులు హాజరు కాగలరు. ఈ సమావేశం బహుశా అక్టోబరు 27 న జరుగ వచ్చు. శ్రీశైలం నుంచి మద్రాసుకు అంటే దాదాపు 400 కిలోమీటర్ల దూరం కృష్ణా నీటిని ఏలా సరఫరా చేయాలి అనే విషయం ఈ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశంకావచ్చు నని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ కాలువల ద్వారా నీటిని తీసుకు వెళ్ళడం మంచి దంటుంది. అయితే మహారాష్ట్ర, కర్ణాటక గొట్టాల ద్వారా తీసుకువెళ్లాలంటున్నాయి. గొట్టాల ద్వారా తీసుకువెళితే ఖర్చురు. 450 కోట్లు అవుతుంది. కాలువల ద్వారా అయితే ఇందులో మూడవ వంతే అవుతుంది.

విన్నర్స్ ప్రైడ్‌లో

న్యూ అమిత్ బార్ & రెస్టారెంట్

హోటల్ శ్రీదేవి వద్ద

పూర్తిగా ఎయిర్‌కండిషన్ చేయబడినది ఆబిడ్స్, మంజు టాకీస్ ఎదుట, తిలక్ రోడ్, హైదరాబాద్. ఫోన్: 220101.

కుమారి సంగీత, సాల్మన్ & హనుమంత రావు మధురగానాలతో ఆల్ఫ్రెడ్ & అతని బృందంచే సంగీతము.

ప్రతిరాత్రి సెక్సీరాధికచే నృత్యములు.

జామ్ సెషన్ ఆదివారములు & సెలవుదిన ములలో మ.12 మండి సా.4 గంటలవరకు.

కుమారి రాధచే నృత్యములు.

ప్రవేశం ఉచితం. కవర్‌చార్జీలు లేవు. రేసులకై వెళ్ళువారిపయి ఉ10గం.నుండి. భోజన & పానీయాలు.

huda

హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

పాధన బిల్డింగ్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500029.

ముష్క్‌మహల్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్

అభివృద్ధి పర్చబడిన నివాస స్థలములు/నిర్మింపబడిన గృహములు కేటాయింపుకు డిమాండ్ సర్వే.

నోటీసు

ముష్క్‌మహల్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ హెచ్. యు. డి. ఏ. చే జూవలాజికల్‌గార్డెన్ మరియు అగ్రికల్చరల్ యూనివర్శిటీ, రాజేంద్రనగర్ వద్ద 24,000 నుండి జనాభాకొరకై అభివృద్ధిపరచబడిన అన్ని సదుపాయాలుగల వసతి వాడ.

ఈ క్రింద వివరించిన విధంగా అభివృద్ధిపర్చబడిన ఖాళీ స్థలము మరియు నిర్మింప బడిన ఇండ్లయొక్క వివిధములైన వర్గములకుగల గిరాకీని మదింపు చేయుటకై రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. అభివృద్ధి పర్చబడిన స్థలములు

	ప్లాట్ ప్రాంతం చ.మీ.	తాత్కాలికధరరు	దరఖాస్తుతో ధరావత్తు సొమ్ము
		రు.	రు.
హెచ్చు ఆదాయ వర్గం. (రాబడి రు. 1500 పైబడి)	334	16,000	300
మధ్య ఆదాయ వర్గం (రాబడి రు. 601 నుండి 1500)	210	7,500	200
తక్కువ ఆదాయ వర్గము. (రాబడి రు. 351 నుండి 600మధ్య)	125	3,750	100
ఆర్థికంగా బలహీన వర్గాలు. (ఆదాయం రు. 350 తక్కువ.)	50	1,000	50

2. నిర్మించబడిన గృహములు

	ప్లాట్ ప్రాంతం చ. మీ.	ఇంటి నిర్మాణ స్థలంచ.మీ.	పద్దీ లేనిధర తాత్కాలికము రు.	దరఖాస్తుతో ధరావత్తు రు.
మధ్యాదాయ వర్గం.	210	74.78	46,000	200
తక్కువ ఆదాయ వర్గం.	125	35.56	18,000	100.
ఆర్థికంగా బలహీనవర్గాలు.	50	23.42	7,500	50

కేటాయింపు పిదప ప్రారంభ డిపాజిట్: విలువలో 20 శాతం.

మిగిలిన సొమ్ము వడ్డీతోసహా నెలవారి వాయిదా లలో చెల్లించవలసినది.

10	సంవత్సరాలు	ఎం.ఐ.జి.
13	సంవత్సరాలు	ఎల్.ఐ.జి.
18	సంవత్సరాలు	ఇ.డబ్ల్యు.ఎస్

దరఖాస్తులు హెచ్. యు. డి. ఏ. వారి కార్యాలయమునందు రు. 5 నగదుతో చెల్లించి పొందవచ్చును. (పోస్టునందు రు. 3 లు అదనం) భర్తీచేసిన దరఖాస్తులు, అందు కొనుటకై ఆఖరు తేదీ: 9—11—1977.

హైదరాబాద్,
తేదీ: 6.10.77.

వి. కె. భానా
వైస్ ఛైర్మన్.

EDUCATIONAL

1) Advanced (Allopathic) Medicine. 2) Lab Technician Practical Courses డిసెంబర్ 77లో జరుగును. వివరాలకు AMTC, 30, NV St, Madras 21

కృతజ్ఞత

ఒంగోలు స్టేట్ బ్యాంకులో జనతా డిపాజిట్ కలక్టరు 4 గా పనిచేయుచున్న నేను, నా అనారోగ్య కారణములవలన వానుకొనుచున్న సందర్భమున మిత్రులకు, శ్రేయోభిలాషులకు ముఖ్యముగా ఖాతాదారులకు కృతజ్ఞతాభివందనములు. —డి. వి. రావుహారావు.

EDUCATIONAL

డైరెక్టుగా బి. ఏ. / బి. కామ్., ఇంటర్ ఆర్ట్స్ / కామర్సు, బి.యిడి, మరియు మెట్రిక్ పాసయిన వారికి అగ్రికల్చరల్ డిప్లొమా యొక్క డైరెక్టుగా ఫైనల్ పరీక్ష అతి శీఘ్రమే జరుగుచున్నవి. ప్రాస్పెక్టసు రు. 2.

Abey Educational Institute, 36 Subramanya Bharati Street Kasturibai Nagar, Madras—600045

EDUCATIONAL

పోస్టల్ ట్యూషన్ ద్వారా 3 నెలల్లో అకౌంటెంట్ కావచ్చు. ఫీజు రు. 25 మాస్టర్ ఆఫ్ అకౌంట్స్ (B.A., C.E.I.) డిప్లొమా. ప్రాస్పెక్టసు ఉచితం.

Central Educational Institute 7/14, Darya Ganj, New Delhi - 110002

[illegible] ...వి. రామారావు, ... విజయవాడ—10

పటమట గ్రామపంచాయతి

R. O. C. No. 464 / 77

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా పటమట గ్రామ పంచాయతీలో ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండరులు 25.10.77 మంగళవారము సాయంత్రము 3 గంటలకు పటమట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే లేక వారి అనుమతి పొందినవారిచే గాని తీసికొనబడి అదే రోజు పోబడును. టెండరుదారుల సమక్షమున 3—30 గం. లకు తెరువబడును. టెండరు డిపాజిట్టు 5 పర్సెంట్ చెల్లించవలయును.

నం.	వివరములు	పైకము
1.	శివే. భాగయ్య బజారుకు రిపేరులు	10,000
2.	పురంశెట్టి రిప్పకోటయ్య బజారుకు రిపేర్లు	10,000
3.	మ్యాపోస్టుల కాలవ క్రాసు రోడ్డుకు రిపేరులు	6,500
4.	కె. వెంకటేశ్వరరావు రోడ్కు మరమ్మత్తులు	15,000
5.	కాశి విశ్వనాధము ఇంటివరకు ఎం. పి. రోడ్డుకు మెటలు వేయుట	16,000
6.	కాశి విశ్వనాధము ఇంటివరకు హైస్కూలు రోడ్డుకు మెటలు వేయుట.	20,000
7.	రామబ్రహ్మంగారి బజారుకు మెటలు వేయుట	18,000
8.	తోట వెంకటేశ్వరరావు బజారుకు రిపేర్లు	11,000
9.	కె. నాగేశ్వరరావు బజారుకు మెటలు వేయుట.	11,000

టి. వరదరాజులు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

చిత్ర పరిశ్రమలో తీవ్ర సంక్షోభం

బొంబాయి, అక్టోబరు 15: శీఘ్రమ్మైన ముడి ఫిల్ము కొరత ఏర్పడిన కారణంగా చలన చిత్ర పరిశ్రమలో సంక్షోభ పరిస్థితి ఏర్పడింది. చాలా చిత్రాలు ముఖ్యంగా హిందీ సినిమాల నిర్మాణం నిలిచిపోయింది. ప్రింట్లు వేసుకోడానికి ఫిల్ము లేక 27 చిత్రాల విడుదల ఆగిపోయింది.

పలువురు ప్రముఖ హిందీ చిత్ర నిర్మాతలు, అఖిల భారత చిత్ర నిర్మాతల మండలి సభ్యులు ఈ విషయాన్ని తెలియజేశారు. ప్రభుత్వం ఈ సంక్షోభ పరిస్థితిని తీవ్రం చేస్తోందని, ప్రభుత్వ యాజమాన్యంలోని హిందుస్థాన్ ఫోటో ఫిల్మ్సు వారి బొంబాయి గిడ్డంగులలోవున్న ముడి ఫిల్మ్ రోల్సును విడుదల చేయవలసినదిగా తాము చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం పెడచెవినపెట్టిందని వారు చెప్పారు.

వెంటనే ముడి ఫిల్ము నిల్వలను విడుదల చేయడం ద్వారాగాని, ముడి ఫిల్మ్ దిగుమతి విషయంలో ప్రస్తుతంవున్న పద్ధతులను రద్దు చేయడం ద్వారాగానీ ఈ పరిస్థితిని నివారించాలని శ్రీయుతులు శ్రీరాం బోహ్రా, జి. పి. సిప్పీ, దేవేంద్ర గోయల్, ఆత్మారాం ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెండవమార్గాన్ని గనుక అనుసరిస్తే ఇక ముందెన్నడూ ఈ విధంగా సంక్షోభం ఏర్పడకుండా చేయడానికి తోడ్పడగలదని వారు సూచించారు.

ముడి ఫిల్ము బాగులేదని అందువల్ల దానిని విడుదల చేయడం లేదని హిందుస్థాన్ ఫోటో ఫిల్మ్సువారు చేసే వాదంలో అర్థం లేదని, వాటిని విలువవుంచి పాడు చేసినది వారేనని ఈ నిర్మాతలు ఆరోపించారు.

ఆడవేషాలతో ఉత్తర ఎమెన్ అధ్యక్షుడి హత్య

కైరో, అక్టోబరు 15: పురుషులు స్త్రీ వేషాలు వేసుకుని ఉత్తర ఎమెన్ అధ్యక్షుడు ఇబ్రహీం అలీ హామ్దీని, ఆయన సోదరుడిని హత్యచేసినట్లు ఈజిప్టు వార్తా పత్రిక అల్ అహ్రాం పేర్కొన్నది.

ఈ కుట్రలో 9 మందికి భాగం వున్నదని ఈ పత్రిక తెలిపింది. వారు ముగ్గురు ముగ్గురు చొప్పున బృందాలుగా విడిపోయారని, ఒక బృందం అధ్యక్షుడి సోదరుడు కర్నల్ అబ్దుల్లా అల్ హామ్దీ ఇంటిపై దాడిచేసి భోజనాలు చేస్తూవున్న వారిద్దరినీ హత్య చేసిందని, ఈలోగా మరొక బృందం సైనిక రిజర్వు దళాల కమాండర్ ప్రధాన కార్యాలయంలోకి చొరబడి ఆయనను హత్య చేసిందని ఈ వార్త తెలియజేసింది.

మూడవ బృందం ఆరవ సాయుధ శకట దళం కమాండర్ను హత్య చేయవలసి వున్నదని, అయితే వారు పొరపాటున ఆయన సోదరుడిని హత్యచేశారని అల్ అహ్రాం వ్రాసింది.

గట్టి బందోబస్తు ఏర్పాట్లు వున్నప్పటికీ వాటన్నిటినీ తప్పించుకుని హంతకులుపారిపోయారని, ఇంతవరకూ హంతకులు ఎవరైనదీ, వారు ఎందుకీ హత్యలు చేశారో తెలిపే ఆచూకీ ఏదీ దొరకలేదని ఈ పత్రిక వ్రాసింది.

భారత వైమానిక దళం 45వ వార్షికోత్సవ సందర్భంగా ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో జరిగిన పేరేడ్‌ను చీఫ్ ఎయిర్ మార్షల్ హెచ్. మూల్గావకర్ తిలకించి, 23 మందికి వాయుసేన, విశిష్ట సేవా పతకాలను బహూకరించారు.

మార్ చర్యలపట్ల గోరే విచారం

పూనే, అక్టోబరు 15: తాము హింసకు పాల్పడనున్నట్లు స్వదేశంలోను, విదేశాలలోను ఆనందమార్గీయులు చేస్తున్న బెదిరింపుల పట్ల బ్రిటన్‌కు భారత హైకమీషనరుగా నియమింపబడిన శ్రీ ఎన్. జి. గోరే విచారాన్ని వ్యక్తం చేశారు.

ఆయన పూనే పత్రికా విలేఖరుల సమాఖ్య ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంద మార్గీయుల బెదిరింపులు, హింసాకాండల వెనుక అంతర్జాతీయ కుట్ర ఉన్నదనే ఆరోపణను ఆయన ఖండించారు.

భద్రాచలం డివిజన్ ప్రభుత్వ ఆస్పత్రులలో మందుల కొరత

భద్రాచలం, అక్టోబరు 15: భద్రాచలం డివిజన్‌లోని ప్రభుత్వ ఆస్పత్రులన్నిటిలో మందులు కొరవడి ఉన్నాయని, ఈ పరిస్థితి ఏర్పడి రెండు నెలలకు పైగానే అయ్యిందని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి శ్రీ బండారు చంద్రరావు తెల్పారు.

ఆయన ఒక ప్రకటన చేస్తూ వర రామచంద్రాపురం బ్లాకులో గిరిజనులలో ఒకరకమైన చర్మవ్యాధి వ్యాపించి ఉన్నదని చెప్పారు. ఈ వ్యాధిని పరిశీలించి చికిత్స జరపడానికి ప్రత్యేక వైద్య బృందాన్ని పంపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అజాంజాహి మిల్స్ సిబ్బంది సమ్మె విరమణ

వరంగల్లు, అక్టోబరు 15: అజాంజాహి మిల్స్ యాజమాన్యం, సిబ్బంది మధ్య 11వ తేదీన ఒప్పందం కుదిరిన ఫలితంగా సిబ్బంది తమ సమ్మెను విరమించుకోవడం జరిగింది. 500 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె ఈనెల 4వ తేదీన ప్రారంభమైంది. వేతనాల హెచ్చింపు మున్నగు కోర్కెల సాధనకై సమ్మె జరుపబడింది.

కార్మికశాఖ కమీషనరు ఆదేశంపై సమిష్టి కమీషనరు శ్రీ టి. జి. కె. రావు, డిప్యూటీ కమీషనరు శ్రీ నారాయణ మూర్తి పచ్చి మూడు రోజులుండి తగాదాను పరిష్కరించారు. మిల్లు సిబ్బందికి రు. 25, హెడ్ ఆఫీసు సిబ్బందికి రు. 29లు తాత్కాలిక సహాయం క్రింద చెల్లించాలని ఉత్తరువులు జారీ చేశారు. ఈ మేరకు యాజమాన్యం, సిబ్బంది మధ్య ఒప్పందం కుదరడానికి సాయపడ్డారు. ఇతర విషయాలను పరిష్కర్తృత్వానికి నివేదించడానికి అంగీకారం కుదిరింది. తమకు అండగా నిలబడ్డ వారందరికీ వనాజీ ఎం. ఎల్. ఏ., వరంగల్లు పట్టణ కాంగ్రెసు సంఘకార్యదర్శి, మిల్స్ సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. హెచ్. నాగభూషణరావు కృతజ్ఞతాభివందనాలు తెల్పారు.

ఢిల్లీలో తెలుగు నాటకోత్సవాలు

ఢిల్లీ, అక్టోబరు 15: ఢిల్లీనగరంలోని దక్షిణ భారత నటవర్గ సమాఖ్యవారి 20వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు నాటకోత్సవాలను నిర్వహించారు.

ఈ నాటకోత్సవాలలో ఆంధ్రసమితి, కరోల్ బాగ్, భారత వైమానిక దళం తెలుగుసమితి, పూనా ఆంధ్ర సంఘం, తెలుగు కళాజ్యోతి, పశ్చిమ ఢిల్లీ ఆంధ్ర సంఘం మొదలైన తెలుగు సాంస్కృతిక సంస్థలకు చెందిన కళాకారులు 'పందవోటు', 'గరీబీ హటావో' 'తీరగులాటి' 'కుక్క' 'ఆరకురాలు' మున్నగు నాటికలు ప్రదర్శించారు. సమాఖ్య కళాకారులు శ్రీ నాగరాజారావు దర్శకత్వంలో 'మృత్యుంజయుడు', 'రాజీ' అనే నాటికలు ప్రదర్శించారు.

మైసూరులో కాలేజీల మూసివేత

మైసూరు, అక్టోబర్ 15: మైసూరు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి.వి. అర్స్ రాజీనామా చేయాలని ఆరురోజులుగా విద్యార్థులు ఆందోళన జరుపుతున్నారు. ఈ కారణంగా యిక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాసంస్థలు ఇతర కాలేజీలన్నింటిని నేటి నుండి నిరవధికంగా మూసివేస్తూ ఉత్తర్వు చేశారు.

వైద్యశాస్త్రంలో అమెరికనులకు నోబెల్ బహుమతి

స్టాక్‌హోమ్, అక్టోబరు 15: శరీరధర్మ శాస్త్రం, వైద్య శాస్త్రాలలో 1977సంవత్సరానికి ముగ్గురు అమెరికన్లకు నోబెల్ బహుమతి లభించింది. ఇందులో ఒకరు మహిళ.

శాన్‌డియాగోలోని సాక్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ రోజర్ గలిమెన్, న్యూ ఆర్లీన్స్‌లోని వెటరన్స్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ ఆండ్రూ షాలీకి నోబెల్ బహుమతిలో సగభాగం ముడుతుంది.

మిగిలిన సగభాగం న్యూయార్క్‌లోని వెటరన్ ఆస్పత్రికి చెందిన శ్రీమతి రోజ్ లిన్ యాలోకు లభించింది. వైద్యశాస్త్రంలో ఒక మహిళకు నోబెల్ బహుమతి లభించడం ఇది రెండవసారి.

వీరు ముగ్గురికీ మెదడులో 'పెప్టయిడ్ హార్మోన్' ఉత్పత్తిపై జరిగిన పరిశోధనలకు ఈ బహుమతి లభించింది.

నిజామాబాద్‌లో రాష్ట్రస్థాయి రచయితల సదస్సు

నిజామాబాద్, అక్టోబర్ 15: రచయితల సదస్సు వలన ఎన్నో ప్రయోజనాలున్నాయని, వివిధ జిల్లాల రచయితల మధ్య సుహృద్భావం ఏర్పడి, అత్యుత్తమ రచనలు చేసే అవకాశం ఏర్పడుతుందని, నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి రచయితల సదస్సు ప్రారంభోపన్యాసంలో మత్స్యశాఖ మంత్రి శ్రీమునుస్వామి చెప్పారు. స్థానిక ఇందూరు భారతి సహకారంతో ఈనెల 8, 9 తేదీలలో ఈ సదస్సు ఏర్పాటయింది.

వివిధ ప్రక్రియల రచనలపై ప్రతి సంవత్సరం ఈ సదస్సును విశ్వసాహితి నిర్వహిస్తోందని శ్రీ పోతుకూచి సాంబశివరావు తెలిపారు.

శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ కవితా రీతులు చర్చను ప్రారంభించగా, 'సంప్రదాయ కవిత్వం—భవితవ్యం' చర్చకు శ్రీ నందూరి రామకృష్ణమాచార్య ప్రయోక్తగా వ్యవహరించారు. 8వ తేదీ సాయంత్రం జరిగిన బహిరంగ సభకు శ్రీ సంగనారి రామకృష్ణాచార్య అధ్యక్షత వహించారు.

'వచన కవితా రీతులు' చర్చకు శ్రీ సహార్య ప్రకాశ్ ప్రయోక్తగా వ్యవహరించారు. ఈ రెండు రోజుల చర్చలలో శ్రీ ఇంద్రగంటి శ్రీ కాంతశర్మ, లత, పుటుకూరి లక్ష్మీ కాంతమ్మ, డా. కొర్రపాటి గంగాధరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

9వ తేదీ జరిగిన బహిరంగసభకు డా. కొర్రపాటి అధ్యక్షత వహించగా, శ్రీయుతులు పోతుకూచి, గిరుతి లత, శ్రీ పోలాప్రగడ సత్యనారాయణ, శ్రీ కాంతశర్మ ప్రసంగించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో ప్రముఖ కవులేకాక, యువకవులు కూడా పాల్గొన్నారు.

హిలరీకి తీవ్ర అనారోగ్యం: ఢిల్లీకి తరలించే యత్నం విఫలం

బరేలీ, అక్టోబరు 15: ఎవరెస్టు విజేత సర్ ఎడ్మండ్ హిలరీ తీవ్ర అనారోగ్యంతో హిమాలయాలలో చిక్కుబడి పోయారు. 17000 అడుగుల ఎత్తున [illegible] నుంచి ఆయనను హెలికాప్టర్లలో ఇక్కడికి తీసుకు రావడానికి చేసిన ప్రయత్నం వాతావరణం అనుకూలించక ఫలించలేదు. ఆయనను ఇక్కడికి తెచ్చి, ఇక్కడి నుంచి ఢిల్లీకి ఐ. ఏ. ఎఫ్. ఆస్పత్రికి పంపడానికి ఏర్పాట్లు జరిగాయి. అయితే ఆ హెలికాప్టర్లు ఆ పర్వతంపైనుండి దిగడం ఇవాళ సాధ్యపడలేదు. ఇప్పుడు శ్రీ హిలరీ పరిస్థితి ఎలా ఉందో తెలియడం లేదు.

ఆయనతో "ఓషన్ టు స్కై" యాత్రలో పాల్గొంటున్న న్యూజీలాండ్ దేశీయుడు ఆయన పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని అన్నారు. హెలికాప్టర్ సిబ్బంది ద్వారా ఆయన ఈ వర్తమానం పంపించారు. రేపు ఉదయం హిలరీని ఢిల్లీకి తరలించేందుకు మళ్ళీ ప్రయత్నం జరుగగలదు.

గుంతకల్లులో నూలు మిల్లు కార్మికుల ఆమరణ నిరాహారదీక్ష

గుంతకల్లు, అక్టోబరు 15: గుంతకల్లులో ఆంధ్ర జాతీయ నూలు మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవటం వలన ఈనెల 7వ తేదీ నుండి మిల్లు ఆవరణలో యూనియన్ అధ్యక్షుడు శ్రీ సి. నాందీశ్వర రెడ్డి, శ్రీ డి. జి. రంగప్ప ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. కార్మికుల కోర్కెలను వెంటనే పరిశీలించి పరిష్కరించవలసిందిగా మిల్లు యాజమాన్యానికి, ప్రభుత్వానికి, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.

దసరా పండుగ సందర్భంగా మెదక్ జిల్లాకు 483 టన్నుల చక్కెర

సంగారెడ్డి, అక్టోబరు 15: దసరాపండుగ సందర్భంగా అక్టోబరునెలకు గాను, మెదక్ జిల్లాకు 483 టన్నుల చక్కెరను సివిల్ సప్లైల డైరక్టరు కేటాయించినట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

రామచంద్రపురం, సంగారెడ్డిలోని సూపర్ బజార్లతోపాటు తహశీల్దార్లు అందరకు చక్కెర కోటాను సరఫరా చేసినట్లు, ఈనెల 22వ తేదీ వరకు ఈ చక్కెర ప్రజలకు సరఫరా చేయబడుతుందని ఆయన చెప్పారు.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, అక్టోబర్ 14

కాటన్ ఓపెనింగ్ డిసెంబర్ 52.24
క్లోజింగ్— ,, 52.30

కావలెను

తారు రోడ్లు, బిల్డింగు పనులు చేయుటలో అనుభవముగల రోడ్డు గుమాస్తా కావలెను. జీతము: రు. 200 నుండి 250లు వివరములకు: కుమార్ ఇంజనీరింగ్ వర్క్సు, గోపాలరెడ్డి రోడ్, గవర్నరుపేట, విజయవాడ—2

శ్రీ బందరు సబుకోర్టులో

O. S. 44/77 EP 6/77

వందిగామ విమిషాంబ— and కృష్ణలివారం సుబ్రహ్మణ్యం వగైరా వాదులు ఈ నెంబరులోని 1వ JDR అయిన కృష్ణలివారం సుబ్రహ్మణ్యం 2వ JDR వెంకటసుబ్బయ్యగార్లకు వేలం పాటను నిమిత్తం ది. 2.11.77 కి వాయిదా వేసినారు కాన వదరు వాదులకు ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టులో హాజరయి తెలియపరచుకొనవలెను. లేనియెడల వారోక్షముగ తీర్మానింతురు.

ఎస్: చంద్రశేఖర శాస్త్రి, డి. ఫా. అడ్వకేటు, మచిలీపట్నం.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ

కామర్సులో జూనియర్ లెక్చరర్‌గా శివ వేకన్సీలో పని చేయుటకు కావలెను. ఉద్యోగం తాత్కాలికము. కనీసం 55% మార్కులతో పస్టు లేక హైసెకండ్ క్లాసు పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ కల వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు సెక్రటరి అండ్ కరస్పాండెంట్ వారికి 26—10—1977 తేదీలోగా చేరవలెను. దరఖాస్తు కాపీలను జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణాజిల్లా, మచిలీపట్నం, రిజిష్ట్రార్, ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు వారికి పంపవలెను. అభ్యర్థులు కళాశాలావరణలో 27అక్టోబరు 1977 మ. 4గంటలకు స్వంతఖర్చులపై ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

సెక్రటరి & కరస్పాండెంట్.

అక్టోబరు 16 ఆదివారం అమ్మకం కలదు





మహిళాలోకాన్ని విశేషంగా ఆకర్షిస్తున్న వరదర్భమున విజయవాడ—విజయా టాకీస్‌లో ది 16-10-77న ఉదయం 10 గంటలకు స్త్రీలకు ప్రత్యేక ప్రదర్శనము కలదు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29 Editor: S. Radha... Phones: 26992, 35867.